ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

సోమవారము, మార్చి 13, 2006

12 వ శా.స. VI స. వాల్యూం -- IV నంబరు --1

శక సంవత్సరము - 1927, ఫాల్గుణం - 22

## MONDAY, THE 13th MARCH, 2006

12 L.A. VI S. VOL-- IV No. - 1

22 - Phalgun, 1927 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా.(శ్రీమతి) కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( ఆరవ సమావేశము : పంతొమ్మిదవరోజు )**

**సోమవారము, మార్చి 13, 2006**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

# విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**3.** స్వల్పవ్యవధి ప్రశ్నలు

**4.** జీరో అవర్

**5.** సంతాప ప్రతిపాదన

**6.** ప్రత్యేక ప్రస్తావన

**7.** ప్రభుత్వ ప్రతిపాదనలు

**1.** **2006–2007** సం.పు ప్రభుత్వ లెక్కల సమితి సభ్యుల ఎన్నిక

**2.** **2006–2007** సం.పు అంచనాల సమితి సభ్యుల ఎన్నిక

**3.** **2006–2007** సం.పు ప్రభుత్వ రంగ సంస్థల సమితి సభ్యుల ఎన్నిక

**8.** ప్రకటనలు

**9.** **2006–2007**సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై

గ్రాంట్ల కొరకు అభ్యర్థన – ఎనిమిదవరోజు

అభ్యర్థన నెం. **XV (15)** - క్రీడలు, యువజన సేవలు

అభ్యర్థన నెం. **XII (12)** - పాఠశాల విద్య

అభ్యర్థన నెం. **XVI (16)** - వైద్యం, ఆరోగ్యం

అభ్యర్థన నెం. **XXI (13)** - ఉన్నత విద్య

అభ్యర్థన నెం. **XXII (14)** - సాంకేతిక విద్య

(ప్రతిపాదించబడినవి)

**10.** సభా కార్యక్రమము

**11.** లఘు చర్చ

శ్రీపాద సాగర్ ప్రాజెక్టు గురించి (కొనసాగింపు)


--------------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : Adjournment Motions have been received today.

1. Adjournment Motion given notice of by Sri Ch. Rajeswara Rao Garu and others regarding loss of crops due to untimely rains and hailstorm and payment of compensation to the farmers for the same is disallowed.

2. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding one time settlement of crop loans of cooperative banks due to drought situation in Telangana region on par with the commercial banks is disallowed.

3. The other Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah Garu and others regarding issuance of G.O.72 contrary to the Presidential Order G.O.610 and Girglani Commission Report and Six Point Formula is disallowed.

4. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding distribution of temple lands to the eligible poor and safeguarding the interests of poor farmers cultivating the temple lands for number of years is disallowed.

5. The other Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding release of gas connections and delay in the supply of cylinders under Deepam Scheme and general category is disallowed and the

6. Last Adjournment Motion given notice of by Sri Komireddi Ramlu Garu regarding payment of compensation to the ryots who lost their crops due to hailstorm is also disallowed.

Most of these issues have already been discussed.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) ః సార్, మీటింగ్ ఏర్పాటుచేస్తున్నారా లేదా చెప్పమనండి .

మిస్టర్ స్పీకర్ ః మీటింగ్ ఇస్యూపైన మినిస్టరుగారు ఆల్‌రడీ ప్రామిస్ చేశారు . వారు స్పష్టంగా మీకు హామీ ఇచ్చారు . Minister has already assured.

శ్రీ నోముల నర్సింహయ్య ః 610, 72, అసెంబ్లీలో పెట్టకుండా ఎందుకు చేశారు ? ఇది చాలా అన్యాయం సార్ .

మిస్టర్ స్పీకర్ ః ఈ ఇస్యూపైన గవర్నమెంట్ రియాక్ట్ అయింది . మీటింగ్ పెట్టి మీతో మాట్లాడుతామని అన్నారు .

శ్రీ నోముల నర్సింహయ్య ః ఇది కేవలం తెలంగాణాకు సున్నం పెట్టే కార్యక్రమం .

మిస్టర్ స్పీకర్ ః మీటింగ్‌లో వివరాలు తెలుసుకోండి .

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) : దేవాదాయ భూములకు సంబంధించి ఇచ్చిన దానిపై చెప్పాలి సార్ .

మిస్టర్ స్పీకర్ : భూములపైన నాన్ అఫీషియల్ రిజల్యూషన్ మూవ్ అయింది . చర్చలో ఉంది . వచ్చేవారం వస్తుంది . You can club it and ask the Government. They will respond to that.

డా జి . విజయ రామారావు (స్టేషన్ ఘనపూర్) : సార్, రైతుల రుణాలకు సంబంధించి వన్ టైం సెటిల్‌మెంట్.......

శ్రీ సిహెచ్ రాజేశ్వర రావు (సిరిసిల్ల) : అధ్యక్షా, ఈ విషయంలో చర్చకు అనుమతి ఇవ్వండి .

మిస్టర్ స్పీకర్ : రాజేశ్వర రావుగారూ, దీనిపైన రాళ్లవర్షానికి సంబంధించి సభ్యులు లేవనెత్తారు . We will await the Report.

శ్రీ కె . రోశయ్య : పెద్దలు రాజేశ్వర రావుగారు ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చారు . ప్రభుత్వం కూడా ఈ వియంలో ఆందోళన పూరితంగా ఆలోచిస్తున్నాము . తమ అనుమతితో ఈ రోజు గానీ, రేపు గానీ స్టేట్‌మెంట్ చేస్తాము . రెండవది 610 జివో గురించి నోముల నర్సింహయ్యగారు ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చారు . సబ్జక్టు టు కరక్షన్ మీ అందరితో మాట్లాడి ఈ రోజు అన్ని ప్రతిపక్షాల వారితో సత్యనారాయణ రావుగారు సమావేశం ఏర్పాటుచేస్తామని అన్నారు . బహుశా ఏర్పాటుచేసి ఉంటారు . ఆ సమావేశంలో చర్చిస్తామని మనవిచేస్తున్నాను .

శ్రీ చాడా వెంకట రెడ్డి : దేవాదాయ భూముల గురించి కూడా చెప్పాలి సార్ .

మిస్ట ర్ స్పీకర్ : దేవాదాయ భూముల విషయం నేను చెప్పాను . నాన్ అఫీషియల్ రిజల్యూషన్ మూవ్ అయింది .

శ్రీ చాడా వెంకట రెడ్డి : సార్, అది మిగులు భూములకు సంబంధించినది .

మిస్టర్ స్పీకర్ : మినిస్టరుగారి సమాధానంలో క్లారిఫికేషన్ అడగండి . లేకపోతే దానిపై పూర్తిగా మాట్లాడాలంటే నోటీసు ఇవ్వండి . వెంకటరెడ్డిగారూ, మీకు పరిష్కారం చూపించాను . నాన్ అఫీషియల్ రిజల్యూషన్ ఉంది . దానిపై మీరే మూవ్ చేశారు . చర్చ మధ్యలో ఉంది . If you still insist, ఈ అంశం ప్రత్యేకంగా లేవనెత్తాలని ఆలోచన ఉంటే you can club it up.

శ్రీ చాడా వెంకట రెడ్డి : సార్, దేవాదాయ శాఖ మంత్రిగారు మాట ఇచ్చారు . మంత్రిగారితో మాట్లాడండి, వారిని పిలిపించండి . 372 జివోకు సవరణ తెచ్చి దానిని అమలుచేయాలి .

డా జి . విజయ రామారావు : సార్, పంట రుణాలపై వన్‌టైం సెటిల్‌మెంట్.........

MR. SPEAKER : You give me a notice under different rule. Same thing applies to you also Vijaya Rama Rao Garu. నేను చెప్పింది అదే కదా ?

(INTERRUPTIONS)

If you have already given me a notice, I will examine it and let you know. You meet me in my chambers. If you want to club it and take it up, you can as well take it up. Or else, if you are very specific and particular of raising this issue, you meet me in my Chambers. I will find a way out for you. Now, let us go to the Question Hour. Question No.5325, Minister for Information and Public Relations & Energy and Coal......

(INTERRUPTIONS CONTINUED FROM SRI CHADA VENKAT REDDY)

You meet me in my Chambers. I will find out. Kindly cooperate now. I will sort it out.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## మింట్ కాంపౌండులోని సూపరింటెండింగు ఇంజనీరు కార్యాలయం (ఉత్తర)లో

## వృధాగా ఉన్న విద్యుచ్ఛక్తి ఉపకరణాలు

ప్రశ్న నెం .170(5325–ఎ)

Sri Gummadi Narasaiah (Yellandu) and Sri K. Nagesh (Aleir) - Will the Minister for Information and Public Relations & Energy and Coal be pleased to state

a) Whether it is a fact that several electrical installations under Superintendent Engineer North, Mint Compound are lying idle causing transmission loss; and

b) If so, the action taken thereon?

**MINISTER FOR INFORMATION (SRI MOHD. SHABBIR ALI) :**

a) No sir.

b) Does not arise.

డా. కె . నగేష్ ః అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో లేదని చెప్పారు.. కానీ ట్రాన్సిషన్ లాసెస్ ఇన్‌స్టలేషన్ కాకపోవడంతో చాలా ఉన్నాయి . మీకు సరైన సమాచారం ఇస్తున్నాను కాబట్టి కొద్దిగా సమయం ఇవ్వండి . లాంగ్ డిస్టెన్స్ ఫ్యాన్స్ ఉంటే రెసిస్టెన్స్ పెరిగి, ట్రాన్స్‌మిషన్స్ లాస్ వస్తుంది . బైఫర్కేషన్ ఆఫ్ లోడ్స్, ఏరియాలలో నార్త్ డివిజన్‌లో చాలా ఉంది . దీనిని ఎప్పటిలోగా చేస్తారు చెప్పాలని కోరుతున్నాను . నార్త్ డివిజన్‌లో 11 కెవి లైన్స్, ఎల్‌టి లైన్స్ చాలా వాటిపై సరీస్ సైన్స్ లేకపోయినా ఇప్పటికే చార్జి అయింది . దీనివలన గతంలోను, ఇప్పుడు హజర్డ్‌గా ఉంది . పోల్ ఎరక్షన్ చేసేప్పుడు ల్యాండ్‌స్కేప్ దృష్టిలో పెట్టుకుని, ప్రాపర్ హైట్ , సేఫ్టీ ప్రికాషన్స్ ఫాలో కావలసి ఉండగా చాలా రెక్‌లెస్‌గా ఈ లైన్లు ఉన్నాయి . వైరు మధ్యలో ఉండాల్సిన స్పేస్, ట్రాన్స్‌ఫార్మర్లు మైయిన్‌టెనెన్స్ మరియు మెయిన్‌టెనెన్స్ ఆఫ్ ఎల్‌టి లైన్స్ , కె వి లైన్లు అలాగే ఇన్‌ఫీరియర్ క్వాలిటీ ఇన్స్యులేటర్లు, ఇంప్రాపర్ ఇన్‌స్టలేషన్, పోల్ టెర్మినల్ ఎర్తింగ్, ఫ్యూజ్ క్యారియర్ రిప్లేస్‌మెంట్ జరిగిందా ? ఇంతవరకు అప్‌డేషన్ చేయాల్సిన అవసరం ఉందా లేదా ? పాత ట్రాన్స్‌ఫార్మర్లు గత 20 సంవత్సరాల పైబడి వాడుతున్న వాటికి పూర్తిగా రీప్లేస్‌మెంట్ జరిగిందా లేదా ? చాలా లే అవుట్లలో ఓనర్లు మెటీరియల్ కొనుక్కుంటే సప్లయి చేస్తునారు . వాటి నాణ్యత పరిశీలించడం ఇప్పటివరకు జరిగిందా లేదా ? నార్త్ డివిజన్‌లోని ఆర్మీ ఏరియాలలో కూడా మినిమం హైట్ మెయిన్‌టెయిన్ చేయని పరిస్థితి ఉంది . పోల్స్‌కు క్వోటింగ్ అనేమాట పూర్తిగా విస్మరించడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి . గత సమావేశాలలో ప్రశ్న నెం . 2951 లో హై టెన్షన్ వైర్లు ఉండాల్సిన ఎత్తు గురించి అసెంబ్లీలో చర్చకు రాలేదు గానీ ప్రభుత్వం ఇచ్చిన సమాధానం కంటితుడుపు చర్యగా ఉంది . స్లమ్స్‌లో

పాస్ అవుతున్న హై టెన్షన్ వైర్ల వలన చాలామంది మృత్యువాత పడ్డారు . అధికారులు దాదాపు 40 అడుగులు ఉండాల్సిన హై టెన్షన్ వైర్ల గురించి తమకు సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారు . ఇప్పటివరకు దీనిపై స్పష్టమైన అవగాహన లేదు . అలాగే నార్త్ డివిజన్‌లో అపార్ట్‌మెంట్స్ వాళ్ల ట్రాన్స్‌ఫార్మర్లు రోడ్‌పైన పెట్టి వాహనచోదకులకు, ప్రయాణీకులకు చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారు . ఈ డివిజన్‌లో దాదాపు ఆ విధంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు 850 వరకు ఉన్నాయి . దానిపై ప్రభుత్వం ఏమిచర్య తీసుకుంటుందో తెలియజేయాలి . ఇది కూకట్‌పల్లిలోని భాగ్యనగర్ కాలనీలో ఉంది .

ఉ. 8.40

అదే విధంగా, హెచ్.ఏ.ఎల్ గేటు ఎదురుగా శోభనా కాంప్లెక్స్‌లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ కేవలం అధికారులు, ఓనర్లు కుమ్మక్కయి దానిని రోడ్డు మీద పెట్టడం వల్ల ప్రయాణీకులకు చాలా ఇబ్బందులను కలుగచేస్తున్నారు. రెసిడెన్షియల్ ఏరియాలో 5 హెచ్.పి సప్లయి కన్నా ఎక్కువ ఇవ్వరాదని నిబంధనలు ఉన్నాయి. అధికారులు ఇష్టం వచ్చినట్లు సప్లయి చేసి లంచాలకు పోతున్నారు. దీని మీద ప్రభుత్వం ఏ విధంగా చర్యలు తీసుకొంటోంది? దీనిలో వారు జోనల్ డెవలప్‌మెంట్ బుక్‌ని అనుసరించి సప్లయి ఇస్తున్నారా, లేదా? లాసెస్ బాగు అవుతున్నాయి. ఎవరి మీద భారాన్ని వేస్తారు? అదే విధంగా, స్లమ్స్‌లో కరెంట్ పిల్‌ఫరేజ్ బాగా అవుతోంది. పోల్ ఎరెక్టెడ్ మీటర్స్ ఫిక్స్ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఒక మీటర్ ఇవ్వాలంటే, అపార్ట్‌మెంట్‌లో కిచన్ ఉండాలనే నిబంధన ఉంది. కిచన్ ఇష్యూ కాకుండా కామన్ ఏరియాలో మెయిన్‌టెనెన్స్ కోసం సెపరేట్‌గా మీట ర్ ఇస్తున్నారు. ఏ రీడింగ్ క్రింద ఏ క్యాటగిరి క్రింద రీడింగ్ తీసుకొని డబ్బులు వసూలు చేస్తున్నారు. దాని మీద ఏ విధమైన స్పందన ఉందో సభకు తెలియచేయాలని కోరుతున్నాను. ఈ ఫ్రిలిఫరేజ్ నార్త్ డివిజ న్‌లో 10 శాతం, సౌత్ డివిజన్‌లో 30 శాతం, సెంట్రల్ డివిజన్‌లో 10 శాతం ఉంది. ట్రాన్స్‌ఫార్మర్స్ దగ్గర ఇప్పుడు మూడు శాతం వరకూ ఉంది. 1.2 శాతం తగ్గించడం కోసం ఎక్స్‌పర్ట్స్ రెకమెండేషన్స్ ఇంప్లిమెంట్ చేయడం కోసం ప్రభుత్వం అలసత్వం వహిస్తోంది. దాని మీద ఏ విధమైన చర్యలు తీసుకుంటుంది? హెవీ బ్రీజ్‌కానీ, గాలి దుమారంకానీ ఎదుర్కోవడం కోసం మౌంటెడ్ ల్యాడర్స్ హైదరాబాదులో ఎక్కడా లేదు. రెండు డివిజన్లకు ఒకటయినా వేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

MR. SPEAKER : You have to stop here. Let the Minister reply. I will come back to you. మంత్రిగారు చెప్పిన తరువాత మీ దగ్గరకు వస్తాను. ప్రశ్నే అరగంట వేస్తే ఎలా?

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ : గౌరవ సభ్యులు మింట్ కాంపౌండ్‌లో సూపరింటెండింగ్ ఇంజనీర్, నార్త్ పరిధిలో అనేక ఎలక్ట్రికల్ ఇన్‌స్టలేషన్స్ వృధాగా పడి ఉండి ట్రాన్స్‌మిషన్ లాసెస్‌కి కారణమవుతోందని అన్నారు. మా దగ్గర మింట్ కాంపౌండ్‌లో ఎటువంటి యార్డ్‌గానీ, డంప్ స్టోర్‌కానీ లేదు. కేవలం సర్కిల్ ఆఫీస్ ఉందితప్ప వేరే ఏ కార్యక్రమం లేదు. హైదరాబాద్‌లో మూడు సర్కిల్స్ ఉన్నాయి. నార్త్, సౌత్, సెంట్రల్, దీనికి అవసరమైన స్టోర్ ఎర్రగడ్డలో నార్త్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కంట్రోల్‌లో ఉంటుంది. సభ్యులు అడిగిన మొదటి ప్రశ్నకు సమాధానం లేదు. ఇప్పుడు స్టోర్‌లో రు.19.60 కోట్ల మెటీరియల్ ఈ రోజు కూడా అక్కడ ఉంది. ఆపరేషన్ మెయిన్‌టెనెన్స్‌కి రు.1.08 కోట్ల మెటీరియల్ టోటల్ రు.20.69 కోట్ల మెటీరియల్ ఈ రోజు ఉంది. స్క్రాప్ మొత్తం కేవలం 24.44 లక్షల మెటీరియల్ ఉంది. ప్రతి సంవత్సరం మేము ఆర్డర్ ఇచ్చిన తరువాత ఆరు నెలలకు ఒకసారి ఈ మెటీరియల్‌ని ఆక్షన్ చేయడం జరుగుతుంది. ఇది కూడా గవర్నమెంట్ ఆర్గనైజేషన్ ఎంఎస్‌టిసి., ద్వారా చేయడం జరుగుతుంది. ఈ స్టోర్‌లో మెటీరియల్ మొత్తం కంప్యూటరైజ్డ్ కాబడింది. కొనడం, డెలివరి చేయడం అనీ కూడా కంప్యూటర్ ద్వారానే చేయబడతాయి.

డా.కె. నగేష్‌ః మంత్రిగారు చెప్పారు. ట్రాన్స్‌మిషన్ లాసెస్ ఎదుర్కోవడం కోసం అధికారుల పనితీరు అడిగాము. ఎల్.టి.,లైన్స్ తెగి క్రిందపడితే అర్తింగ్ అయిన తరువాత ఆ ఫ్యూజ్ మొత్తం ఎగిరిపోయి డీఫ్యూజ్ అవ్వడం జరుగుతోంది. మెకానిజం డెవలప్ చేస్తున్నామా, లేదా? స్లమ్ ఏరియాస్‌లో చాలా ఇబ్బంది అవుతోంది. దాని కోసం ఏమయినా సరిచేయడానికి ప్రయత్నం చేస్తున్నామా?

మిస్టర్ స్పీకర్ః మీరు లేవనెత్తిన ప్రశ్న ముఖ్యమైనదే. కానీ మాట్లాడేది ప్రశ్నకు రిలవెంట్‌గా ఉండాలి.

( అంతరాయం )

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ ః హైదరాబాద్‌లో తప్పకుండా దశలవారీగా అండర్‌గ్రౌండ్ కేబుల్స్ చేయబోతున్నాము. ఈ సంవత్సరం 314 కి.మీ. ఇదివరకే మొదలుపెట్టాము. తప్పకుండా అండర్‌గ్రౌండ్ వైరింగ్ అయిన తరువాత కాంప్లెక్స్ ద్వారా హైటెన్షన్ వైరింగ్ విషయం వారు చెప్పారు. వాస్తవమే. కాబట్టి అండర్‌గ్రౌండ్ కేబుల్ వేయబోతున్నాము.

శ్రీ టి. హరీష్‌రావు (సిద్దిపేట) ః ఈ హెచ్.వి.డి. సిస్టం ఏర్పాటు చేస్తున్నారు. మెదక్ జిల్లా మొత్తం కరెంటు మీద ఆధారపడి ఉంది. అక్కడి వ్యవసాయం పూర్తిగా కరెంటు మీద ఆధారపడి ఉంది. ఈ సిస్టంకి సంబంధించి కొన్ని జిల్లాల్లో ప్రతిపాదనలు పంపారు. ఎప్పటిలోగా ఆ పనులు చేస్తారు?

MR. SPEAKER : Anything relevant to this Harish Rao Garu. That is not relevant.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ ః రాష్ట్రం అంతా చేయబోతున్నాము. దశలవారీగా చేస్తాము. మెదక్ కూడా ఉంది.

## హోటళ్ల నిర్వాహకులు కలుషిత ఆహారాన్ని సరఫరా చేయుట

ప్రశ్న నెంః171(4701)

సర్వశ్రీ పి. శంకరరావు (షాద్‌నగర్), శ్రీ టి. పద్మారావు (సికింద్రాబాద్) – గౌ.న మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) హైదరాబాదులోని ఆర్.టి.సి., క్రాస్ రోడ్స్ వద్ద గల అభిలాష హోటలు, బేగంపేట వద్దగల లైఫ్‌స్టైల్ హోటలు, అనేక 3తర హోటళ్లు కస్టమర్లకు కల్తీ మాం సాహారాన్ని సరఫరా చేస్తున్న విషయం ః ఫలితంగా తీవ్ర అనారోగ్య సమస్యలు ఏర్పడుతున్న విషయం వాస్తవమేనా?

ఆ) ఆరోగ్య శాఖ అధికార్లు ఈ హోటళ్ల యాజమాన్యంతో కుమ్ముక్కయి పెద్ద మొత్తాలను కూడబెడుతున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొన్న చర్య ఏమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు )ః**

అ) అభిలాష హోటలు నుండి 7.1.2006వ తేదీన ఆహార శాంపిళ్లను తీసుకొని, విశ్లేషణ కోసం పంపించడం జరిగింది. మేక మాంసంతో గొడ్డు మాంసాన్ని కలుపుతున్నట్లుగా విశ్లేషణ నివేదికలో నిర్ధారించడం జరిగింది. మునిసిపలు కార్పొరేషనుకు చెందిన ఆరోగ్య అధికారులు ఆకస్మిక దాడులు జరిపి లైఫ్‌స్టైల్ కాంప్లెక్సులోని హోటళ్లతో సహా అనేక హోటళ్ల నుండి వివిధ మాంసాహార శాంపిళ్లను తీసుకొని, విశ్లేషణ కోసం పంపించడం జరిగింది నివేదికలు అందవలసి వున్నాయి.

ఆ) ఈ విషయమై దర్యాప్తుకు ఆదేశించడమయింది. నివేదిక అందిన తరువాత మాత్రమే వాస్తవాలను తెలుసుకోవడం జరుగుతుంది.

ఇ) మెసర్స్ అభిలాష హోటలు యొక్క వ్యాపార లైసెన్సును రద్దు చేసి హోటల్‌ని మూసివేయడం అయింది. ప్రాసిక్యూషన్ ను దాఖలు చేయడ మవుతున్నది విచారణా నివేదిక అందిన తరువాత సంబంధిత అధికారులపై చర్య తీసుకోవడమవుతుంది.

డా. పి. శంకరరావు: ' అ ' ప్రశ్న గురించి చెప్పారు. శాంపుల్స్ రెండు నెలల క్రితం కలెక్ట్ చేశామన్నారు. ఇప్పటివరకూ ఇంకా రిపోర్ట్ రాలేదన్నారు. ఇది దురదృష్టము. అసలు ప్రభుత్వం మీద నమ్మకం కలిగే విధంగా చేయాలంటే రిపోర్ట్స్ తక్షణమే టైమ్ బౌండ్‌గా తెప్పించి వాటి మీద చర్యలు తీసుకోవాలి. Samples collected two months back. most unfortunate thing. Samples collected from how many hotels so far ? Even Star Hotels and Big Banner named Hotels are also supplying contaminated food. Many times, it has come in the news papers also. ఈ విషయంలో అధికారులు ఏమి చేస్తున్నారనే విషయం ప్రజల్లో ఆందోళనను కలుగచేస్తోంది. What measures the Government is going to take to ensure to provide fresh food in the hotels. ఈ విషయాన్నింటిని నేను తమ ద్వారా ప్రత్యేకంగా మంత్రిగారిని కోరేదేమంటే, హౌజ్ కమిటిని వేయమనండి. ఈ కంటామినేటెడ్ ఫుడ్, స్టార్ హోటళ్లలో, బిగ్ బ్యెలెన్స్ హోటల్స్‌లో, బయట ఎక్కడ పోయినా ఫ్రెష్ ఫుడ్ దొరకడం లేదు. ఆరోగ్యం దెబ్బతింటోంది. దీని మీద ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో తెలపాలి. What kind of measures the Government is taking to ensure confidence in the people ? రెండవది హౌజ్ కమిటి వేసినట్లయితే బాగుంటుందని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. పద్మారావు: మంత్రిగారు సమాధానంలో మేక మాంసంతో, గొడ్డు మాంసం శాంపిల్స్‌ను తీయడం జరిగిందన్నారు. లైసెన్స్ రద్దు చేసి హోటల్‌ని మూసివేశామన్నారు. అధికారులు ఆకస్మిక దాడులు చేస్తున్నారా, లేదా? అక్కడ వాస్తవంగా జరిగిందేమంటే, పాత బస్తీలో బీ.జె.పి యూత్ లీడర్ బిర్యాని తినడం కోసం అభిలాష హోటల్‌కి వచ్చారు. వారు అక్కడ కూర్చున్నారు. అక్కడ గొడ్డు మాంసం సప్లయి చేసే అతను రావడం జరిగింది. ఎందుకు వచ్చారని ఆయనను నిలదీసి అడిగితే హోటల్‌కి గొడ్డు మాంసం సప్లయి చేయడానికి వచ్చానని చెప్పారట. నగర డెప్యూటీ మేయరు, ఆ డివిజన్ కార్పొరేటర్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ సత్యవతి గారితో పర్సనల్‌గా మాట్లాడి అభిలాష హోటల్ కాకుండా మిగతా హోటల్స్‌లో కూడా సప్లయి జరుగుతోందని చెప్పినా కూడా చీఫ్ మెడికల్ ఆఫీసర్ వారి మీద ఎందుకు చర్య తీసుకోలేదు? మంత్రిగారు చెప్పినది ఏమంటే, పూర్తిగా తప్పు సమాచారం ఉందన్నారు. హైదరాబాద్ నగరంలో 5 స్లాటర్ హౌజెస్ ఉన్నాయి. 5ని క్లోజ్ చేసి చెరిగిచెర్లలో ప్రారంభం చేయడం జరిగిందన్నారు. దానిలో అంబర్‌పేట, బోయిగూడ, గౌలిగూడకి సంబంధించి ఎయిర్‌పోర్ట్ అథారిటి , ,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఎన్.ఓ.సి., ఇచ్చారు. మాడ్రనైజ్ చేసి ఈ స్లాటర్ హౌజ్‌ని రన్ చేయాలని చెప్పారు.

ఉ..8.50

దీనికి సంబంధించి జియాగుడాలో ఒక స్లాటర్ హౌజ్ నడుపుకొంటూ............

మిస్టర్ స్పీకర్ :– ఈ క్వశ్చన్‌కి సంబంధించిన అనుబంధ ప్రశ్నలను వేయండి.

శ్రీ టి. పద్మారావు :– ఇల్లీగల్‌గా స్లాటర్ హౌజ్ నడిపిస్తున్నారు. వివిధ రకాలైన పశువులను వధించి, హోటళ్లకు సప్లై చేస్తున్నారు. ఈ విధంగా రెండు కోట్లు రూపాయలవరకు ప్రభుత్వానికి రావాల్సిన ట్యాక్స్ పోతోంది. అధికారులు కొన్ని లక్షల రూపాయలు లంచాలు బొక్కుతున్నారు. గౌరవ సభ్యులు శ్రీ శంకరరావు గారు చెప్పినట్లు హౌజ్ కమిటిని వేయండి. అధికారులు ఆకస్మికదాడులు చేయలేదు. బి.జె.పి. వారు కంప్లైంట్ చేస్తేనే వారు దాడి చేశారు.

మిస్టర్ స్పీకర్ :– మీరు ప్రశ్న వేయండి. మీరు అడిగేది అడిగారు. **Let the Government reply.**

శ్రీ టి. పద్మారావు :– ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలియజేస్తున్నాను. ప్రజలకు సంబంధించిన విషయం కాబట్టి హైదరాబాద్‌లో ఉన్న అన్ని హోటళ్లను తనిఖీ చేసి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు :– అధ్యక్షా, పద్మారావు గారు చెప్పినట్లు మొన్న అభిలాష హోటల్‌పై దాడి చేయడానికి కారణం, అక్కడ ఉన్న బి.జె.పి. కార్యకర్తలు పోలీసు స్టేషన్‌లో రిపోర్టు చేయడం వల్లేనని తెలియజేస్తున్నాను. పోలీసు వారు మా డిపార్ట్‌మెంట్‌కి ఇంటిమేషన్ ఇచ్చిన వెంటనే, మా శాఖ వారు వెళ్లి దాడి చేసి అక్కడ ఉన్న ఫుడ్ సాంపిల్స్ తీసుకొని అనాలసిస్ చేసి పంపించడం జరిగింది. అనాలసిస్ రిపోర్టు తొందరగా వచ్చింది. వచ్చిన వెంటనే ఆ హోటల్ లైసెన్స్ రద్దు చేసి హోటల్ మూసివేయించాము. ఆ తరువాత ప్రాసిక్యూషన్‌కి వ్రాయండం జరిగింది. ప్రాసిక్యూషన్ చేసి యాక్షన్ తీసుకొవాలంటే స్టేట్ వైడ్‌గా ఒక ల్యాబ్ ఉంది. మా వారు చాలా తీవ్రంగా దీని విషయమై ఆలోచన చేస్తున్నారు. మేము 5682 హోటళ్లపై దాడులు చేయడం జరిగింది. 2345 కేంద్రాలకు నోటీసులు ఇచ్చాము. అపరి శుభ్రంగా ఉన్నందుకు 2793ధ్వంసం చేశాము. సాంపుల్స్ తీసుకొన్న వాటి సంఖ్య 928, నడుస్తున్న కేసుల సంఖ్య 181, వీటి పైన తీసిన సాంపుల్స్ వివరాలు హోటళ్లు ఇతర ఆహార సర్వీసెస్ కేంద్రాలసంఖ్య 749, లోపాలను సరిదిద్దుకోవాల్సిందిగా ఉత్తర్వులు ఇచ్చిన వాటి సంఖ్య 276, రోడ్డు ప్రక్కన అమ్మే చిన్న చిన్న వ్యాపారులపై దాడి చేసి, అపరిశ్రుభ్రంగా ఉన్న వాటిని డెస్ట్రాయి చేయడం జరిగింది. తీసుకొన్న ఫుడ్ శ్యాంపుల్స్ సంఖ్య 135, బయట అమ్ముతున్న వాటిని కూడా తీసుకొని అమ్మకుండా చేస్తున్నాము. డిపార్ట్‌మెంట్ అన్ని చర్యలు తీసుకొంటోంది. ఈ విషయమై హౌజ్ కమిటిని వేయాల్సిన అవసరం లేదు. గౌరవ సభ్యుల నోటీసుకి ఇటువంటి హోటల్స్ వస్తే, వాటిని దృష్టికి తెస్తే తప్పకుండా చర్యలు తీసుకొంటాము. ఈ సమస్యా పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకోడానికి అనువుగా, డిపార్ట్‌మెంట్‌ని అలర్ట్ చేస్తాము. ఈ విషయంలో హౌజ్ కమిటి వేయాల్సిన అవసరం లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి (ఖైరతాబాద్) :– అధ్యక్షా, మేక మాంసం, గొడ్డు మాంసం కల్తీ చేసి అమ్మితే పట్టుకొన్నామని చెప్పారు. ఆ దొరికింది గొడ్డు మాంసమా, ఆవు మాంసమా, ఏ మాంసమో తెలియజేయాలి. లైఫ్ స్టైల్ చాలా పెద్ద బిల్డింగ్, దాంట్లోని ఈ పెద్ద హోటల్లో ఇది జరిగింది. ఇటువంటి హోటళ్లలోనే ఇటువంటివి జరిగితే ఎట్లా అని అడుగుతున్నాను. కల్యాణి బిర్యాని కొన్ని చోట్ల అమ్ముతున్నారు. వీటికి మీ శాఖ పర్మిషన్ ఇచ్చిందా. ఈ గొడ్డు మాంసం బిర్యాని అమ్మే హోటళ్లను సపరేట్‌గా పెట్టారు. దీంట్లోకి తినేవారే వెళతారు. వేరే వారు వెళ్లరు. ఇంతకు ముందు పట్టుకొన్నామన్న హోటల్ మేనేజ్‌మెంట్ హిందువులది, ఓనర్ కూడా హిందువే. ఈ హోటల్‌కి అందరూ వెళుతూ ఉంటారు. ఇలా మోసం చేసిన వారిపై మీరు ఏమైనా చర్యలుతీసుకొన్నారా? డిపార్ట్‌మెంట్ వారు తనిఖీ చేసి పట్టుకొన్నారా, లేక ఎవరైనా చెపితే పట్టుకొన్నారా. గొడ్డు మాంసం కేసులు ఎన్ని ఉన్నాయి. అన్ని హోటళ్లను తనిఖీ చేయవచ్చన ఉద్ధేశ్యంతో శంకరరావు గారు హౌజ్ కమిటి వేయమని కోరారు. లేకపోతే, మీరేదైనా టీమ్‌ని ఏర్పాటు చేసి ఈ హోటళ్లను తనిఖీ చేయించే చర్యలు తీసుకొంటారా, లేదా? అభిలాష హోటల్‌లో కల్తి మాంసం అమ్ముతున్నట్లు బి.జె.పి.

వారు పట్టించారు. కాబట్టి ఈ హోటళ్లను తనిఖీ చేయని అధికారులపై ఏమైనా చర్యలు తీసుకొన్నారా? ఎవరినైనా సస్పెండ్ చేశారా, లేదా చెప్పాలి.

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్) :– అధ్యక్షా, సిటీలోని అనేక హోటళ్లలో కుళ్లి పోయిన, అపరిశుభ్రంగా ఉన్న ఆహార పదార్థాలను, మాంసాహారాన్ని సరఫరా చేస్తున్నారు. ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా చికెన్ అని చెప్పి వేరే మాంసమని చెప్పి, పశువుల మాంసాన్ని పెట్టడం చాలా అన్యాయం. హైదరాబాద్ సిటీలో ఎన్ని ఫుడ్ లైసెన్సులు మంజూరు చేశారు. హోటల్స్‌లో తయారు చేసే ఫుడ్‌ని పర్యవేక్షించడానికి ఫుడ్ ఇన్స్‌పెక్టర్స్ ఉంటారు. మునిసిపల్ డిపార్ట్‌మెంట్ వారు కల్తీని అడ్డుకొంటూ వీరితో కోఆర్డినేట్ చేస్తారు. వీరిద్దరి మధ్య కో ఆర్డినేషన్ ఇప్పుడు కొరవడింది. అసలు ఎన్ని లైసెన్సులు మంజూరు చేశారు. ఫుడ్ ఇన్స్‌పెక్టర్స్ హైదరాబాద్‌లో ఎంత మంది ఉన్నారు. ఈ అధికారుల మధ్య ఎంత కో–ఆర్డినేషన్ ఉంది. ఈ రోజు ఫుడ్ ఇన్స్‌పెక్టర్స్ యొక్క కొరత ఉన్న మాట వాస్తవమేనా. ఈ కొరతను తీర్చడానికి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ఎటువంటి చర్యలు తీసుకొంటోందో చెప్పాలి. ఈ రోజు హెల్త్ డిపార్ట్‌మెంట్ వారు, హోటల్స్‌కి వెళ్లి ఎక్కడా పర్యవేక్షణ చేయడం లేదు. వీరు నెల నెలా కమీషన్స్ తీసుకోడానికి మాత్రమే వెళ్లి వస్తున్నారు. అధికారులకు హోటళ్లలోని తినుబండారాలపైన, మాంసం వంటి వాటిపై పర్యవేక్షణ లేదని తెలియజేస్తున్నాను. కేవలం లంచాలు తీసుకొడానికే వెళుతున్నారు. వీటి విషయంలో ప్రభుత్వం తీసుకొంటున్న చర్యల గురించి తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. సాయన్న (సికింద్రాబాద్ కంటోన్మెంట్) :– అధ్యక్షా, జంటనగరాల్లో వేలాది హోటళ్లు ఉన్నాయి. ఈ హోటళ్లను తనిఖీ చేయడానికి అవసరమైన సిబ్బంది ఉన్నారా? చాలా మంది మనో భావాలు దెబ్బతినే విధంగానూ, హైదరాబాద్‌కి వచ్చే టూరిస్టుల మనోభావాలు దెబ్బతినే విధంగాను ఈ హోటళ్ల వాళ్లు పాల్పడుతున్నారని తెలియజేస్తున్నాను. గతంలో, నా చిన్నతనంలో గాడిద మాంసం కూడా సప్లై చేసినట్లు విన్నాము. మునిసిపల్ యంత్రాంగం,ప్రతిరోజు, హోటళ్లలో మాంసం చెడిపోకుండా , కలుషిత మైన గొడ్డు మాంసం కలవకుండా చూసేందుకు, పరీక్ష చేసేందుకు ఏదైనా యంత్రాంగం ఉందా. మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

ఉ.9.00

డా. పి. శంకర్రావు: అధ్యక్షా, ఇంతవరకూ ఎంత మంది అధికారులపై చర్య తీసుకున్నారు? వేలాది కేసులు హోటల్సుమీద వేశామని మంత్రి గారు అన్నారు. ఎంత మంది పై యాక్షను తీసుకున్నారు? దీనిపై హౌస్ కమిటీ ఏదైనా వేశారా? అలా వేసినప్పుడే ప్రజలలో కాన్ఫిడెన్సు వస్తుంది. లేక పోతే ఈ విధంగా చాలా స్టార్ హోటల్స్ లో కూడా జరిగే అవకాశం ఉంటుంది

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, మొత్తం మీద స్టాఫ్ లో కొంత కొరత ఉందన్న మాట వాస్తవం . ఏది ఏమైనప్పటికి ప్రత్యేకంగా చాలా దాడులు చేసే కొంతమందిని పట్టుకున్న మాట వాస్తవం. చాలా మంది సభ్యులు హోటల్సు ఎన్నిటికి ఫుడ్ లైసెన్సులు ఇవ్వడం జరిగిందని అడిగేరు. 3,500 హోటల్సుకు లైసెన్సులు ఇవ్వడం జరిగింది. వాటి మీద అజమాయిషీ చేసి, తనిఖీ చేసి ఆ హోటల్స్ యాజమాన్యం వారి మీద చర్యలు తీసుకుంటున్నాము. మేము డైరెక్టుగా చర్యలు తీసుకోవడం కుదరదు. ఎనాలసిస్ లేబరేటరీ అని ఒకటి స్టేట్‌లో ఉంది. అది ఫుడ్‌ను పరిశీలించి అందులో కల్తీ ఉన్నదీ లేనిదీ నిర్దేశిస్తుంది. అది మొత్తం స్టేట్‌కు సంబంధించిన లేబొరేటరీ. దాని నుండి ఎనాలసిస్ రిపోర్టు రావాలి. వచ్చిన తర్వాతనే వారి నిర్ణయం ప్రకారం లీగల్‌గా ప్రాసిక్యూట్ చేయడానికి మాకు అవకాశం ఉంటుంది. అప్పుడే మేము లీగల్‌గా ప్రొసీడ్ అవుతాము. లీగల్‌గా పర్మిషను వచ్చిన తర్వాతనే మేము చర్యలు తీసుకోడానికి అవకాశం ఉంటుంది.

గౌరవ సభ్యులు ఎంతమంది మీద చర్యలు తీసుకున్నారని అడిగేరు. అధికారులు తనిఖీ చేస్తున్నారు. శాంపిల్సు సేకరిస్తున్నారు. ఆ శాంపిల్సు ద్వారా పాజిటివ్‌గా వచ్చినట్లయితే అటువంటి హొటల్సుకు నోటీసులు ఇస్తున్నారు. గౌరవ సభ్యులు అడిగేరు, అధికారులు కుమ్మక్కు అయ్యారా అని. ఆ విషయం వోరల్‌గా చెప్పలేము. దానికి కావలసిన రికార్డు లలో సంబంధించిన విషయాలు ఉనట్లయితే, ఉన్నాయని మాకు తెలిసినట్లయితే, ఏ విధమైన చర్యలు తీసుకోడానికైనా మాకు అభ్యంతరం లేదు. గౌరవ సభ్యులు ఆందోళన చెందుతున్న విషయంతో మా ప్రభుత్వము పూర్తిగా ఏకీభవిస్తున్నాము. ఇది ప్రమాదకరమైన విషయమని అంగీకరిస్తున్నాము. తప్పకుండా చర్యలు తీసుకుంటాము. బీజెపి కార్యకర్తలు ఇలాంటివి జరుగుతున్నాయని పట్టుకోక పూర్వమే , మాకు నోటీసుకు వచ్చింది. మేము తనిఖీలు చేయడం జరిగింది. పట్టుకున్న తర్వాత కూడా కొన్ని వేల తనిఖీలు చేయడమూ, శ్యాంపిల్సు సేకరించడమూ పాజిటివ్‌గా వచ్చినట్లయితే వారికి నోటీసులు ఇవ్వడం జరగింది. ఈ విషయంలో ప్రభుత్వం ఎలర్టుగా, చాలా గట్టిగా ఉంది. మా డిపార్టుమెంటు ఖచ్చితంగా పని చేస్తుంది. ఇంకా ఏదైనా యాక్టివిటీ చేసి, ప్రమాదకరమైన కార్యక్రమాలు జరగకుండా ఉండే విధంగా ప్రయత్నిస్తాము. ఆందోళన చెందవలసిన పని లేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

MR. SPEAKER : We are going to the next question. Question No.5130. గవర్నమెంటు చాలా వివరణ ఇచ్చింది. ఇంకా ఏదైనా ఉంటే చెప్పండి.

శ్రీ పి. రవీంద్ర రెడ్డి (గోరంట్ల) : అధ్యక్షా, ధన్యవాదాలు. మీ ద్వారా నేను మంత్రి గారిని అడిగేది, ఈ విషయంలో ఎన్ని కేసులు బుక్ చేశారు? వారు కేసులు బుక్ చేశామని చెప్పారు. పట్టుకున్న తర్వాత ఎంత మందిపై చర్యలు తీసుకున్నారు? దయచేసి, మంత్రి గారు చెప్పాలి. వాటిలో ఏదైనా కేసులోఎద్దు మాంసం ఉందని బుక్ చేయడం జరిగిందా? పబ్లిక్ పట్టుకోవడం జరిగిన తర్వాత మనం బుక్ చేస్తే, ఇది ఎంతవరకూ కరెక్టు? పబ్లిక్ ఫుడ్ అథారిటీ ద్వారా ప్రభుత్వం ఇంతవరకూ చర్యలు తీసుకోలేదా? మానవ మాంసం తప్ప అని వారు చెప్పేరు.

డా.పి. శంకర రావు : అధ్యక్షా, ప్రజలు పట్టుకునేంత వరకూ అధికారులు ఏం చేస్తున్నారు? అధికారుల అందరి దృష్టికి ఇది రాలేదా? 8

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, నేను అసెంబ్లీలో జూనియర్ సభ్యుడిని . నా మనవి, నా సబ్మిషన్, నా హంబుల్ రిక్వెస్టు – ప్రశ్న వేసిన వారు ఒకరిద్దరు . హౌసులో అందరూ మాట్లాడుతున్నారు. తమరు కనికరించి ఒక రూలింగు ఇవ్వాలి. 50 మంది కలుగజేసుకుంటే అది న్యాయమూ అని అడుగుతున్నాను. అది ముఖ్యము అముఖ్యము కావచ్చు. లోగడనే తమర్ని రూలింగు అడుగుదామని అనుకున్నాను. నా ప్రశ్న వచ్చింది కాబట్టి ఇప్పుడు అడుగుతున్నాను. ప్రశ్న వేసింది ఇద్దరు. ఇప్పటికి 10 మంది కలగజేసుకున్నారు. చాలా ముఖ్యమైన విషయం తప్పకుండా కన్సిడర్ చేస్తున్నాము. దీనికి ప్రాముఖ్యం ఇస్తున్నాము. దాడి చేసిన తర్వాత చర్యలు తీసుకున్నారా? ముందు ఎందుకు మీరు గమనించలేదు అని సభ్యులు అంటున్నారు. దీని మీద రూలింగ్ ఇవ్వవలసిందిగా నా రిక్వెస్టు. బిజెపి కార్యకర్తలు పట్టుకున్న తర్వాత మేము ఆ విషయాన్ని గమనించడం కాదు. వేలాది హోటల్స్‌పై మావాళ్లు తనిఖీ, శ్యాంపిల్సు సేకరించడం, దానిని లేబొరేటరీకి పంపించడం, శ్యాంపిల్స్‌లో పాజిటివ్ అని తేలిన చోట వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. మా అంతట మేము చర్యలు తీసుకోవడానికి అవకాశం లేదు. ప్రొసీజర్ ప్రకారం చర్యలు తీసుకుంటాము. సత్వర చర్యలు చేపట్టాలని ఆలోచించి , చాలా స్పీడుగా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. లైఫ్ స్టైల్ మీద దాడి చేయడం జరిగింది. అక్కడ నుండి శ్యాంపిల్స్ సేకరించి లేబొరేటరీకి పంపించాము. మొత్తం స్టేట్‌కు సంబంధించిన లేబొరేటరీ, అది ఎనాలిసెస్ చేసి రిపోర్టును మాకు పంపించాల్సి ఉంది. ఇది ఒక్క కార్పొరేషన్‌కు సంబంధించింది కాదు. మొత్తం స్టేట్‌ కు సంబంధించింది కాబట్టి దానిని నుండి రిపోర్టు వచ్చిన తర్వాత చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

ఆహారంలో ఏ విధమైన కల్తీ జరిగినా కూడా అన్ని విషయాలపైనా మేము కూలంకషంగా పరిశీలిస్తున్నాము. ఈ విషయంలో మేము చాలా సీరియస్‌గా ఉన్నాము. అధికారులందరు చాలా ఎలర్ట్‌గా ఉన్నారు. మేము తప్పకుండా ఇలాంటివి జరుగుకుండా, ఖచ్చితమైన అన్ని చర్యలు తీసుకుంటామని తమ ద్వారా సభ్యులకు మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ప్రశ్నకు సంబంధించిన అంశాలను సభ్యులు అడగాలి. అవి రెలెవెంట్‌గా ఉండాలి. They will be permitted to raise supplementaries relating to the main question. Most of the Members who have raised the issue have raised questions pertaining to the main question. ఆవేదనతో సభ్యులు అడుగుతున్నారు. ఆవేదన అందరిదీ ఒకటే , అయితే సభ్యులు ఒక్కొక్కరు ఒక్కొక్క టోన్‌తో అడుగుతున్నారు. ఉప ప్రశ్నలు అయినప్పటికీ, మెయిన్ కన్సెర్న్ అయింది ఒకటే ప్రశ్న. But the subject definitely remained to the main question. ఆవేదన అందరికీ ఉంది. మీరు చెప్పారు. ప్రభుత్వం చర్యలు తీసుకుంటామన్నారు.

## అడ్వాన్స్‌డ్ వైద్య పరీక్షలకు ప్రయివేటు సంస్థలకు అనుమతి

ప్రశ్న నెం.172(5130)

సర్వశ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు (నందిగామ), ఎన్. జనారన రెడ్డి (నాగర్‌కర్నూల్), సిహెచ్. సత్యనారాయణ మూర్తి (పాలకొల్లు) – గౌరవనీయులైన ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఆధునిక వైద్య పరీక్షలను నిర్వహించేందుకు ప్రయివేటు ఏజెన్సీలను/డయాగ్నస్టిక్ సెంటర్లను అనుమతించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా?

ఆ) అయితే, ఈ ప్రతిపాదన లేమిటి? ఈ ప్రతిపాదనలు ఎప్పటిలోగా అమలులోకి వస్తాయి?

**ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి గారు ( శ్రీ కె. రోశయ్య ) :**

అ ) అవునండీ.

ఆ) పేద రోగులు ఉత్తమ డయాగ్నొసిస్ సౌకర్యాలు పొందేందుకు వీలుగా ప్రయివేటు ఏజెన్సీల ద్వారా బోధనా ఆసుపత్రులలో ఎం .ఆర్.ఐ . వంటి ఆధునిక డయాగ్నొస్టిక్ పరికరాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడం అయింది. పేద ప్రజలకు సంబంధించినంత వరకు డయాగ్నొస్టిక్ పరీక్షలకు అయ్యే వ్యయాన్ని ప్రభుత్వం పూర్తిగా భరిస్తుంది. అయితే, ఈ సర్వీసులు సముచిత ధరకు సాధారణ ప్రజలకు అందుబాటులో ఉంటాయి.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు : అధ్యక్షా, పేద రోగులు ఉన్నత డయాగ్నొసిస్ సౌకర్యాలు పొందేందుకు వీలుగా ప్రయివేటు ఏజెన్సీలకు అప్పగించామని మంత్రి గారు తెలిపారు. ఎమ్.ఆర్.ఐ మిషెనుకు ఎంత ఖర్చు అవుతుంది? అదే విధంగా పేద ప్రజలు, సాధారణ ప్రజలు అని మీరు అంగీకరిస్తున్నారు. ఎమ్.ఆర్.ఐ మిషెను ఆపరేషను మొదలు అయిన తర్వాత సాధారణ రోగి ఎవరైతే ఉంటారో వారు డబ్బు కడతాడు. అతను ముందు ఉంటాడు. మరి పేద ప్రజలు డబ్బు కట్టలేరు. అందువల్ల పేదవాడు వెనుక నుంచోబెట్టబడతాడు. మరి ఆ విధంగా చేయడం మూలంగా ఏ విధంగా ఆర్థిక శాఖా మంత్రి గారు పేద వారికి న్యాయం చేయగలుగుతారు? ఒక ఎమ్.ఆర్.ఐ మిషెనును కొనే పొజిషను ప్రభుత్వానికి లేదా? గతంలో యూజర్సు చార్జీఅని ఒక్క రూపాయ పెట్టినప్పుడు ఇప్పటి ఈ ప్రభుత్వం వారు ఇక్కడ ఉండి గగ్గోలు పెట్టారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చారు. మరి ఈ రోజు వారు ఏ ఉద్దేశ్యంతో , ఎవరిని ఉద్ధరిద్దామని ప్రయివేట ఏజెన్సీలకు మీరు

అప్పజెపుతున్నారని నేను మీద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. మంత్రి గారు చాలా తెలివైన వారు. ఈ రోజు నిజామ్ హాస్పటల్ ను చూసినట్లయితే పరిస్థితులు అందరికీ తెలుస్తాయి. మా పార్టీ మాజీ సభ్యునికి గుండె జబ్బు వస్తే ఆ హాస్పటల్‌కు తీసుకు పోవడం జరిగింది. అక్కడ ఎకో మిషెను, స్కానింగ్ మిషెను ఏవీ ఉపయోగంలో లేవు. హాస్పటల్‌లో డాక్టర్సు లేరు, మందులు లేవు, క్లీనింగు లేదు. వారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతోంది. అయినప్పటికీ వైద్య ఆరోగ్య శాఖకు మంత్రిని పెట్టుకోని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. నేను బాధ్యతతో విషయాలను చెబుతున్నాను.
ఉ.9.10

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, మొట్టమొదట తమరు ఉపప్రశ్నకు అనుమతి ఇస్తే వాడినటువంటి భాషను తీవ్రంగా ఖండిస్తున్నాను. దౌర్భాగ్య పరిస్థితిలో ఇప్పుడు వుందా? ఈ ఆసుపత్రులన్నీ కూడా మీరు స్వర్గధామంగా మారిస్తే మేము వచ్చి ఈ 22 మాసాల్లో నరకంగా మార్చామా? ప్రతిమాట మట్లాడేటప్పుడు తిరిగి జవాబు వస్తుంది అనేది గుర్తు పెట్టుకోండి దయచేసి. వారు పెద్ద ఉపన్యాసం చెబుతున్నారు. 9 1/2సంవత్సరాలు అంతకు ముందు 6 సంవత్సరాలు కలిపితే 16 సంవత్సరాలు పరిపాలన చేశారు. ఈ రాష్ట్రంలో ఒక్క హాస్పటల్‌లో ఎంఆర్ఐ స్కాన్ పెట్టారా? మేము 22 మాసాలుగా అనేక మంది డాక్టర్ నాగం జనర్దానరెడ్డి, టిడిపి ఉపనాయకులు, నోముల నరసింహయ్య, చాడా వెంకటరెడ్డి, జి.కిషన్‌రెడ్డి, అందరితో తరచూ మాట్లాడుతున్నాను. ఇప్పుడు ప్రభుత్వం దగ్గర ఉన్నటువంటి పరిమితమైన నిధులతో ఇవాళ ప్రజలకు ఉన్నటువంటి అవసరాలు అన్నిటిని తీర్చే పరిస్థితి లేదు. ఆర్థిక శాఖ, వైద్యశాఖ, రెండు శాఖలు చూస్తున్నాను. కాని ఆర్థిక శాఖలో కూడా నిధులు పరిమితంగా ఉన్నాయి, డిమాండ్స్ అపరిమితంగా ఉన్నాయి. మీరు ఉన్నప్పుడు అలాగే వుంటాయి, ఇవాళ అలాగే వుంటాయి, భవిష్యత్తులో ఎవరైనా వచ్చినా కూడా ఉంటాయి. కాని ఇలాగే వదలివేయడం న్యాయం కాదు. అధునాతనమైన ఇన్‌స్ట్రుమెంట్సు వస్తున్నాయి, సంవత్సరానికి సంవత్సరానికి మారుతూ వస్తున్నాయి. 2 సంవత్సరాల నాడు ఇన్‌స్టాల్ చేసింది ఈ నాడు ఔట్‌డేట్ అయిపోతుంది. కనుక ఇవి అన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేయవలసిన అటువంటివి చేయగల్గినవి, ఉదాహరణకు 10 టీచింగ్ హాస్పటల్సులో ప్రభుత్వం ఖర్చుతో మనమే సి.టి.స్కాన్ పెట్టినాము. పెట్టలేనటువంటి చోట అసలు వైద్యులు ఏ రకమైన సేవకు అందకుండా ఉన్నందువల్ల పశ్చిమ బెంగాల్‌లో అమలులో వున్న పద్ధతిని కూడా మా ఆఫీసర్లు వెళ్లి స్టడీ చేసి వచ్చారు. పశ్చిమ బెంగాల్ పేదసాదల్ని శ్రద్ధగా చూసే ప్రభుత్వం అని బహుశ మీరు అంగీకరిస్తారో అంగీకరించరో కాని నేను మనస్పూర్తిగా అంగీకరిస్తాను. హైకాస్టు ఎక్విప్‌మెంటుతో దానిని ప్రయివేటు వాళ్లు ఔట్‌సోర్సు చేసి పెట్టుకొనే దానికి అవకాశం కల్పించి దానిలో వైట్ కార్డు హోల్డర్సుకు పే చేస్తారు. వీళ్లు పే చేసినా ఎఫోర్డుబుల్ సెక్షన్స్ దగ్గర నుంచి బయట వేల రూపాయలు పెట్టే బదులుగా కొంత తగ్గించి రీజనబుల్‌గా వాళ్లు డయాగ్నొసిస్ చేస్తున్నారు. ఆ పద్ధతిని మనం కూడా చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. ఇదే హౌస్‌లో 22 మంది డాక్టర్సుగా ఉన్న శాసన సభ్యులు ఒక రోజు సమావేశానికి వచ్చారు. మోర్‌ద్యాన్ 4 గంటలు డిస్‌కషన్ చేశాము. వారి అందరి సలహాలు కూడా తీసుకొని చేస్తున్నాము. దీంట్లో వారు కాస్టు అడిగారు. ఎంఆర్ఐ స్కాన్‌కు సంబంధించినంతవరకు దీంట్లో అనేక రకాలు ఉన్నాయి 1.5 డిసోల్ మిషన్ 3 1/2కోట్ల రూపాయలు అవుతుంది. సి.టి.స్కాన్ ఉస్మానియా, విశాఖపట్టణం, గుంటూరు, కాకినాడ, ఇలాగే 10 ఆసుపత్రులలో ఉన్నాయి. క్యాత్‌ల్యాబ్‌లు ఉస్మానియా, గాంధీ, విశాఖపట్టణంలో ఉన్నాయి. వీటిలో ఫంక్షన్ చేస్తున్నాయి, ఉస్మానియా, గాంధీలో ఫంక్షన్ చేస్తున్నాయి, విశాఖపట్టణంలో ఫంక్షన్ చేయడం లేదు. ఇటీవల జరిగినటువంటి ఒక సమావేశంలో సూపరింటెండెంటుతో మాట్లాడడం జరిగింది. దీని ఫంక్షనింగ్‌కు ప్రయత్నం చేస్తున్నారు. క్యాత్‌ల్యాబ్ 3 కోట్ల రూపాయలు అవుతుంది. క్యాత్‌ల్యాబ్ ఈజ్ నాట్ ఫంక్షనింగ్ సిన్స్ అగస్టు 2005, అప్ప టివరకు పనిచేస్తుంది. అగస్టు నుంచి పనిచేయడం లేదు. దానికి మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ వారు చర్య తీసుకుంటున్నారు. ఇది మేము ఒక రాత్రికి రాత్రి తీసుకొనేది కాదు. గతంలో చేసినటువంటి అభివృద్ధిని మేము తీసిఅవతలపారేసి హాస్పటల్ కాని, వైద్యం కాని, అనారోగ్యానికి గురి చేయడం లేదు. ఉన్నటువంటి సుస్తి బాగు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. 22 మాసాల్లో మేము పూర్తిగా చేయలేకపోయారు అంటే సరైనటువంటి మాట కాదు. శాయశక్తులగా ప్రయత్నం చేస్తున్నాము. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధిక నిధులు ఇస్తున్నాము. కేంద్రం కూడా

సాయం చేసేట టువంటి ప్రతి ఏరియాకు కూడా వారి సాయాన్ని కూడా అందుకొని మెరుగైన సేవలకు ప్రయత్నం చేస్తున్నాము. పేద వాళ్లను వెనక్కు పెట్టి డబ్బు ఇచ్చిన వాళ్లకి ముందు అని అలాంటి పరిస్థితి రాకుండా తగు విధమైనటువంటి పర్యవేక్షణ పెట్టి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎల్జిబుల్టి వైట్‌కార్డుహోల్డర్సుకు ప్రెఫరెన్సు ఇచ్చి వీరికి ముందు పరిక్షలు చేసి వీరి తరువాతే ఎవరికైన పరిక్షలు చేయించే దానికి కావలసినటువంటి నియమాలు కూడా విధించే దానికి ఏమి అభ్యంతరం లేదు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు:అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్టుగా ఎంఆర్ఐ మిషన్ పెట్టిన వాడు బ్యాంక్ ద్వారా తీసుకొనివస్తాడు. వీళ్ల పేద వాళ్లు, సాధారణ ప్రజలు ఉన్నారు. వాళ్లు ముందు డబ్బులు వసూలు చేసుకుంటారు. అదే పని ప్రభుత్వం తీసుకొని చేసినట్లయితే పేద వాళ్లకి న్యాయం జరిగే అవకాశం వున్నది. ప్రయివేటు ఏజెన్సీలు ప్రభుత్వ డబ్బు అంతా దోపిడి చేసే అవకాశం వున్నది కాబట్టి మంత్రిగారు మరొకమారు పునరాలోచన చేసి 1.5 కోట్లు 2 కోట్లు అంటూవున్నారు. 10 ఆసుపత్రులు ఉన్నాయి, ప్రభుత్వం కొని పెట్టినట్లయితే పేద వాళ్లకి న్యాయం జరిగే అవకాశం వున్నది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానం (బి)లో ఉత్తమ డయాగ్నోసిస్ సౌకర్యాలు పొందేందుకు వీలుగా ప్రయివేటు ఏజన్సీల ద్వారా బోధనా ఆసుపత్రులలో ఎం .ఆర్.ఐ. వంటి ఆధునిక డయాగ్నోస్టిక్ పరికరాన్ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడ మయింది. నిజమే ప్రజల మీద స్పూర్తి వుంది అంటున్నారు. ఒక సూచన ఏమంటే నిమ్స్ ప్రజల డబ్బుకు సంబంధించిన కోట్ల రూపాయల ఆస్థి . మీరు తెచ్చి ఇవాళ అది అందించేవరకు బెంగాల్ తరహా చేసేవరకు లేకపోతే ఎ.పి. తరహా మారేవరకు ఉన్నటువంటి నిమ్స్ ఆసుపత్రికి కనీసం పేదలను అసలు రానీయడం లేదు, రాత్రి మా దగ్గర ఒక ఎంఆర్ఒ షుగర్ ఎక్కువై అప్పటికప్పుడు కాలుతీసే పరిస్థితి వుంటుంది అనుకొని పోతే కూడా అడ్మిషన్ లేవు అన్నారు. మీరు కొండ నాలుకకు మందు పెడితే ఉన్న నాలుక ఊడిపోయింది. వీటి సంగతి తేల్చండి, ఇప్పుడు ఎంఎన్‌జి, సి.టి.స్కాన్ పనిచేయడం లేదు. మొత్తం ఉన్నటువంటి వాటిని సక్రమైన పద్దతుల్లో తీసుకొని వచ్చి నిమ్స్ మీద ఒక రెవ్యూ పెట్టండి.

డా.జి.కుతూహలమ్మ (వేపంజరి): అధ్యక్షా, ఆధునికి సాంకేతిక పరికరాలు ద్వారా పేదల రోగ నిర్ధారణ చేసే దానికి ఒక పద్ధతి పెట్టారని చెప్పి మంత్రిగారు చెప్పారు. సంతోషం, ప్రయిటు ఏజన్సీల ద్వారా బోధాన ఆసుపత్రులలో ఎంఆర్ఐ వంటి ఆదునిక పరికరాలు పేద రోగులకు పూర్తిగా ప్రభుత్వం భరించే విధంగా పెట్టారు. సాధారణ ప్రజలు అన్నారు, పేద ప్రజలకు సాధారణ ప్రజలకు డిఫెరెన్సు చెప్పాలి. మరీ ఇంకా ప్రయివేటు ఏజెన్సీ అన్నారు. వాటిని నిర్ధారించిన దానికి ఏజన్సిలకు ఇచ్చే విధానం, ఏ విధానంలో వాటిని ఎన్నుకుంటారు అది చెప్పాలి. సాంకేతిక నైపుణ్యం కల్గిన నిరుద్యోగుల యువకులు వుంటారు. వాళ్లకి బ్యాంకుల ద్వారా రుణం ఇప్పించి పరికరాలు సబ్సిడి రేటుతో ఇచ్చి విషయం ఏదన్నా ప్రభుత్వం ఆలోచన చేస్తుందా అని మీద్వారా అడుగుతున్నాను.

ఉ.9.20

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, కుతూహలమ్మగారు మాట్లాడుతూ పేద రోగులు ఎవరు, సాధారణ రోగులు ఎవరు అని అడిగారు. వైట్ కార్డ్స్ హోల్డర్స్ అందరికీ ఉచితంగా వైద్యం అందించే బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది. వారందరూ బీదప్రజానీకం అని అంటున్నాను. వైట్ కార్డ్ లేకుండా హయ్యర్ ఇన్‌కమ్ ఉన్నవారు ఈ కేటగిరిక్రిందకు రారు. ఇది స్పష్టమైన విషయమే. దీంట్లో పెద్ద యాంబిగ్విటి ఏమీలేదు. సాంకేతిక నైపుణ్యంగల యువకుల ముందుకువస్తే బ్యాంకులద్వారా డబ్బు ఇప్పించి, వారికి ప్రభుత్వం తరపున కొంత సబ్సిడి ఇప్పించి చేయాలని అన్నారు. మనవద్ద ఉన్న డబ్బు ఇతరత్రా సౌకర్యాలు ఏర్పాటుచేయటానికి, కేథ్‌ల్యాబ్ చాలా అవసరం. గాంధీ, ఉస్మానియాలలో ఈ సంవత్సరం దానిని ఏర్పాటుచేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. గవర్నమెంట్ మనీతో మనం ఇన్‌స్టాల్ చేస్తున్నాము. గవర్నమెంట్, ప్రైవేట్ అవుట్‌సోర్సింగ్‌కు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని నేను మనవిచేస్తాను. గవర్నమెంట్‌కు, ప్రైవేట్ అవుట్‌సోర్సింగ్‌కు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని మనవిచేస్తాను. ఉమామహేశ్వరరావుగారు కృ

ష్ణాజిల్లా వాస్తవ్యుడు.  మన మంత్రిగా ఉన్నటువంటి వెంకటేశ్వరరావుగారి కాన్స్టిట్యుయెన్సీ ముదినేపల్లిలో 20 సంవత్సరాల క్రితం ఎక్స్‌రే మెషీన్ పెట్టారు.  20 సంవత్సరాలనుండి ఈనాటివరకు అది పనిచేయటంలేదు.  రూ.185 కోట్లుపెట్టి గాంధీ హాస్పటల్ నిర్మించాము.  అందులో 10 లిఫ్టులు పెట్టాము.  వాటిలో 9 లిఫ్టులు ఈనాడు అవుటాఫ్ ఆర్డర్.  కట్టిన ఏడాదిన్నర కాలంలో ఈ పరిస్థితి ఉంది.  మెయింటెనెన్స్ గ్యారంటీ ఉన్నప్పటికీ ఆయన పలకటంలేదు.  అడ్రస్ తెలియదు.  ఉస్మానియా, నిమ్స్ హాస్పటల్స్‌లో పరిస్థితి మీకు తెలుసు.  50 ఏళ్లనాడు ఇన్‌స్టాల్ చేసిన లిఫ్టులు మెల్లగా వెళ్లినప్పటికీ ఈనాటికీ పనిచేస్తున్నాయి. నీలోఫర్‌లో ఏదో పనిచేయటంలేదని నరసింహయ్యగారు కూడా చెప్పారు.  హైకాస్ట్ మెటీరియల్ ఏదైనా చెడిపోతే  ఎందుకని పనిచేయటంలేదు, ఎంతకాలంనుండి పనిచేయటంలేదు, మీరు ఎందుకని రిపెయిర్స్ చేయించటంలేదని ఎవరిని అడిగినప్పటికీ, 10 లిఫ్టలలో 9 చెడిపోయిన సందర్భంగా సూపరింటెండెంట్‌ను హెడ్స్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్స్‌ను కూర్చోబెట్టి మాట్లాడితే ఎవరైతే లిఫ్టులు పెట్టారో, మెయింటెనెన్స్ కాంట్రాక్ట్ ఉన్నవారికి సకాలంలో నోటీసు ఇచ్చామని, అడ్రస్ తెలియక వారు ఆ నోటీసులు అందుకోలేదని, అయిపోయిన తరువాత తాము ఎస్టిమేట్ వేయించామని, రూ.25 లక్షలు అవుతుందని తేలిందని, అది తమ చేతుల్లో ఉన్న వ్యవహారం కాదు కాబట్టి మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కు పంపుతున్నామని, కార్పొరేషన్ గవర్నమెంట్‌కు పంపుతుందని తెలిపారు.  ఈ డిలేస్ అన్నీ ఉంటున్నాయి.  తమరు కూడా ఆలోచించండి.  ఒక ఇన్‌స్ట్రుమెంట్ ఏదైనా ప్రైవేటువ్యక్తిపెడితే ఒకవేళ అది రిపెయిర్‌వస్తే ఒక గంట వ్యవధిలో పరుగులుతీసి దానిని బాగుచేయించుకునే ప్రయత్నం చేస్తాడు. మనం ఇన్‌స్టాల్ చేసినవాటి పరిస్థితి ఎలా ఉంది?  నరసింహయ్యగారు ఒక మాట చెప్పారు.  నిమ్స్ పరిస్థితి బాగోలేదు, దానిపై ఆధిపత్యం ఉన్నవారిని పిలిపించి మాట్లాడమని చెప్పారు.  ఇదివరలో కూడా చెప్పారు.  తప్పకుండా నిమ్స్ డైరెక్టర్‌ను, సంబంధిత అధికారులను పిలిచి మిత్రులందరినీ కూర్చోబెట్టి నిమ్స్‌ను కూడా మెరుగుపరచేందుకు కావలసిన చర్యలు తీసుకోవటానికి, ఎక్కడెక్కడ అభ్యంతరాలు ఉన్నాయో వాటిగురించి మాట్లాడటానికి నాకెటువంటి అభ్యంతరం లేదు.

శ్రీ ఇ. దయాకరరావు (వర్ధన్నపేట):  అధ్యక్షా, రోశయ్యగారు గత అసెంబ్లీలో మీ ముందే చాలా హామీలు ఇచ్చారు. పెద్దలైన వారిని నేను విమర్శించదలచుకోలేదు.  వరంగల్ ఎమ్.జి.ఎమ్. హాస్పటల్ పరిస్థితి వారి దృష్టికి తీసుకువచ్చాను. హాస్పటల్స్‌ను చక్కదిద్దుతా దయాకర్, బాధపడకు అని వారు అసెంబ్లీలో కూడా చెప్పటం జరిగింది.  వారు ఏ కారణంచేతో, పనుల ఒత్తిడివల్లో రాలేకపోయారు.  ఈనాడు పేపర్లలో, టి.వి.–9లో ఎమ్.జి.ఎమ్. గురించి వార్తలు వస్తున్నాయి.  దయచేసి ఆ క్లిప్పింగ్‌లు తెప్పించుకుని చూడండి.  24 గంటలు కరెంట్ పోయిందట, ఆపరేషన్స్ అన్నీ బంద్‌చేశారు.  ఆనాడు మూడు లైన్స్ వేశాము. జిల్లాలో, రాష్ట్రంలో ఎక్కడ కరెంట్‌పోయినా ఎమ్.జి.ఎమ్.లో కరెంట్ పోకుండా చేయటం జరిగింది.  ఎట్లా కరెంట్ పోయింది?  24 గంటలు హాస్పటల్‌లో పేషెంట్స్ ఉంటారు.  విషం త్రాగినవారు, మందు త్రాగినవారు హాస్పటల్‌కు వస్తారు.  వెంటిలేటర్స్ పెడతారు. 10 నిమిషాలు పవర్‌లేకపోతే ప్రాణం పోతుంది.  మూడు, నాలుగు ప్రాణాలు కూడా నిన్న బలికావటం జరిగింది.  మిమ్మల్ని ఇబ్బందిపెట్టాలనో, విమర్శించాలనో నేను మాట్లాడటంలేదు.  జిల్లా పేపర్లో, ఇతర పేపర్లలో వార్తలు చూడండి.  మరొక విషయం ఏమంటే దీనిని 1000 పడకల స్థాయికి పెంచుతూ జి.ఓ. ఇష్యూచేశారు.  అయితే బడ్జెట్‌ను రూ.30 లక్షలనుండి రూ.12 లక్షలకు తగ్గించేశారు.  వెయ్యి పడకలవలన బడ్జెట్ పెరుగుతుందని ఆశపడితే బడ్జెట్ తగ్గింది.  దానివలన మెయింటెనెన్స్ అంతా కుప్పకూలింది.  నా గురించి కూడా మీరు మాట్లాడారు, వచ్చారు.  ఫ్రాక్చర్ అయినప్పటికీ ఎందుకు తిరుగుతున్నావ్, స్కానింగ్ తీయించుకోమన్నారు, చాలా సంతోషం.  నేను వేరే హాస్పటల్‌కు వెళతానంటే వేరే హాస్పటల్‌కు వెళితే ఎమ్.జి.ఎమ్. మీద గౌరవం పోతుంది, ఎమ్.జి.ఎమ్.లో స్కానింగ్ తీయించుకోమంటే నేను అక్కడికే వెళ్లాను.  అక్కడ ఘోరమైన పరిస్థితి ఉన్నది. తెలుగుదేశం బాగాచేసింది, కాంగ్రెస్ చేయటంలేదనే దాని జోలికి నేను పోదలచుకోలేదు.  నాలుగైదు తెలంగాణా జిల్లాలకు ఉన్న పెద్ద హాస్పటల్ అది.  మొత్తం క్లోజ్ అయిపోయాయి.  ఎక్స్‌రే మెషీన్, బ్లడ్ టెస్ట్, యూరిన్ టెస్ట్, మెషినరీ ఏవీ లేవు.  దయచేసి వారం లోపల చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

డా. సిహెచ్. సత్యనారాయణమూర్తి: స్పీకర్ సర్, మెడికల్ కాలేజ్ హాస్పటల్స్‌లో సి.టి. స్కాన్ మెషిన్స్ పెడుతున్నారు. అది చాలా మంచిది. ఎట్‌లీస్ట్ ఉస్మానియా, గాంధీ హాస్పటల్స్‌లో ఎమ్.ఆర్.ఐ. మెషిన్స్ కూడా గవర్నమెంట్ ఖర్చుతో పెట్టాలి. అదనంగా రూ.4 కోట్లు అవుతుంది, అంతే. పేదప్రజలకోసం గవర్నమెంట్ సబ్సిడి పెట్టినట్లయితే గవర్నమెంట్ చాలా పే చేయవలసి వస్తుంది. అదే డబ్బునుపెట్టి ఎమ్.ఆర్.ఐ. పెడితే డబ్బు సేవ్ అవుతుంది. ఆవిధంగా చేయకపోతే అన్‌నెస్ససరీగా టెస్ట్స్ చేయించే పరిస్థితి కూడా ఎక్కువగా రావచ్చు. అది ఒక్కసారి ఆలోచించమని నేను కోరుతున్నాను. రిపెయిర్స్ వస్తే ప్రొసీజర్స్ చాలా డిలే అవుతున్నాయి. Why don't you make short term procedures? షార్ట్ టర్మ్ ప్రొసీజర్స్ ఏవైనా పెట్టి రిపెయిర్స్ చేయిస్తే బాగుంటుంది. ఇరవై సంవత్సరాల క్రితం ప్రొసీజర్స్ మనం ఫాలో అవుతున్నాము. షార్ట్ టర్మ్ ప్రొసీజర్స్‌పెట్టి ఒక వారం రోజుల్లో రిపెయిర్ చేసుకునేట్లు ఆలోచిస్తే ఖచ్చితంగా మనం ఆ మెషినరీని పెట్టుకోవచ్చు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, డాక్టర్ మూర్తిగారు చెప్పిన సలహా ప్రొసీజర్స్‌లో ఏదైనా ఇబ్బంది ఉండి డిలే అవుతుందేమో చూడమని చెప్పారు. చాలాసార్లు ఆలోచనలు చేశాము. మనకు ఉన్న రెస్పాన్సిబిలిటీస్ డిఫరెంట్‌గా ఉన్నాయి. అందువలన కొంత ఇబ్బంది ఉంది. మరొక్కసారి పరిశీలన చేస్తాము. తప్పకుండా ఆఫీసర్స్‌తో మాట్లాడతాను.

గౌరవనీయులు దయాకరరావుగారు చెప్పిన మాట వాస్తవమే. ఎమ్.జి.ఎమ్. హాస్పటల్‌కు వస్తానని చెప్పాను, రాలేకపోయాను. విచారం వ్యక్తంచేస్తున్నాను. సాధ్యమైనంత త్వరలో వెళ్లిరావటానికి ప్రయత్నంచేస్తాను. లాస్ట్ వీక్ రూ.2.13 లక్షలు విడుదలచేయటం జరిగింది. దీనితోనే పరిస్థితి అంతా మారి అంతా బాగవుతుందని చెప్పలేను. ఉన్నటువంటి పరిస్థితుల్లో ఈరోజువరకు రూ.2.13 లక్షలు విడుదలచేశాము. కరెంట్ పోయిందని అన్నారు. Definitely, I will find out. ట్రాన్స్‌కోనుండి ఇన్ఫర్మేషన్ తెప్పించుకుని I will pass it on to you.

## ఎన్.సి.సి. పై వ్యయం

ప్రశ్న నెం. 173(4576)

శ్రీ ఇ. ప్రతాప్‌రెడ్డి (ఆత్మకూరు) – గౌరవనీయులైన యువజన సర్వీసుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఎన్.సి.సి శిక్షణ విద్యార్థులలో క్రమశిక్షణ, ధైర్యం వంటి వాటిని కలిగిస్తున్న విషయం, సాయుధసర్వీసులో చేరేందుకు వారిని తయారు చేస్తుందనే విషయం కూడా వాస్తవమేనా,

ఆ) గత అయిదు సంవత్సరాలలో ఎన్.సి.సి పై సంవత్సరాల వారీగా ఖర్చు చేసిన మొత్తం ఎంత,

ఇ) ప్రభుత్వం ఎన్.సి.సిని స్వయం ఆర్థిక సహాయం కలిగిఉండే విధంగా చేయాలని, ప్రభుత్వ కళాశాలలకు ఉన్నత పాఠశాలలకు పరిమితం చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించిన విషయం కూడా వాస్తవమేనా,

ఈ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

**యువజన సర్వీసుల శాఖ మంత్రి (ధర్మాన ప్రసాదరావు ):**

అ) అవునండీ..

ఆ)

| సంవత్సరం | వ్యయం (రూపాయలు వేలలో ) |
|---|---|
| 200001 | 16,75,49 |

| | |
|---|---|
| 200102 | 17,51,36 |
| 200203 | 20,02,23 |
| 200405 | 20,01,16 |
| 200405 | 24,43,89 |

ఇ) లేదండీ.

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి: అధ్యక్షా, ఎన్.సి.సి. శిక్షణ పొందిన విద్యార్థులలో శారీరక, మానసిక దృఢత్వం ఉంటుంది. ఎన్.సి.సి శిక్షణ విద్యార్థులలో క్రమశిక్షణ, ధైర్యం వంటి వాటిని కలిగిస్తున్న విషయం, సాయుధసర్వీసులో చేరేందుకు వారిని తయారు చేస్తుందనే విషయం కూడా వాస్తవమేనా అంటే మంత్రిగారు అవునన్నారు. దానినిబట్టే ఇది ఎంత ఇంపార్టెంట్ అనేది తెలుస్తుంది. గౌరవనీయులైన రాష్ట్రపతిగారు ఈ సంవత్సరం రిపబ్లిక్ డే సందర్భంగా ఇచ్చిన సందేశంలో ప్రభుత్వం మరియు ప్రభుత్వేతర పాఠశాలలు మరియు కళాశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ కనీసం 18 నెలలు ఎన్.సి.సి. శిక్షణ ఇవ్వాలని సూచించిన విషయం వాస్తవమేనా? మంత్రిగారు సమాధానంలో 2000–01లో రూ.16 కోట్లు నుండి 2004–05 నాటికి రూ.25 కోట్లకు పెంచామని చెబుతున్నారు. ఇందులో కేంద్రప్రభుత్వ వాటా ఎంత, రాష్ట్రప్రభుత్వ వాటా ఎంత? ఎంతమంది విద్యార్థులపైన ఖర్చుపెట్టారని మీద్వారా అడుగుతున్నాను.

ఉ.9.30

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం ప్రభుత్వ కళాశాలలకు, ఉన్నత పాఠశాలలకు, ప్రభుత్వ ఎయిడ్‌తో నడుస్తున్న కళాశాలలకే ఎన్ సి సి విద్యార్థులకు క్యాంపులు పెట్టడానికి కాని, శిక్షణ ఇవ్వడానికి కాని సదుపాయం వుంది. రాష్ట్రంలో 698 ప్రభుత్వ కళాశాలల్లో సుమారు 67,693 కేడెట్స్, ప్రభుత్వ ఎయిడ్‌తో నడుస్తున్న 343 కళాశాలల్లో 34,088 కేడెట్స్ వున్నారు. 341 ప్రైవేట్ కళాశాలల్లో 28,948 కేడెట్స్‌కు శిక్షణ లభిస్తున్నది. ఏ విద్యాసంస్థలో అయినా 200 మందికి తక్కువ గాకుండా ఎన్ సి సి కేడెట్స్ వున్నప్పుడు వారికి ఈ క్యాంపులు నిర్వహించడం జరుగుతుంది. అలాగే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం షేర్‌తో ఈ కార్యక్రమాలు నడుస్తున్నాయి. రాష్ట్రపతి గారు చేసిన ప్రసంగం మేరకు కేంద్ర ప్రభుత్వం తాలూకు నిర్ణయాలు రాష్ట్ర ప్రభుత్వానికి అందితే కేంద్ర ప్రభుత్వం యొక్క పాలసీకి లోబడి అందరికీ శిక్షణ ఇప్పించే కార్యక్రమాల వైపు రాష్ట్ర ప్రభు త్వం చర్యలు తీసుకుంటుంది.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ (మేడ్చల్)ః స్పీకర్ సర్, ఎన్ సి సి అనేది గతంలో హోం మినిస్ట్రీ పరిధిలో వుండేది. ఈ ఎన్ సి సి కేడెట్స్‌కు సంబంధించి గత నాలుగు సంవత్సరాలకు సంబంధించిన విషయాలు ఒకసారి చూసినట్లయితే లాస్ట్ 40 సంవత్సరాలలో ఎంతమందివుండే వారో దానిని ఆల్‌మోస్ట్ డబుల్ చేయించాము. నేను పర్సనల్‌గా మూడు నాలుగు సార్లు ఢిల్లీ వెళ్లి అక్కడున్న ఆఫీసర్లతో ఇంటరాక్ట్ అయి వాటి సంఖ్యను పెంచడం జరిగింది. ఇప్పుడు ఆల్‌మోస్ట్ వన్ ల్యాక్ వరకు వచ్చారు. నా రిక్వెస్ట్ ఏమిటంటే ఈ ఎన్ సి సి అనేది మనకు చాలా అవసరం. దాని వల్ల విద్యార్థులకు మినిమం డిసిప్లిన్ అనేది వస్తుంది. ఈ రోజుల్లో విద్యార్థులను క్లాసు రూముల్లో కూర్చోబెట్టి పుస్తకాలను బట్టీ పెట్టించే విధంగా మన ఎడ్యుకేషన్ సిస్టం వున్నది. అందుకనే అందరికీ ఈ డిసిప్లిన్ ఇప్పించేందుకు గాను మనం ఎన్ సి సి కేడెట్స్ ని పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం కూడా సీరియస్‌గా వీరి సంఖ్యను పెంచడానికి ఆలోచన చేస్తున్నది. గతంలో ఎన్ సి సి విద్యార్థుల సంఖ్య విషయంలో దేశం మొత్తానికి ఎంత మంది వుండే వారో మన రాష్ట్రంలోనే దాదాపుగా అంత మంది వుండే విధంగా అప్పట్లో క్రిష్ణారావుగారు కాని

మిగతా పెద్దలు కాని చాలా సహకరించారు. కాబట్టి ఆ ఎన్ సి సి శిక్షణను కంటిన్యూ చేయాలని, వీలైతే సంఖ్యను ఇంకా పెంచాలని నేను గవర్నమెంటును రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ ఇ. ప్రతాప్ రెడ్డిః అధ్యక్షా, ఎన్ సి సి గురించి, దాని ఇంపార్టెన్స్ గురించి మనందరికీ తెలుసు. దీనిని దృష్టిలో పెట్టుకొని స్టేట్ గవర్నమెంటు దీనిని కంపల్సరీగా వర్తింప చేయాలని, ఆ విధంగా దీనికిఅవసరమైన నిధులు ఇస్తే బాగుంటుందని కోరుతున్నాను.ఈ ఎన్ సి సి క్యాంపులకు సంబంధించి సంవత్సరంలో దాదాపు ఐదు నుంచి పది దాకా కాండక్ట్ చేయడం జరుగుతుంది. క్యాంపులకు సంబంధించి ఎక్స్‌పెండిచర్ ఏవైతే రిఫ్రెష్‌మెంట్స్ కోసం కాని, టి ఎ ల కోసం కాని లేకపోతే మిస్‌లేనియస్ ఎక్స్‌పెండిచర్ కోసం ఒక్కొక్క విద్యార్థికి రు. 514 చొప్పున గవర్నమెంటు భరించేది. అయితే లాస్టియర్ నుంచి దీనిని రద్దు చేయడం వలన సి విద్యార్థులే వారి చేతి నుంచి భరించవలసి వస్తున్నది. ఒక్కొక్క క్యాంపుకు రు. 514 చొప్పున సంవత్సరంలో దాదాపు ఐదు నుండి పది క్యాంపులకు కాను విద్యార్థులు దాదాపుగా సంవత్సరంలో ఐదు వేల రూపాయలు భరించాలంటే దీనిని ఎంతమంది అఫోర్డ్ చేస్తారు అధ్యక్షా? అది చాలా నెగ్లిజిబుల్ అమౌంట్ కాబట్టి స్టేట్ గవర్నమెంటే ఆ డబ్బును భరించే విధంగా చర్యలు తీసుకొని అందుకవసరమైన బడ్జెట్‌ను సెపరేట్‌గా కేటాయించాలని కోరుతున్నాను. అదేవిధంగా ఈ రోజు ఎన్ సి సి కేడెట్స్ ఎవరైతే వున్నారో వారికి ఏ సర్టిఫికేట్, బి సర్టిఫికేట్, సి సర్టిఫికేట్ అని సర్టిఫికెట్స్ ఇస్తున్నారు. ఎవరైతే బి సర్టిఫికెట్, సి సర్టిఫికెట్ హోల్డర్స్ వున్నారో వారికి ఇంజనీరింగ్ కాలేజీల్లో సెపరేట్‌గా సీట్స్ వున్నాయి. కాని ఈ రోజున అందరికీ ఎన్ సి సి లో చేరడానికి అవకాశం కలగకపోవడం వల్ల గవర్నమెంట్ కాని, ఎయిడెడ్ కాని అన్ ఎయిడెడ్ కానితదితర విద్యాసంస్థల్లో చదువుకుంటున్న వారందరు అలాంటి అవకాశాలు కోల్పోతున్నారు. కావున మన రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దీనికి సెపరేట్ బడ్జెట్ కేటాయించి దీనిని కంపల్సరీ చేస్తారా అని నేను అడుగుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ టి. దేవేందర్ గౌడ్ గారు మరియు శ్రీ ఇ. ప్రతాప రెడ్డి గారు ఉభయులూ ఈ ఎన్ సి సి శిక్షణ విషయంలో చెప్పిన విషయాలను అంగీకరిస్తున్నాను. ఇది చాలా ఆదర్శప్రాయమైనది కాబట్టి దీనిని తప్పనిసరిగా చేయాల్సిన అవసరముంది. అయితే ఇందులో కేంద్ర ప్రభుత్వం యొక్క మార్గదర్శకాలు రాష్ట్ర ప్రభుత్వానికి అందిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం దానిపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటుంది. మన దేశంలో ఒరిస్సా, కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ రాష్ట్రాల కంటే అత్యధికంగా మన రాష్ట్రంలోనే ఎన్ సి సి కేడెట్స్‌కు శిక్షణ ఇవ్వడం జరుగుతున్నది. అలాగే తొమ్మిది వేల మంది పైన ప్రైవేట్ విద్యాసంస్థలకు సంబంధించిన కేడెట్స్ కూడా వున్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల వారికి రాబోయే కేంద్ర ప్రభుత్వం యొక్క పాలసీ డాకుమెంట్‌లో ఇది వర్తించదని వున్నా కూడా వారికి ఇది ఆపడం జరగదు. అలాగే కంటిన్యూ చేస్తాము.కేంద్రం నుండి రాబోయే అలాంటి పాలసీ డాక్యుమెంటును దృష్టిలో పెట్టుకొని కొత్త సంవత్సరం నుంచి కేంద్ర ప్రభుత్వం యొక్క ఆదేశాల మేరకు కొత్త విధానాన్ని రూపొందించడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది.

## రింగ్ రోడ్ అలైన్‌మెంట్

ప్రశ్న నెం. 174(5322)

సర్వశ్రీ/ శ్రీమతి టి.దేవేందర్ గౌడ్, కె.హరీశ్వర్ రెడ్డి (పరిగి),ఎ.ఉమా మాధవ రెడ్డి (భువనగిరి), జి.సాయన్న, పి.వెంకట కృష్ణారావు (కొవ్వూరు), టి.జయప్రకాష్ (తెర్లాం), ఇ.దయాకర రావు – గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. జంటనగరాలలో ట్రాఫిక్‌రద్దీని తగ్గించడానికి లోగడ ప్రతిపాదించిన రింగురోడ్డు అలైన్‌మెంటును రాజకీయ వత్తిడుల వల్ల మార్పు చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, అందుకు గల కారణాలేమిటి? అలైన్‌మెంటును ఎప్పటిలోగా ఖరారు చేయడమవుతుంది?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి(శ్రీ కోనేరు రంగారావు)ః**

అ. లేదండీ. అయితే అవుటర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంటు క్రిందకు వచ్చే కొన్ని గ్రామాల ప్రజలు చేసిన విజ్ఞాపనలను దృష్టిలో వుంచుకొని అలైన్‌మెంటును మార్పు చేయడమయింది.

ఆ. మొదటి అలైన్‌మెంటు వల్ల ప్రస్తుతం వున్న జనావాసాలలో ఎక్కువ జనావాసాలపై ప్రభావం పడుతుందని ఫలితంగా పెద్దయెత్తున స్థాన భ్రంశం జరుగుతుందని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అందువల్ల ప్రస్తావించిన ఆక్షేపణలను పరిశీలించడానికి, అనువైన అలైన్‌మెంటును ప్రతిపాదించడానికి ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. వివిధ ప్రత్యామ్నాయాలను కమిటీ పరిశీలించి, రీ- అలైన్‌మెంటును సూచించింది. 2005, డిసెంబర్‌లో దానిని ప్రకటించడమయింది. 2006 ఏప్రిల్‌లో అవుటర్ రింగ్ రోడ్ 1వ దశను, 2006 చివరి నాటికి అవుటర్ రింగ్ రోడ్ 2వ దశను ప్రారంభించడానికి ప్రతిపాదించడమయింది.

మిస్టర్ స్పీకర్ః ఇప్పుడు సమయం తొమ్మిదిన్నర గంటలు దాటిపోయింది కాబట్టి కేవలం సింగిల్ సప్లిమెంటరీస్ మాత్రమే............ సభ్యులు దయచేసి కోఆపరేట్ చేయాలి............

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః స్పీకర్ సర్, ఇది చాలా ఇంపార్టెం ట్ విషయం. ఏదైనా ఒక రోడ్డు వేసేటప్పుడు దానిపైన ట్రాఫిక్ స్టడీస్ ఇవన్నీ కూడా చేయించవలసిన అవసరమున్నది. మినిమం పీపుల్ ఎవరైతే వున్నారో మనం చేసేది ఆ ప్రజల సంక్షేమం కోసమే అన్న విషయాలను దృష్టిలో పెట్టుకొని ఏదైతే తక్కువ మందికి, తక్కువ సంఖ్యలో ఇబ్బందులు కలిగించే విధంగా మనం ప్రపోజ్ చేసుకోవలసిన అవసరమున్నది. వాటిని దృష్టిలో పెట్టుకొని మేము ఆ రోజు గవర్నమెంటులో వున్నప్పుడు రింగ్‌రోడ్ యొక్క ప్రపోజల్స్ చేశాము. కాని మీరు వచ్చిన తరువాత ఆ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ అంతా మార్చారు. ఆ విధంగా మార్చివేసిన తరువాత ఇలాంటి పరిస్థితి వచ్చింది. ఏమంటే ప్యారలల్‌గా ఔటర్ రింగ్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ రెండూ కూడా వెళుతున్నాయి. ఇది ఎందుకు చేశారో మాకు అర్థం కావడం లేదు. అదేవిధంగా కొన్ని ప్రాంతాలలో ఇన్నర్ రింగ్ రోడ్‌ఔటర్‌రింగ్ రోడ్‌లోపలికి వస్తున్నది. ఇటువంటి పరిస్థితి కొన్ని ప్రాంతాల్లో కనపడుతున్నది. కాబట్టి నేను రిక్వెస్ట్ చేసేదేమంటే మొదట్లో మేము ట్రాఫిక్ స్టడీస్ అవన్నీ చేసిన తరువాత వాటి యొక్క అలైన్‌మెంట్ ఫిక్స్ చేయడం జరిగింది. అయితే అప్పట్లో మేము టోటల్‌గా అన్ని ప్రాంతాలలోనూ డీటెయిలింగ్ స్టడీస్ చేయలేదు. కొన్ని ప్రాంతాలకే చేశామని ఒప్పుకుంటాను. కాబట్టి మీరు మిగతా ప్రాంతాలకు కూడా డీటెయిలింగ్ స్టడీస్ చేయాల్సిన అవసరమున్నది. ఎందుకంటే ఈరోజున సిటీ రోజురోజుకూ ఎక్స్‌పాండ్ అవుతున్నది. ఈ ఎక్స్‌ప్యాన్షన్ దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ ఔటర్ రింగ్ రోడ్ కాని ఇన్నర్ రింగ్ రోడ్ కాని, వాటి అలైన్‌మెంట్స్ వుండాలేతప్ప ఇది సిటీ లోపల అంతర్భాగంగా ఔటర్ రింగ్ రోడ్ అయిపోతే ఎట్లా అధ్యక్షా? అది ఏ విధంగా ఉపయోగపడుతుంది? ఎందుకంటే ఆల్‌రెడీ చిన్న చిన్న ప్యారలల్ రోడ్స్ వున్నాయి. అలాంటి చిన్న చిన్న రోడ్స్‌ను ఇంప్రూవ్ చేయకుండా మీరు ఈ విధంగా ఎంకరేజ్ చేయడం మూలంగా ప్రజలు నష్టపోతున్నారు. అదేవిధంగా రాజకీయ ఒత్తిడుల మూలంగా అలైన్‌మెంటులో చాలా మార్పులు తీసుకురావడం వల్లకూడాఈ ఔటర్ రింగ్‌రోడ్డు విషయంలో చాలా మార్పులు వస్తున్నాయి. దాని మూలంగా మా జిల్లాలో గందరగోళమైన పరిస్థితి ఏర్పడింది. ఎందుకు ఈ విధంగా చేయవలసి వచ్చింది? దానికి సంబంధించి మీరు ఏమైనా ట్రాఫిక్ స్టడీస్ చేయించారా? ఆ విషయాలన్నీ డీటెయిల్‌గా తెలియజేయాలని మీ ద్వారా మంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

ఉ.9.40

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, దీనిలో రాజకీయ ఒత్తిడులు గాని వేరే ఆలోచనలు గాని ఏమీ లేవని దేవేందర్ గౌడు గార్కి మొట్టమొదటగా చెబుతున్న విషయం . ఇదేదో కొంతమంది ఊహించి చేసింది గాకుండా ఇది ప్రిస్టేజియస్ ప్రాజెక్టు గనుక ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్‌తో దీన్ని నిర్మించాలని, ఇది ప్రాముఖ్యత కల్గింది కాబట్టి దీని కోసం ముఖ్యమంత్రిగారు ఒక ప్రత్యేకమైన కమిటీని వేశారు. సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్స్‌తో కొన్ని డిపార్టుమెంట్స్ కమిటీలు వేసి, వారి ద్వారా స్టడీ చేయించి, వారి టెక్నికల్ ఒపీనియన్ తీసుకుని వారిచ్చిన రిపోర్టు ప్రకారమే మేము చేయడం జరుగుతోంది. అంతేగాకుండా ఈవిషయానికి సంబంధించి అనేకమైన అభ్యర్థనలు వచ్చాయి. శామీర్‌పేట ప్రాంతంలో ఉప్పరపేట గ్రామంలో ఒక అమ్మాయైతే ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నం చేసింది. అసలు దీనికి గైడ్‌లైన్స్ ఏమంటే, ఇనిస్టిట్యూషన్స్ అఫెక్ట్ కాకూడదు, వాటర్‌కు సంబంధించిన ట్యాంక్స్ అఫెక్ట్ కాకూడదు, ప్రజలకు సంబంధించిన ఏ ఇనిస్టిట్యూషన్స్ కూడా అఫెక్ట్ కాకూడదని, కాలేజీలు అఫెక్ట్ కాకుండా చూడాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రిగ్రారు ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ డీటెయిల్డ్‌గా స్టడీ చేసింది, దాని రిపోర్టు ప్రకారమే అలైన్‌మెంటు మార్చడం జరుగుతోంది. మేము అలైన్‌మెంటు మార్చిన తర్వాత కొన్ని అభ్యర్థనలు వచ్చాయి, ఆందోళనలు జరిగాయి, నిరసన ప్రదర్శనలు జరిగాయి . చాడ వెంకటరెడ్డి లాంటి గౌరవ సభ్యులు కూడా శామీర్‌పేట ప్రాంతంలోని ఉప్పరపేట గ్రామం అఫెక్ట్ అవుతోంది, దాని గురించి ఆలోచించండని లెటర్స్ వ్రాశారు. వీటన్నింటినీ కూడా పరిశీలన చేసి దీన్ని పకడ్బందీగా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ అలైన్‌మెంటును తాత్కాలికంగా కొద్దికొద్దిగా మార్చామే తప్ప వేరే ఆలోచనేమీ చేయలేదు. దీనికి చాలా గట్టి కార్యక్రమం తీసుకుని మారుస్తున్నామని చెప్పి అనుభవం గలిగిన గౌరవ దేవేందర్‌గౌడు గారికి మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇక నుంచి సింగిల్ సప్లిమెంటరీ మాత్రమే .

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట) : స్పీకర్ సార్, ఇది చాలా ముఖ్యమైన విషయం . జనాలంతా మునిగిపోతున్నారు, దీన్ని డీటెయిల్డ్‌గా చర్చించవలసిన అవసరం వుంది, సింగిల్ సప్లిమెంటరీ అంటే కష్టం సార్, దీన్ని విపులంగా చర్చించవలసి వుంది కాబట్టి పోస్ట్‌పోన్ చేయండి.

శ్రీ టి. దేవేందర్ గౌడు : స్పీకర్ సార్, నేను మినిస్టర్‌గారిని మొట్టమొదటిగా రిక్వెస్ట్ చేసిందేమంటే .......... సార్, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న, సభ్యులు చెప్పినట్లుగా విపులంగా చర్చించవలసిన అవసరం వుంది, పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ స్పీకర్ : మల్‌రెడ్డి రంగారెడ్డిగారూ, మీరు సిగ్నేటరీ కాదు. 9.30 తర్వాత సింగిల్ సప్లిమెంటరీ మాత్రమే ఉంటుంది.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta) : Speaker Sir, keeping its importance in view, it is better to postpone this Question to later date.

MR. SPEAKER : After 9.30, it is only single supplementary. If you all want the question to be postponed, I will postpone it. At the request of the Members, Question No. 5322 is postponed.

## హైదరాబాద్‌లోని లోయర్ ట్యాంకుబండ్ వద్ద ప్రభుత్వ భూమి దురాక్రమణ

ప్రశ్న నెం.175(4631)

శ్రీ పి. జనార్థన రెడ్డి – గౌరవనీయులైన రెవెన్యూ శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) లోయర్ ట్యాంక్‌బండ్ వద్ద గతంలో డిబిఆర్ మిల్స్ ఉన్నట్టి ప్రభుత్వానికి చెందిన కోట్లాది రూపాయల విలువ గల భూమిని కొంతమంది బిల్డర్లు అక్రమంగా ఆక్రమించుకున్న విషయం వాస్తవమేనా?

ఆ) 1998 వ సంవత్సరంలో బిఎఫ్ఐఆర్ తన ఉత్తరువులో పై భూమిని ఎవ్వరూ అమ్మకూడదని పేర్కొన్న విషయం కూడా వాస్తవమేనా ?

ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖా మంత్రి( శ్రీ ధర్మాన ప్రసాదరావు):**

అ) లేదండీ. మెసర్స్ ఆఫీస్ డెవలపర్స్‌కు చెందిన శ్రీరాజ్‌కుమార్ మల్పానీ ఆ భూమిని ఆక్రమించుకోవాలని ప్రయత్నం చేశారు

ఆ) లేదండీ

ఇ) ఈ విషయంలో హైదరాబాదు జిల్లా కలెక్టర్ ఈ క్రింది చర్యను తీసుకున్నారు .

i) శ్రీరాజ్‌కుమార్ మల్పానీ, మెసర్స్ ఆఫీస్ డెవలపర్స్ అమర్చిన సైన్ బోర్డును తొలగించారు.

ii) ఈ భూమిని " ప్రభుత్వ భూమి" అని డిబిఆర్ మిల్స్ ప్రహరీగోడ పైన పెయింటింగ్ చేసిన సైన్ బోర్డులను అమర్చారు.

iii) ఈ ఆస్తిపైన ఎలాంటి క్లెయిములను అనుమతించరాదని ఎంసిహెచ్ కమిషనరు, ఎంసిహెచ్ అడిషనల్ కమి కమీషనరు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ జిల్లా రిజిస్ట్రారులకు లేఖ వ్రాయడం జరిగింది

iv) డిబిఆర్ మిల్స్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ ఎం .శ్రీనివాస్ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన ఎస్ఎలిపి(సి) నెం .19446/2004 లో ఇంప్లీడ్ పిటిషన్‌ను ఖరారు చేయడానికి, ప్రభుత్వం ప్రయోజనాన్ని కాపడడానికి హైదరాబాదు జిల్లా భూ పరిరక్ష అధికారిని కొత్త ఢిల్లీకి డిప్యూట్ చేయడం జరిగింది.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న . గతంలో కూడా నేను ఈ క్వశ్చన్‌ను రెయిజ్ చేశాను, పరిశ్రమల శాఖామంత్రిగారు జవాబు చెప్పారు. ఈ డిబిఆర్ మిల్లులో సుమారు 500 మంది కార్మికులు పని చేస్తున్నారు. చెన్నై వారి కుటుంబానికి నిజాం నవాబుగారు ఈ భూమిని ఇనాముగా ఇచ్చారు. వీళ్లు డిబిఆర్ మిల్స్ వాళ్లతో ఒక అగ్రిమెంటు చేసుకున్నారు. డిబిఆర్ వాళ్లు ఒక ఇండస్ట్రీని నడిపించారు. అయితే మధ్యలో కృష్ణంరాజు అనే వ్యక్తి వచ్చి, లాస్‌లో వున్న, బిఐఎఫ్ఆర్ కు రెఫర్ చేయబడిన ఈ డిబిఆర్ మిల్స్‌ను తీసుకుని, దాన్ని నడిపిస్తానని చెప్పి నడిపించకుండా బిల్డర్స్‌తో అగ్రిమెంటు చేసుకుని అక్కడ వున్న ల్యాండ్‌ను అమ్మాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈగోల్‌మాల్ అంతా కూడా తొమ్మిది సంవత్సరాలు అధికారంలో వున్న తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జరిగింది. ఆసమయంలోనే కృష్ణంరాజు అనే వ్యక్తి ఈవిధంగా చేశారు. శ్రీనివాస్ అనే యూనియన్ జనరల్ సెక్రటరీ దీనికి సంబంధించిన కేసులో ఇంప్లీడ్ అయ్యారు. మరి గవర్నమెంటు ఈ కేసులో ఇంప్లీడ్ అయిందా? అసలు మల్పానీ ఎక్కడి నుంచి వచ్చాడు? ఈ కృష్ణంరాజు అనే వ్యక్తి పంజాగుట్టలోని ఒక గ్రేవ్‌యార్డును కూడా కబ్జా చేశాడు. దాని విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నదో నాకు తెలియదు. స్థలాలను ఆక్రమించుకుంటున్న ఈ వ్యక్తి మీద ల్యాండ్ గ్రాబింగ్ కేసు ఏదైనా పెట్టారా? 1956లో ఇనాం యాక్ట్ ఎబాలిష్ అయింది. అటువంటపుడు చెన్నై వారికున్నటువంటి ఇనామును కూడా ప్రభుత్వం ఎబాలిష్ చేయాలి కదా, వారి ఇనామును ఎబాలిష్ చేస్తే ఆ భూమి ప్రభుత్వ భూమి అవుతుంది. గవర్నమెంటు అక్కడ సైన్ బోర్డు పెట్టింది, అది గవర్నమెంటు ల్యాండ్ అని తెలిసి ప్రభుత్వం అక్కడ సైన్ బోర్డు పెట్టిందా? ఆ విషయం ఏవిధంగా తెలిసింది? ఇనామును ఇప్పటి వరకు ఎబాలిష్ చేయకపోవడం వల్ల రియల్ ఎస్టేట్‌కు సంబంధించి మల్పానీ వాళ్లు బొంబాయి కి చెందిన పార్టీతో ఒక అగ్రిమెంటు చేసుకుని వారి దగ్గిరి నుంచి వందల కోట్ల డబ్బులు తీసుకోవడం జరిగింది. ఇక్కడ సుమారుగా 32 ఎకరాల భూమి వుంది. ఈ డిబిఆర్ మిల్స్ హుస్సేన్ సాగర్ ప్రక్కనే వుంది,

ఇక్కడ భూమికి జూబ్లీహిల్స్ ఏరియా కంటె ఎక్కువ రేటుంది, గజం రెండు లక్షల రూపాయలు పలుకుతోంది. ఇటువంటి విలువైన భూమిని ప్రైవేటు పార్టీలు ఆక్రమించుకుంటుంటే ఆరోజుల్లో ప్రభుత్వం గాని, కలెక్టర్‌గాని పట్టించుకోలేదు. ఇంతకు ముందు కలెక్టర్ అక్కడ బోర్డులు పెట్టి తీసేశారు, ఈ క్వశ్చన్ రెయిజ్ చేసిన తర్వాత మళ్లీ పెట్టారు. అసలు ఇది ఇనాం భూమా కాదా? ఇనాం చట్టం రద్దయిన తర్వాత వారికి ఇనాం రద్దు చేశారా లేదా? మల్పానీ మీద ల్యాండ్ గ్రాబింగ్ కేసు పెట్టారా లేదా? దీని మీద ఏమి చర్యలు తీసకున్నారో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఈ ల్యాండును ప్రైవేటు వ్యక్తులైన మల్పానీ గ్రూపు ఆక్యుపై చేయడానికి ప్రయత్నం చేసిన మాట వాస్తవమే. అయితే అక్కడున్న బోర్డులను తీసేసి ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకుంది. దీంట్లోకి ఎవ్వరినీ ఎలౌ చేసే పరిస్థితి లేదు. రెండు విషయాలను లీగల్‌గా ఎగ్జామిన్ చేస్తున్నాం . అది ఇనాం భూమా లేక పాన్ మఖ్తాగా గుర్తించడమా అన్న విషయం మీద అన్ని రకాల న్యాయ సలహాలు తీసుకుంటున్నాం . ప్రభుత్వం ఇంప్లీడ్ కావడానికి ఇప్పటికే ఒక స్పెషల్ గ్రేడ్ డెప్యూటీ కలెక్టర్‌ను నియమించి ఢిల్లీ పంపించడం జరిగింది. Advocate on Records ఈ విషయాలను చూస్తున్నారు. దీనికి సంబంధించి కేసు వుంది కాబట్టి దీంట్లోకి ఎవ్వరినీ ఎలౌ చేసే పరిస్థితి లేదు. ఆక్యుపై చేసుకున్న వారుంటే గ్రాబర్‌గా కేసు పెట్టే అవకాశం వుంది. గ్రాబర్‌గా కేసు పెట్టి దాన్ని స్ట్రాంగ్ చేసే అవకాశం ఇవ్వడం మంచిది కాదని మేము అభిప్రాయపడుతున్నాం . ఫైనల్‌గా లీగల్ సలహా వచ్చిన తర్వాత నిర్ణయం తీసుకుని ఆ భూమిని కాపాడడం జరిగింది. ఇందులో ఎవ్వరినీ అనుమతించ కుండా ఈ భూమిని ప్రభుత్వం పరిరక్షిస్తుంది .

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారే స్వయంగా ఒప్పుకున్నారు మల్పానీ గ్రూపు వాళ్లు బోర్డు పెట్టారని. బోర్డులు పెట్టినపుడు ఆ ల్యాండును గ్రాబ్ చేసినట్లే కదా ! తన ల్యాండ్ అని డిక్లేర్ చేసుకున్నట్లే కదా , అప్పుడు కలెక్టర్ వారి మీద ల్యాండ్ గ్రాబింగ్ కేసు ఎందుకు పెట్టలేదు? నిర్లక్ష్యంగా వ్యవహరించిన కలెక్టర్ మీద ఎందుకు చర్యలు తీసుకోలేదు. కలెక్టర్ వారితో ఏమైనా కొల్యూడ్ అయ్యారా? తర్వాత ప్రభుత్వ భూమి అని కలెక్టర్ బోర్డ పెట్టారని చెబుతున్నారు, అంతకు ముందు గ్రాబర్స్ మీద ఆయన ఎందుకు చర్యలు తీసుకోలేదు. ఆ మిల్స్‌లో పని చేసే కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, వారి పిల్లలు జ్వరాల బారిన పడి, వైద్యానికి డబ్బులు లేక అనారోగ్యానికి గురవుతున్నారు. వారికి గ్రాట్యుటీ లేదు, పిఎఫ్ లేదు, జీతాలు లేవు, ఏమీ లేవు. ఇవన్నీ లేకుండా వాళ్లు ఎలా బతుకుతారు సార్? ఇది చాలా సీరియస్ ఇష్యూ, ప్రభుత్వం పట్టించుకోకపోతే ఎలా? చిన్నచిన్న వాళ్లు ఏవో గుడిసెలు వేసుకుంటేనే వారి మీద ల్యాండ్ గ్రాబింగ్ కేసులు పెడుతున్నారు. అటువంటపుడు ఈ మల్పానీ మీద ఎందుకు కేసు పెట్టలేదు? 32 ఎకరాల స్థలాన్ని అతను కబ్జా చేశాడు. యూనియన్ జనరల్ సెక్రటరీ ఇన్వాల్వ్ అయిన తర్వాత ప్రభుత్వం ఈ విషయంలో ఇన్వాల్వ్ అయింది, అంతకు ముందు ఎం దుకు కాలేదు? ఆ సమయంలో వున్న తెలుగుదేశం ప్రభుత్వం పట్టించుకోలేదు, ప్రభుత్వం వాళ్లతో కొల్యూడ్ అయిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : ఎస్ఎల్‌పి సుప్రీంకోర్టులో ఉన్న తర్వాత, లీగల్ సలహా తీసుకున్నపుడు గవర్నమెంటు ఇంప్లీడ్ కావాలనే న్యాయ సలహా మనకు వచ్చింది. ఆవిధంగా మన రాష్ట్ర ప్రభుత్వం ఇంప్లీడ్ అయింది, ఈ కేసు జూన్‌లో పోస్ట్ అయింది. ప్రభుత్వం ఈవిషయంలో లీగల్‌గా తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకుని ల్యాండ్‌ను ప్రొటెక్ట్ చేస్తుంది. ఇతర వ్యక్తులుకబ్జా చేశారు, ఇంతవరకు వారి మీద చర్యలు తీసుకోలేదన్నారు. తప్పకుండా ఆ విషయాన్ని పరిశీలిస్తాం . చర్యలు తీసుకోకుంటే చర్యలు తీసు కోవడానికి ఉండే అవకాశాలను పరిశీలించమని కోరడం జరుగుతుంది. తప్పనిసరిగా వారి మీద చర్యలు తీసుకోవడం జరుగు తుందని మనవి చేస్తున్నాను.
ఉ.9.50

మిస్టర్ స్పీకర్: మినిస్టరుగారు యాక్షన్ విల్ బి ఇనీషియేటెడ్ అని చెప్పారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః కార్మికులకు సంబంధించి వేరే ప్రశ్న వేస్తే కార్మిక శాఖా మంత్రిగారు సరైన సమాధానం ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. ఇది భూమికి సంబంధించిన ప్రశ్న.

మిస్టర్ స్పీకర్ః కేసు పెడాతారా అని అడిగారు. ఎగ్జామిన్ చేయిస్తామని , కేసు పెడతామని మంత్రిగారు అన్నారు.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డిః నేను ఇంతకుముందు కార్మికుల గురించి సత్యనారాయణగారు ఇండస్ట్రీ మినిస్టరుగా ఉన్నప్పుడు అడిగాను. అప్పుడు వేరే విధంగా ఇండస్ట్రీ మినిస్టరుగారు మాకు సంబంధం లేదని అన్నారు. కార్మికుల గురించి ఇంత చిన్నచూపు చూస్తే ఎలా? క్వశ్చన్ అడగడం జరుగుతుంది. ల్యాండ్ గ్రాబర్స్ మీద చర్య తీసుకోవాలి కదా. 2004 లో బోర్డు తీసివేసి రెండు సంవత్సరాలయింది. అప్పటి నుండి కలెక్టరుగారు ఎంక్వైరీ చేస్తూనే ఉంటారా? బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ కంటే విలువైన భూమి. అటువంటి దానిని కబ్జా చేస్తూంటే ఎలా? 24 గంటల్లో ఆర్డర్ చేయాలని చెప్పండి. కేసు పెడతామని చెప్పండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః ఇది ప్రధానమైన ప్రశ్న. ట్యాంక్‌బండ్ వద్ద గతంలో డిబిఆర్ మిల్సు ఉన్నట్టి ప్రభుత్వానికి చెందిన కోట్లాది రూపాయల విలువగల భూమిని కొంతమంది బిల్డర్లు అక్రమంగా ఆక్రమించుకున్న విషయం వాస్తవమేనా అంటే భూమికి సంబంధించి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంది. ఉదాసీనంగా ఉందని అన్నారు. సంబంధిత అధికారుల నుండి అన్ని అంశాలను పరిశీలించి తగుచర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డిః జవాబు సరిగా రాకుంటే ఎలా?

మిస్టర్ స్పీకర్ః ఆ ల్యాండ్ గ్రాబింగ్ చేసిన వ్యక్తి పైన కేసు పెడతారా? అని అడిగారు. వారి మీద కేసు పెడతామని అన్నారు. కేసు పెట్టే అవకాశాలు పరిశీలించి చర్య తీసుకుంటామని అన్నారు. లేబర్ కాంపోనెంట్ అనేది వేరే ఇష్యూ.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డిః ఇందులో లోయర్ ట్యాంక్‌బండ్ వద్ద గతంలో డిబిఆర్ మిల్స్ విలువ గల భూమిని కొంతమంది బిల్డర్సు అక్రమంగా ఆక్రమించుకొన్న విషయం వాస్తవమేనా, అంటే లేదండీ అని అన్నారు. మరల మల్హానీ పేరు చెప్పడం జరిగింది. నేను అసెంబ్లీలో క్వశ్చన్ రెయిజ్ చేసిన తరువాత కలెక్టరు అక్కడికి వెళ్లారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః కబ్జాకు ప్రయత్నం జరిగింది. దానిని ఆపడం జరిగింది. అది ప్రభుత్వ ఆధీనంలో ఉంది. ఈనాం చట్టం అప్లై చేస్తారా అంటే మేము దీనికి సంబంధించి లీగల్ యాస్పెక్ట్స్ చూసి యాక్షన్ తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ః భూమి సేఫ్‌గా ప్రభుత్వ కస్టడీలో ఉంది.

శ్రీ నాయని నర్సింహారెడ్డి (ముషీరాబాద్)ః అధ్యక్షా అది నా నియోజక వర్గంలో ఉంది. కేసు పెడతామని చెప్పమనండి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డిః మీరు సభలో ఉండి న్యాయం చేయకపోతే ఎలా?

MR. SPEAKER: The land is under the control of Government.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డిః మరల నెక్స్ట్ బడ్జెట్‌లో ఈ క్వశ్చన్ రెయిజ్ చేయాలా?

MR. SPEAKER: Nobody is questioning the importance of the question.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డిః కబ్జాలో ఉంది. మల్హానీని ఎప్పుడు అరెస్ట్ చేస్తారు? ఇప్పటికి రెండు సంవత్సరాలైంది.

మిస్టర్ స్పీకర్ః ఈ విధంగా అడిగితే nobody will help you. ప్రభుత్వ రిప్లై ఏవిధంగా వస్తుందో అర్థం చేసుకోవాలి కదా.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః సభ్యుల ఆవేదన అర్థం అయింది. ప్రభుత్వ భూమి కబ్జా చేసిన వ్యక్తి ఇతర చోట కూడా కబ్జా చేస్తాడు. వారిని ఉపేక్షించకూడదని చెప్పారు. ఫలానా కేసు పెడతామని మంత్రి ఎలా చెబుతారు? అవన్నీ పరిశీలించాలి. ఏ చట్టం క్రింద అరెస్టు చేయాలనేది పరిశీలించి తగు చర్య తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ః మీరు ఆవేదనతో ప్రశ్న వేశారు. వారు పరిశీలించి చర్య తీసుకుంటామని అన్నారు.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డిః అరెస్టు చేస్తామని చెప్పమనండి.

MR. SPEAKER: He said that he would initiate action. అరెస్టు చేస్తారా? ఏమి చేస్తారు? అనేది how can he say right away? చట్టపరంగా చర్య తీసుకుంటామని అన్నారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః కేసు పెట్టడం అనేది లీగల్‌గా స్టడీ చేయాలి. ఏ అంశాల మీద అనేది స్టడీ చేస్తున్నాము. ఎలాంటి కేసు, ఎలా పెడతామని మంత్రి చెబుతాడా?

మిస్టర్ స్పీకర్ః మినిస్టరుగారు కాని నేను కాని ఆవేశంగా మాట్లాడడానికి ఉండదు కదా. యాక్షన్ తీసుకుంటామని చెప్పారు. He is on record that he would initiate action.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డిః ఒకటిన్నర సంవత్సరాల నుండి అడుగుతున్నాను. రికార్డులలో ఉంది ఏమైంది? మరీ అన్యాయం సర్.

మిస్టర్ స్పీకర్ఃయాక్షన్ తీసుకుంటామని అన్నారు. As per the provisions of law action will be taken.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డిః ఒక పెద్ద బిల్డరును అరెస్టు చేస్తే మిగతా బిల్డర్సు భయపడతారు. ప్రభుత్వం రక్షించకపోతే ఎవరు రక్షిస్తారు? సమస్యకు పరిష్కారం రావాలి. ఇది మాకు తృప్తికరంగా లేదు.

MR. SPEAKER: You have highlighted the issue and the Government came forward The Minister said that action will be taken. పరిష్కారానికి మార్గం చూపిస్తున్నారు.

### గిరిజనుల సమస్యల అధ్యయనానికి గిర్‌గ్లాని కమీషన్

ప్రశ్న నెం .176 (5020)

సర్వశ్రీ/ శ్రీమతి ఎ. గోవిందనాయక్ (ఖానాపూర్), ఇ.రాజేంద్ర (కమలాపూర్), ఎస్.బాపురావు (బోథ్), టి.హరీష్‌రావు (సిద్ధిపేట), ఎం . పద్మాదేవేందర్ రెడ్డి (రామాయంపేట) కె.లింగయ్య (నేరేళ్ల) – గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ , గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ. గిరిజనుల సమస్యలను అధ్యయనం చేయడానికి ప్రభుత్వం గిర్‌గ్లాని కమీషన్‌ను నియమించిందా?

ఆ. సదరు కమీషన్ తన నివేదికను సమర్పించిందా?

ఇ. అయితే, సదరు నివేదిక పై ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు (శ్రీ డి.ఎస్.రెడ్యానాయక్ )**

అ. లేదండీ

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎ.గోవింద నాయక్ః అధ్యక్షా, గిరిజనుల సమస్యల గురించి గిరిజన మంత్రిగారిని అడిగితే లేదండీ అని అన్నారు. అందుకని దేవుడా, మీరన్నా కాపాడండీ. ప్రభుత్వం గిరిజనులకు సంబంధించి కమీషన్‌ను నియమించిందా అంటే లేదండీ అన్నారు. గిరిజన మంత్రి అయితే రక్షిస్తాడని అనుకున్నాము. దేవుడా నీవు అయినా రక్షించమని అడుగుతున్నాము.
ఉ. 10.00

అధ్యక్షా, 1/70 చట్టానికి వ్యతిరేకంగా, గిరిజన ప్రాంతాలలో ఉన్న గిరిజన భూములన్నీ అక్రమంగా గిరిజనేతరులు చాలా మంది ఏ విధంగా ఆక్రమించుకున్నారో దాని గురించి, అదే విధంగా తెలంగాణా ప్రాంతంలో, తెలంగాణా గిరిజనులకు ఎంత అన్యాయం జరిగింది, ఎంప్లాయిమెంట్‌లో ఏ విధమైన అన్యాయం జరిగిందో, వాటిపై గిర్‌గ్లాని గారు సెప్టెంబర్, 15వ తేదీనాడు 2005 వ సంవత్సరంలో వంద పేజీల నివేదికను ప్రభుత్వానికి ఆరు నెలల ముందే ఇవ్వడం జరిగింది. ఇప్పు టివరకూ దానిపైన ఎలాంటి చర్య తీసుకోలేదని మేము ప్రశ్న వేయడం జరిగింది. వరంగల్, అదాలాబాద్, ఖమ్మం జిల్లాలలో అధ్యయనం చేయడానికి గిర్‌గ్లాని కమీషన్‌ని వేయడం జరిగింది. వారు ఈ జిల్లాలకు వచ్చి అన్ని పార్టీల వారితో, సంబంధిత ఆఫీసర్లతో సంప్రదించి, క్షుణ్ణంగా నివేదికను ఇవ్వడం జరిగింది. గిర్‌గ్లాని గారు ఆ నివేదికను ప్రభుత్వానికి ఇచ్చారు. పి.వి.ఎల్.ఎన్ మూర్తి గారు ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాలలోని గిరిజనుల ప్రాంతాలకు వెళ్లి అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదికను ఇచ్చారు. తెలంగాణాకి ఎంతో అన్యాయం జరుగుతుంది. భూములలోనే కాకుండా ఎంప్లాయిమెంట్‌లో కూడా అన్యాయం జరుగుతుందనంటే లేదండీ, ఉత్పన్నం కాదండీ అని సమాధానాలు చెబుతున్నారు. దీనిపైన దేవుడ్ని అడిగాము, గిరిజన శాఖ మంత్రిని కూడా మళ్లీ ఒకసారి రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: అధ్యక్షా, గౌరవసభ్యుడు గోవింద్ నాయక్ గారు మిగతా సభ్యులు అడిగిన ప్రశ్న ఇది. గిరిజనుల సమస్యలను అధ్యయనం చేయడానికి ప్రభుత్వం గిర్‌గ్లాని కమీషన్‌ను నియమించిందా అని అడిగారు, దానికి లేదని చెప్పాను. ఇది కరెక్ట్. మళ్లీ వారు చెప్పేటప్పుడు గిర్‌గ్లాని కమీషన్ తెలంగాణా ప్రాంతానికి వేశారు, ఆంధ్రా ప్రాంతానికి పి.వి.ఎల్.ఎన్. మూర్తి గారి కమీషన్ వేశారని అన్నారు. అది వేరే విషయం. డాక్టర్ రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డిసెంబర్, 1, 2004 న జి.ఒ.ఎం.ఎస్.నెం. 977 ద్వారా ఈ రాష్ట్రంలో ఇప్పటివరకూ భూ సమస్యలు ఏమున్నాయి, ఇంకా రాష్ట్రంలో భూమి పంపకం చేయడానికి ఎంత అవైలబుల్‌గా ఉంది, బంజరు భూమి, పోరంబోక్ భూమి, సీలింగ్ భూములు ఇంకా ఇతర

భూములు ఎంత అవైలబుల్‌గా ఉన్నాయి, ఆ భూములను పంపిణీ చేయడానికి ఎటువంటి ఇబ్బందులున్నాయి, ఇంకా ఎంత మంది అర్హులైన పేదల కబ్జాలో ప్రభుత్వం భూములు ఉన్నాయి, వారికి పట్టా సర్టిఫికేట్ ఇచ్చారా, లేదా? ఇస్తే ఎంత మందికి ఇచ్చారు, వారికి పొసెసషన్ చూపించారా లేదా అనే సమస్యల పైన భూ కమిటీని వేయడం జరిగింది. అన్ని విషయాలను అధ్యయనం చేయడానికి జి.ఒ.ఎం.ఎస్.నెం. 977 ద్వారా గౌరవ పురపాలక శాఖామాత్యులైన కోనేరు రంగారావు గారి అధ్యక్షతన మిగిలిన మంత్రులు, సంఘ సేవకులను, అనుభవమైన అధికారులను సభ్యులిగా వేస్తూ భూ కమిటీని ప్రభుత్వం నియమించింది. రాష్ట్రంలో ఉన్నటువంటి భూ పంపిణీ పథకం అమలును సమీక్షించి వాటికి పటిష్టంగా అమలు చేయడానికి, తగు సూచనలు చేయడానికి, సిఫార్సులు ప్రతిపాదించి, రాష్ట్రమంతటా ఉన్న భూమిని పర్యవేక్షించడానికి ఈ కమిటీని వేయడం జరిగింది, ఇది గౌరవసభ్యులకి తెలుసు. ఈ కమిటీ రాష్ట్రంలో చాలా జిల్లాలలో తిరగడం జరిగింది, తిరిగి అధ్యయనం చేయడం జరిగింది. ఈ కమిటీ వేసిన తరువాత రాష్ట్రంలో ఇప్పటికీ మూడు లక్షల ఇరవై వేల ఎకరాలను పంపిణీ చేసిన విషయం గౌరవసభ్యులకు, రాష్ట్ర ప్రజలకు తెలుసు. అయితే, కోనేరు రంగారావు గారి నాయకత్వంలో ఉన్న ఈ కమిటీ, ఈ భూములను పటిష్టంగా అధ్యయనం చేయడానికి, తెలంగాణా ప్రాంతంలో ఉన్న భూ సమస్యలను అధ్యయనం చేయడానికి గిర్‌గ్లాని గారితో ఒక కమిటీని వేయడం జరిగింది. అదే విధంగా ఎం.వి.ఎల్.ఎన్. మూర్తి గారితో ఒక కమిటీ వేయడం జరిగింది. తెలంగాణా ప్రాంతంలో గిర్‌గ్లాని ఐ.ఎ.ఎస్ గారు, ఆంధ్ర ప్రాంతంలో మూర్తి, ఐ.ఎ.ఎస్ గార్లు వారి యొక్క రిపోర్ట్‌లను సమర్పించడం జరిగింది. అందులో చాలా విషయాలు ఉండవచ్చు. అది రూరల్ డెవలప్‌మెంట్ కు సమర్పించడం జరిగింది. ఆ భూ కమిటీ పూర్తిగా పరిశీలించి, తగు నిర్ణయం తీసుకొని ప్రభుత్వానికి ఆమోదం నిమిత్తం పంపించవలసిన అవసరం ఉంది. నా దగ్గర ఉన్న సమాచారం మేరకు ఇప్పటివరకూ జరిగిన వ్యవహారం ఇది. గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి. గిరిజనుల సమస్యలను అర్థం చేయడానికి ప్రత్యేకంగా గిర్‌గ్లాని కమీషన్‌ని వేయలేదు. తెలంగాణా ప్రాంతంలో ఉన్న మొత్తం భూ సమస్యలను అధ్యయనం చేయడానికి మాత్రమే వేసిన కమిటీ. వారు రిపోర్ట్‌ని సమర్పించారు. భూ కమిటీ నిర్ణయం తీసుకోవాలి, ఆ తరువాత ప్రభుత్వ నిర్ణయం తీసుకోవాలి , తరువాత క్యాబినెట్‌కి వెళ్లాలి. గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి.

శ్రీ ఎ. గోవిందనాయక్: అధ్యక్షా, నేను స్పెసిఫిక్‌గా అడిగాను. గిర్‌గ్లాని గారి కమిటీ 17 సెప్టెంబర్, 2005 నాడు వంద పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అది ఫ్యాక్ట్. తరువాత మున్సిపల్ మినిస్టర్ గారి అధ్యక్షతన మళ్లీ క్షుణ్ణంగా పరిశీలించడానికి ఇంకొక కమిటీ వేసిన మాట వాస్తవమా, కాదా? అసలు కమిటీ వేయలేదని మేము అంటున్నాము.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్: గౌరవనీయులైన నాయక్ గారు నేను చెప్పింది సరిగ్గా అర్థం చేసుకోలేదు. వారడిగిన ప్రశ్నకు దీనికి సంబంధం లేదు. గిరిజనుల సమస్యలను అధ్యయనం చేయడానికి అని వారు అన్నారు.

(అంతరాయం)

వినండి మీరు!

అధ్యక్షా, గిరిజనుల సమస్యలను అధ్యయనం చేయడానికి అని వారు అడిగారు. కాని, గిర్‌గ్లాని ,ఐ.ఎ.ఎస్ గారి కమిటీని వేసింది తెలంగాణా ప్రాంతంలో ఉన్న ...

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ఉ.9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీస్. It is very clear. నేను గోవింద్ నాయక్ గారిని పిలిచాను. వారు అడుగుతున్నారు. Let the Minister reply. వారిని సమాధానం చెప్పనివ్వండి. మీరందరూ కూర్చోండి. Please occupy your seats. మీరందరూ మీ మీ సీట్లలో కూర్చోండి.

ఉ **10.10**

శ్రీ తమ్మినేని వీరభద్రం (ఖమ్మం ):– మా రిక్వెస్ట్ ఏమంటే ఈ ప్రశ్న చాలా ముఖ్యమైనది. పోస్ట్‌పోన్ చేయండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– మినిస్టర్ గారు రిప్లయ్ మధ్యన ఉన్నారు. Let him complete his reply. వారి రిప్లయ్ పూర్తయిన తరువాత we will look into it.

(అంతరాయం)

You are not supposed to speak now. Please occupy your seats. After 9.30 a.m., it is only single supplementary.

శ్రీ ఎ. గోవింద్‌నాయక్:– ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న సర్. 60 లక్షల మంది గిరిజనులకు సంబంధించినది. స్పెసిఫిక్‌గా గిర్‌గ్లాని కమిటీ నివేదిక ప్రభుత్వానికి ఆరు నెలల క్రితం ఇచ్చింది. ఇది ఇచ్చిన తరువాత కోనేరు రంగారావు గారిని మళ్లీ దానిని స్పెసిఫిక్‌గా పర్‌స్యూ చేయడానికి, ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని చూడడానికి ఇంకో కమిటీ వేశారు. కమిటీ వేసిన తరువాత కూడా ఏమీ లేదు అనడం ఎంత అన్యాయం సర్? 60 లక్షల మందికి సంబంధించిన ఇష్యూ. ఇది చాలా ఇంపార్టెంట్. గిరిజనుల ఇష్యూ.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– తెలంగాణా ప్రాంతంలో ఉన్నటువంటి భూసమస్యలను సమగ్రంగా అధ్యయనం చేయడానికి గిర్‌గ్లాని ఐఏఎస్ గారితో ఒక కమిటీ వేశారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ఔనండీ. వారు చెప్పింది ప్రత్యేకంగా గిరిజనుల కొరకు కమిటీ వేయలేదు. All issues చూడడానికి గిర్‌గ్లాని కమిటీ వేశారని అన్నారు.

(అంతరాయం)

మీరు సీనియర్ మెంబర్స్. ఇందులో మీకు అన్నీ తెలుసు.

(టి.ఆర్.ఎస్ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– వారు ప్రశ్న అడిగిన విధంగా ప్రభుత్వం వేయలేదు. గౌరవనీయ మంత్రి వర్యులు కోనేరు రంగారావు గారి అధ్యక్షతన ఉన్న భూ కమిటీ తెలంగాణాలో ఉన్న భూ సమస్యలను అది మైదానంలో ఉన్నటువంటి ప్రాంతం కావచ్చు, గిరిజన ప్రాంతంలో ఉన్న సమస్య కావచ్చు, గిరిజనుల సమస్య కావచ్చు, దళితుల సమస్య కావచ్చు. భూ సమస్యలు అన్నీ సమగ్రంగా అధ్యయనం చేయడానికి, ఏమి లోపాలు ఉన్నాయి, వ్యాజ్యాలు ఏమిటి, చట్టాలు చేసి చర్యలు తీసుకుంటే సమస్యలు ఏమైనా పరిష్కారం అవుతాయా అని అధ్యయనం చేయడానికి గిర్‌గ్లాని కమిటీ వేశారు. ఆంధ్ర ప్రాంతంలోని గిరిజనులకు మూర్తి, ఐఏఎస్ గారితో ఒక కమిటీ వేసింది. ఈ రెండు కమిటీలు వారి వారి రిపోర్టులను భూ కమిటీకి సబ్మిట్ చేశారు. భూ కమిటీ పరిశీలించి నిర్ణయం తీసుకుని ప్రభుత్వ అమలుకు పంపాలి. క్యాబినెట్, ప్రభుత్వము తగు నిర్ణయం తీసుకోవాలి. కాబట్టి గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. గిర్‌గ్లాని ఇచ్చిన రిపోర్టు గిరిజన భూ సమస్యలకు ఉండవచ్చు. కాదనడం లేదు. కాబట్టి వారికి సబ్మిట్ చేసేది వారు తగు నిర్ణయం తీసుకుంటారు.

(అంతరాయం)

MR. SPEAKER; Last supplementary from Govind Naik.

(అంతరాయం)

If you want to have a thorough discussion, you have to come in a different form. I will work it out. Kindly come in a different form.

శ్రీ తమ్మినేని వీరభద్రం:– పోస్ట్‌పోన్ చేయండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– మీరు వినాలి కదా? What is this? ఔనండీ నేను చెప్పాను. మీరు అందరూ దీని పైన మాట్లాడాలి. డిఫరెంట్ ఫారమ్‌లో పరిశీలించి నేను చెబుతాను అన్నాను. అన్ని క్వశ్చన్స్ పోస్ట్‌పోన్ చేస్తే ఎప్పుడు రావాలి? అందుకని ఇది చర్చించడానికి వేరే మార్గంలో రావడానికి we have to find a way out అని చెప్పాను. I have not closed the issue.

(అంతరాయం)

డా.జి. విజయరామా రావు:– మేము ప్రొటెస్ట్ తెలియజేస్తాము.

మిస్టర్ స్పీకర్ : మాట్లాడితే ప్రొటెస్ట్ అంటారేమిటి? క్వశ్చన్ కంటే మంచి మార్గాలు చూపిస్తే పోస్ట్‌పోన్ చేయమన్నారు. I wll postpone the question.

(అంతరాయం)

DR. G. VIJAYA RAMA RAO : Sir, kindly postpone the question. Sir, when will it be posted?

MR. SPEAKR : Postponed…అంటే అర్థం ఏమిటి? నేను ఏమి చెప్పాను? మీరు అందరూ మాట్లాడే విధంగా అవకాశం చూస్తాను అని చెప్పాను. మీరు పోస్ట్‌పోన్ చేయమన్నారు. I have postponed it.

శ్రీ సున్నం రాజయ్య, శ్రీ ఎ. గోవింద్ నాయక్, శ్రీ టి. హరీష్ రావు ఇంకా కొంతమంది టి.ఆర్.ఎస్. శాసన సభ్యులు తమ తమ సీట్లు వదిలి స్పీకర్ పోడియం వద్దకు వచ్చారు)

మిస్టర్ స్పీకర్ : మీకు అవగాహన లేకుంటే ఏమీ చేయలేను. I will sympathise with all of you. I have come to your rescue. I have postponed the question. మీకు అవగాహన లేకుంటే ఏమీ చేయలేను. It seems you are not aware of the rules. If a question is postponed, it will be posted in that session only. Kindly resume your seats.

( The Hon'ble Members then resumed their seats.)

## సాలార్‌జంగ్ మ్యూజియంలో నిజాం ఆభరణాల ప్రదర్శన

ప్రశ్న నెం.177 (4571)

శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి – గౌరవనీయులైన పర్యాటక, చక్కెర శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) హైదరాబాదు లోని సాలార్ జంగ్ మ్యూజియంలో శాశ్వతంగా ''నిజాం నగల ప్రదర్శన'' ను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా?

అ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**పర్యాటక, చక్కెర, భారీ పరిశ్రమలు, వాణిజ్య, ఎగుమతుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీమతి జె. గీతారెడ్డి):**

అ) హైదరాబాదులో నిజామ్ నగలను శాశ్వత ప్రాతిపదికపై ప్రదర్శించే ప్రతిపాదన వుంది. స్థలాన్ని ఇంకా నిర్ణయించ వలసి ఉంది.

ఆ) ప్రదర్శన ఏర్పాటు నిమిత్తం కేంద్ర ప్రభుత్వానికి ఆమోద యోగ్యమైన తగిన భవనాన్ని గుర్తించే ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి:- అధ్యక్షా, ఇది ఒక హైదరాబాదు నగరానికి ఉన్నటువంటి చరిత్రను చాటి చెప్పే ఈ నిజాం నగలు గతంలో చాలా సందర్భాలలో కూడా ఇక్కడ పెట్టడానికి అవకాశం తెస్తామనే మాట చెప్పడం జరిగింది. హైదరాబాదు నగరానికి కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించే కార్యక్రమం ఉంది. మన ముఖ్యమంత్రి గారు హైదరాబాదు నగరానికి జెమ్ పార్క్,ఫ్యాబ్ సిటీ లాంటి చక్కటి కార్యక్రమాలు చేస్తున్నారు. ఇది హైదరాబాదు చరిత్రను చాటి చెప్పే ఈ యొక్క నిజామ్ ట్రస్ట్‌కు సంబంధించిన నగలు. నిజామ్ ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వం 1997 లో రు.218 కోట్లకు కొనుగోలు చేశారు. ఇది 1995 ధరల ప్రకారం వీటి విలువ రు.1500 కోట్ల వరకు ఉంటుంది. ఈ అపురూపమైన సంపద 173 ఆభరణాలతో కూడిన సంపద. ఇందులో ప్రధానమైనది 184.7 క్యారట్ల జాకబ్ వజ్రం ఉంది. దీని విలువ సుమారు రు.400 కోట్లు. రు.400 కోట్ల విలువైన ఈ వజ్రం అ రోజు నిజామ్ నవాబులు పేపర్ వెయిట్‌గా వాడేవారట. హైదరాబాదు చరిత్ర గురించి ఒకసారి ఆలోచిస్తే --

మిస్టర్ స్పీకర్:- దాని చరిత్ర ఇప్పుడు అవసరం లేదు.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి:- దీని ప్రాముఖ్యత చెబుతున్నాను. ఇది రు.400 కోట్లకు సంబంధించిన దానిని పేపర్ వెయిట్‌గా వాడే పరిస్థితి ఉండేది. సర్‌పట్టి అనే ఈ ఆభరణం తలపాగాలో ఉపయోగించేవారు. ఇందులో 510 క్యారట్లు కలిగిన 30 మరకతాల, 30 క్యారట్ల వజ్రాలు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్:- ప్రశ్న అడగండి.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి:- అంతేకాకుండా భుజానికి అలంకరించుకునే ఒక అభరణం ఉంది. ఆ ఆభరణం 250 క్యారట్లతో రూపొందించారు. అంతేకాకుండా 48 క్యారట్ల వజ్రాలతో రూపొందించారు. అదే విధంగా 30 క్యారట్లు ఉన్న 5 వజ్రాలు ఉండే టువంటి 146 విలువైన రంగు రాళ్లు ఉన్నాయి.

ఉ. 10.20

వజ్రాలు, కెంపులు పొదిగిన నిజాం కాలంనాటి ఎన్నో ఆభరణాలు వున్నాయి. ఇప్పటి అంచనాల ప్రకారం వాటి విలువ రు. 20వేల కోట్లు వుంటుంది.

మిస్టర్ స్పీకర్: హైదరాబాదులో పర్మనెంట్‌గా వుండాలని అడిగారు. అంతే కదా?

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: మన రాష్ట్రానికి, మన హైదరాబాదు నగరానికి ఎంతో పేరుప్రఖ్యాతులు తెచ్చిపెట్టే నిజాం నగలను కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మన హైదరాబాదు నగరంలో పర్మనెంట్‌గా వుండే విధంగా ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

జెమ్ పార్క్ హైదరాబాదు నగరానికి వచ్చింది. అదే విధంగా హైదరాబాద్ నగరరలో నిజాం నగలను శాశ్వతంగా వుంచడం కోసం ఏమి చర్యలు తీసుకుంటున్నారు? ఈ నగలను వుంచడానికి కావలసిన సెక్యూరిటీ ఏర్పాట్లను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీమతి జె. గీతారెడ్డి: అధ్యక్షా, మల్‌రెడ్డి రంగారెడ్డి గారు యిచ్చిన వివరణ వల్ల నిజాం జ్యూయలరీ గురించి ప్రతి ఒక్కరికి తెలిసినందుకు నేను హర్షం వ్యక్తం చేస్తున్నాను. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా చరిత్రాత్మకమైన ఆభరణాలు మన రాష్ట్రంలో ని హైదరాబాదులో వున్నాయి. వారికి హిస్టరీ బాగా తెలుసు. నిజాం ట్రస్ట్ నుండి మన గవర్నమెంట్ 1995లో వీటిని తీసుకున్నది. 2001 నవంబర్ నుండి జూన్ 2001 వరకు ఈ ఆభరణాల ఎగ్జిబిషన్ పెట్టడం జరిగింది. మన ఆభరణాలు మనకు రావాలనే ఉత్సాహం, పట్టుదల మాకు వుంది. అప్పటి నుండి ఎన్నో రకాల ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రిన్స్ ముఖరంజా, గ్రాండ్ సన్ ఆఫ్ ఎర్లియర్ నిజాం అప్పటి ముఖ్యమంత్రికి 2000 సంవత్సరంలో ' నేను కిల్వర్ మహల్ ప్యాలెస్‌ను యిస్తాను' అని వ్రాయడం జరిగింది. కానీ సెక్యూరిటీ రీజన్స్ దృష్ట్యా ఆ బిల్డింగ్ ఫీజిబుల్ కాదని రిజెక్ట్ చేయడం జరిగింది. సాలర్‌జంగ్ మ్యూజియం పక్కన, దానికి రైట్ సైడ్ 3456 స్క్వేర్ యార్డ్స్ ప్రైవేట్ ల్యాండ్ వుంది. కేలా మండీ మార్కెట్ వ్యాల్యూ కట్టి ల్యాండ్ తీసుకోవాలనే ప్రక్రియ జరిగింది. అప్పటి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ' ల్యాండ్ మీరే యివ్వాలి. మీరే బిల్డింగ్ కన్‌స్ట్రక్ట్ చేసుకోవాలి. సెక్యూరిటీ కాస్ట్స్ మీరే యివ్వాలి 'అని చెప్పింది. ఇక్కడ కథ మలుపు తిరిగింది. 2003లో స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ రంగంలోకి ప్రవేశించింది. యస్‌టిసి , రోడ్ నంబర్ 10, బంజారా హిల్స్‌లో కడుతున్న జెమ్స్ పార్క్ పక్కనే కడితే బాగుంటుంది అనే కొత్త ప్రతిపాదన చేసింది. ఆ కొత్త ప్రతిపాదనను గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించాము. ఒకసారి టూరిజం సెక్రటరీతో, టూరిజం డైరెక్టర్‌తో రెవ్యూ జరపవలసిందిగా కోరారు. The main problem is with regard to security. తదుపరి డైరెక్టర్ ఆఫ్ టూరిజం, జాయింట్ కలెక్టర్ హైదరాబాద్ కమిటీగా ఫార్మ్ అయి కొన్ని కొత్త ప్రదేశాలు చూశారు. ఆ స్థలాలు స్టేట్ మ్యూజియం, హెల్త్ మ్యూజియం, జవహర్ బాల్ భవన్. ఆ కమిటీ ఏమి ఫీల్ అయిందంటే, ' సెక్యూరిటీ రీత్యా చాలా మాడిఫికేషన్స్ చేయవలసి వుంటుంది ' అని. సెక్యూరిటీ ఏజన్సీస్ ఆఫ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, సెక్యూరిటీ ఏజన్సీస్ ఆఫ్ స్టేట్ గవర్నమెంట్ యిద్దరూ కలిసి వుండే విధంగా ఒక కమిటీ వేస్తే నిర్ధారణ చేసుకోవడం సులభం అవుతుందని డైరెక్టర్ ఆఫ్ టూరిజం భావించడం జరిగింది. సెక్యూరిటీ రీజన్స్ వల్ల ఎక్కడ ల్యాండ్ యివ్వాలనే దానిగురించి కొత్తగా వచ్చిన కల్చరల్ ఎఫైర్స్ మినిస్టర్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారికి లెటర్ వ్రాశాము. రిప్లయ్ కోసం వెయిట్ చేస్తున్నాము. We are waiting for their reply. Sir, the Government is very keen to get back the jewellery to Hyderabad, rather than to see it lying in walts of RBI, at Bombay. మన దగ్గరకు తెచ్చుకునే దృఢ నిశ్చయంతో వున్నామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**రాజీవ్ పల్లెబాట హామీ అమలు**

ప్రశ్న నెం . 178 (5381)

సర్వశ్రీ శ్రీ నోముల నర్సింహయ్య, శ్రీ ఎం . ఎ. గఫూర్ (కర్నూలు),శ్రీ టి. వీరభద్రం, శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం), శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), శ్రీ కె. వెంకట నరసయ్య (మధిర), శ్రీ ఎం . నరసింహ (ఇబ్రహీంపట్నం) ,శ్రీ కె. లక్ష్మణ మూరి(నాగూరు)– గౌరవనీయులైన, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాజీవ్ పల్లెబాట కార్యక్రమం సందర్భంగా వివిధ జిల్లాలలో ముఖ్యమంత్రిగారు యిచ్చిన హామీలను అమలుజరిపారా?

ఆ ) అయితే , ఆ వివరాలేమిటి?

ఇ) అనంతపురం జిల్లా, గండ్లపెంట మండలంలోని గండి చెరువుకు పడిన గండిని పూడుస్తామని ముఖ్యమంత్రిగారు హామీ యిచ్చిన విషయం వాస్తవమేనా?

ఈ) అయితే సదరు పనిని ఎప్పటిలోగా పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తారు?

**ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి ( శ్రీ కె. రోశయ్య ) : అధ్యక్షా,**

అ) అవునండీ. గౌరవ ముఖ్యమంత్రిగారు యిచ్చిన హామీలను అమలుపరచడమవుతున్నది.

ఆ) రాజీవ్ పల్లెబాట కార్యక్రమం మొదటి విడత పర్యటనలలో ముఖ్యమంత్రిగారు 1064 హామీలు యిచ్చారు. వీటిలో 80 శాతం హామీలను నెరవేర్చడమయింది. మిగతా 20 శాతం హామీలు అమలు ప్రక్రియలో ఉన్నాయి. ముఖ్యమంత్రిగారు మొదటి విడత పర్యటనలను పూర్తి చేసిన పిదప, ఈ కార్యక్రమం క్రింద రెండవసారి జిల్లాలలో పర్యటించడం మరలా ప్రారంభించారు. ఈ ప్రక్రియలో మూడు జిల్లాలను అంటే అదిలాబాదు, అనంతపురం, నెల్లూరు జిల్లాలను ఇంతవరకు పర్యటించారు. రెండవ విడతలో మొత్తం 33 హామీలను యిచ్చారు. వీటిలో 17 హామీలు అమలు ప్రక్రియలో వున్నాయి. 16 హామీలు పెండింగ్‌లో వున్నాయి.

ఇ) అవునండీ.

ఈ) ఆ ప్రక్రియను ప్రారంభించడమయింది. ఆరు, ఏడు నెలల కాలంలో పనిని పూర్తి చేయడమవుతుంది.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రిగారు యిచ్చిన సమాధానాన్ని చూస్తే , వారు కొంతవరకు ఒప్పుకున్నారు గాని పర్సెంటేజ్ బాగా ఎక్కువగా 80 శాతం అని చెప్పారు. పత్రికల్లో వచ్చిన వాస్తవాలను గమనించినట్లయితే పర్సెంటేజ్ ఆ రకంగా లేదు. ఉదాహరణకు ఆర్ అండ్ బి కి సంబంధించి 37 హామీలను యిస్తే అందులో 9 మాత్రమే కంప్లీట్ అయినాయి. 27 పెండింగ్‌లో వున్నాయి. ఇది నా దగ్గరున్న సమాచారం . వైద్యం, ఆరోగ్యం, సంక్షేమ శాఖలకు సంబంధించి 16 హామీలకు గాను 10 పెండింగ్‌లో వున్నాయి. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి 189 హామీలు వుంటే అందులో 82 మాత్రమే పూర్తయినాయి . రాజీవ్ పల్లెబాటలో చేసిన హామీలను తప్పక పూర్తి చేస్తాము అని ప్రభుత్వం అంటోంది. అనంతపురం జిల్లా కరువుతో అల్లాడుతోంది. మా దివాకరరెడ్డి గారిది, వ్యవసాయ మంత్రి రఘువీరారెడ్డి గారిది అదే జిల్లా. గుండ్లపెంట మండలంలోని గండిచెరువు కృష్ణదేవరాయల కాలం నాటిది. అది రెండు గుట్టల మధ్య వుంది. దానికి గండి పడింది. ముఖ్యమంత్రిగారు స్వయంగా బాగు చేయిస్తామని హామీ యిచ్చారు. చుట్టుపక్కల 20 గ్రామాలకు భూగర్భ జలాలు పెరిగే పెద్ద చెరువు అది. ఎప్పుడో కట్ట తెగినా ఎవరికీ పట్టలేదు. ముఖ్యమంత్రిగారు హామీ యిచ్చినా అది కాలేదు. 80 శాతం హామీలు పూర్తయినాయని జవాబులో చెప్పారు. పురుషోత్తమ రెడ్డి గారు అక్కడి వారే. నా నియోజకవర్గం వారి నియోజకవర్గం కలిపేటువంటి మూసీ నదిపైన వున్న కల్వర్ట్ విషయంలో ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు. కానీ యిప్పటికీ జాడ లేదు. రోడ్ల పరిస్థితి కూడా అదే. మీరు గత ప్రభుత్వం బండలు పాతిన దగ్గర, ఫౌండేషన్ స్టోన్స్ వేసిన దగ్గర చెట్లు నాటారు. రాజశేఖర రెడ్డి ప్రతిపక్ష నాయకునిగా వుండగా ఆ విధంగా చెట్లు నాటడం జరిగింది. గతంలో మీరు అన్న మాటలను గుర్తు పెట్టుకొని, గత అనుభవాలను మననం చేసుకొని , మీ హామీలు వమ్ము కాకుండా, గతంలో మాదిరిగా కాకుండా ఖచ్చితంగా అమలుచేస్తారనే నమ్మకం మాకుంది. రెండు సంవత్సరాల

కాలం గడుస్తోంది కాబట్టి ఆ నమ్మకాన్ని కోల్పోయే ప్రమాదం వుంది. ఎప్పటిలోగా హామీలను నెరవేరుస్తారనేది కట్ ఆఫ్ డేట్ చెప్పండి. ఇది పత్రికల్లో వచ్చింది సర్. విద్యలో వైద్యంలో మార్పు రాలేదు. మీరు యిచ్చిన హామీలలో మార్పు రాలేదు. గతంలో ప్రతిపక్షంలో వున్న రాజశేఖర రెడ్డి యిప్పుడు ముఖ్యమంత్రి అయినారు. గత ప్రభుత్వంలో వేసిన రాళ్ల దగ్గర ప్రతిపక్షంలో వున్న రాజశేఖర రెడ్డి చెట్లు నాటారు. రెండు సంవత్సరాలు కావస్తున్నా హామీలు నెరవేరకపోతే మేము ఏమి చేయాలి? చివరి సంవత్సరం ఎలక్షన్లతోనే సరిపోతుంది. ఇక మిగిలింది రెండే సంవత్సరాలు. హామీలు పూర్తవుతాయో, కావో చెప్పండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, అనంతపురం జిల్లాలోని గండ్లపెంట మండలం, సోమయాజుల పల్లి లోని గండి చెరువు విషయంలో 20.11.05 తేదీనాడు ముఖ్యమంత్రిగారు తమ పర్యటన సందర్భంగా హామీ యిచ్చారు. ఆ హామీని అమలుజరపడం కోసం యిమీడియేట్‌గా యిన్‌స్ట్రక్షన్స్ జారీ చేయడం జరిగింది. మొన్న నవంబర్‌లో వెళ్లి వచ్చి లైన్ ఎస్టిమేట్ కోటి రూపాయలు అవుతుందని జనవరిలో పంపించారు. ఫేజ్ టు ఆఫ్ ప్రాజెక్ట్ ప్రకారం సిఇ , మైనర్ యిరిగేషన్‌కు వచ్చింది. అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ కొరకు గవర్నమెంట్ దగ్గర వుంది. త్వరలో అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ యివ్వడం జరుగుతుంది.
ఉ.10.30

అధ్యక్షా, దీంట్లో రెండు ఉన్నాయి. ఒకటి, ప్రజానీకం వేల సంఖ్యలో రిప్రజెంటేషన్స్ వ్రాతపూర్వకంగా ఇస్తుంటారు. వాటన్నింటిని సంబంధిత అధికారులకు పంపించి, ఇక్కడ నుండి మానిటర్ చేసి, పంపించిన కాగితాల మీద చర్య తీసుకుని, ఎవరైతే దరఖాస్తుదార్లు ఉంటారో వారికి తిరిగి ఇన్‌ఫర్మేషన్ పంపించి, లేదా ఎప్పటికప్పుడు మానిటర్ చేయడం జరుగుతుంది. అంతేకాకుండా, ముఖ్యమంత్రిగారు ప్రజల మధ్యలో వారి వాదనలు విన్న తరువాత అక్కడ ఉన్నటువంటి ఆవశ్యకతను బట్టి స్పష్టమైన హామీలు కొన్ని ఇస్తారు. ఆ హామీలకు సంబంధించినంత వరకు నేను పర్సెంటేజ్ చెప్పాను. నర్సింహయ్యగారు ఒక పత్రికలో వచ్చిన వార్త ఆధారంగా చెప్పారు. ప్రభుత్వ అధికారులు ఇచ్చిన సమాచారాన్ని నేను ఉటంకించి చెపుతున్నాను. ఏదైనా స్పెసిఫిక్‌గా కావాలంటే కూడా వారు నాకు పంపిస్తే, వాటి గురించి చెప్పేదానికి తయారుగా ఉన్నాను.

అధ్యక్షా, ఫస్ట్ రౌండ్, సెకండ్ రౌండ్ కలిపి రాజీవ్ పల్లెబాటలో 48,182 పిటీషన్స్ వచ్చాయి. అందులో 45,152 పిటీషన్లను సంబంధిత అధికారులకు పంపించడమయింది. ఇంకా 22,241 పిటీషన్లు ప్రోగ్రెస్‌లో గాని, పరిశీలనలో గాని ఉన్నాయి. 789 పిటీషన్లు పెండింగులో ఉవన్నాయి. వీటి పర్సెంటేజ్ గురించే నేను ఇంతకు ముందు చెప్పాను. అలాగే జిల్లాల వారీగా చూస్తే, సెకండ్ రౌండ్‌లో ముఖ్యమంత్రిగారు మూడు జిల్లాల్లో తిరిగారన్నారు. ఇందులో మొత్తం 33 assurances ఇచ్చారు. అందులో 17 assurances, అంటే మొన్న నవంబర్‌లోనే వెళ్లి వచ్చారు కాబట్టి, ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. 16 assurances పెండింగులో ఉన్నాయి. ఇలా ఉన్నాయి. బహుశా వారి దగ్గర ఏదైనా స్పెసిఫిక్‌గా ఇన్‌ఫర్మేషన్ ఉంటే తెలుసుకుని వారికి తెలియపరుస్తాను.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, పెద్దలు రోశయ్యగారి దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఇక్కడ నా సోదరుడు పదే పదే వెనకాల నుండి అడుగుతున్నాడు. కొత్తగా మెట్‌పల్లి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు గురించి ముఖ్యమంత్రిగారు హామి ఇచ్చారు. దాని గురించి చెప్పండి. అదే విధంగా నల్గొండ జిల్లాలో నా నియోజకవర్గంలో ముఖ్యమంత్రిగారు ఫస్ట్ రౌండ్‌లోనే తిరిగారు. నేను ఇప్పుడు స్పెసిఫిక్‌గా చెపుతున్నాను--రామన్నపేట--నకిరేకల్ రెండింటిని కలుపుతూ మూసినది పైన వంతెనకు సంబంధించి హామి ఇంతవరకు నెరవేర్చలేదు. దానికి పెద్ద అమౌంట్ అవసరం పడదు. చెస్తామని చెప్పేసి హామి ఇచ్చారు. పెద్దలు పురుషోత్తమరెడ్డిగారు ఆ మాట చెప్పించారు. అది కాలేదు. మీరు 80 పర్సెంటేజ్ అంటున్నారు. కాని నా నియోజకవర్గంలో ఓవరాల్ పర్సెంటేజ్ 40,45 శాతం మించి లేదు. ఒకసారి మీరు మీ అధికారుల నుండి వివరాలు తెప్పించండి.

ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఈ అస్యూరెన్స్ విషయమై ఒకటికి పదిసార్లు పర్స్యూ చేస్తున్నాను. రోడ్స్ ఏవీ కాకుండా ఆగి ఉన్నాయి. మీరు ఒకసారి ఆలోచించమని చెపుతున్నాను. మీరు కూడా మమ్మల్ని చెట్లు నాటించే పని చేయించకుండా చూడండి.

శ్రీ కె. రోశయ్య : మీ సలహాను తప్పకుండా అమలుపరిచే దానికి ప్రయత్నిస్తాను. మీ చేత చెట్లు నాటించే కార్యక్రమం గాని, మరో శ్రమ గాని చేయించకూడదనే ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

అధ్యక్షా, పిటీషన్స్ వచ్చిన తరువాత వాటిని ఏయే శాఖాధికారులకు పంపించాలో సార్టవుట్ చేసే ప్రక్రియ పూర్తవడానికి సుమారు నెల నుండి మూడు నెలల సమయం పడుతుంది. అలాగే assurances లేదా promises ఏవయితే ఉన్నాయో వాటిని పూర్తి చేయడానికి సహజంగా మూడు నుండి ఎనిమిది నెలల సమయం పట్టవచ్చు. మిత్రులు కొమిరెడ్డి రాములు నాకు కూడా ఒక లెటర్ పంపించారు మెట్‌పల్లి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు గురించి. వారి తరపున, నా తరపున కూడా మీకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను వారి కేసును కూడా మీరు టేకప్ చేసినందుకు. కాని నేను ఈ హామీ గురించి ముఖ్యమంత్రిగారితో మాట్లాడాను. " సార్, మీరు మెట్‌పల్లి డివిజన్ ఏర్పాటు గాని మరొకటి గాని ఏదైనా ప్రామిస్ చేశారా " అని స్పెసిఫిక్‌గా అడిగాను. వారు చెప్పిన మాట ఏమిటంటే, " నేను మెట్‌పల్లి డివిజన్ శాంక్షన్ చేస్తున్నాను అని ప్రామిస్ చేయలేదు. కొత్త జిల్లాల ఏర్పాటు గాని, కొత్త రెవిన్యూ డివిజన్ల ఏర్పాటు చేసే ఆలోచన గాని ఉన్నప్పుడు వాటితో కలిపి దీనిని కూడా పరిశీలన చేద్దామని మాత్రమే చెప్పాను, అంతే గాని ఏ రకమైన అస్యూరెన్స్ ఇవ్వలేదని " చెప్పారు. ఎవరైనా ఏదైనా చెప్పితే, సానుభూతితో పరిశీలిస్తాం అంటే, అది అస్యూరెన్స్ కాదు. అలా కాకుండా నేను ఇది చేస్తాను, ఇది మంజూరు చేస్తాను అని కనుక చెప్పితే, that is an assurance. ఆ డిఫరెన్స్ ఉంటుంది. తరువాత రామన్నపేట రోడ్ గురించి వారు చెప్పారు. తప్పకుండా ఆ రోడ్డు త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటాము....

శ్రీ నోముల నర్సింహయ్య : రోడ్డు కాదు, రామన్న పేట, నకిరేకల్ నియోజకవర్గాలను కలిపే మూసినదిపై లింక్ రోడ్డు నిర్మాణం గురించి....

శ్రీ కె.రోశయ్య : లింక్ రోడ్డు గురించి మీరు చెప్పారు. మీరు చెప్పింది రికార్డు అయింది కాబట్టి నేను డిపార్టుమెంట్‌కు పంపించి అటెండ్ అవుతాను.

## గంగిరెద్దుల గూడెంలో బాల్య వివాహాలు

ప్రశ్న నెం. 179(4542)

సర్వశ్రీ శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల)– గౌ.పాఠశాల విద్యా, మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

(అ) రాష్ట్రంలో అక్కడక్కడ సాంఘిక దురాచారంగా బాల్య వివాహాలు ఇంకా కొనసాగుతున్న విషయం వాస్తవమేనా?

(ఆ) రాష్ట్ర రాజధానికి సమీపాన ఉన్న గంగిరెద్దుల గూడెం గ్రామంలో రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల పిల్లలకు వివాహాలు చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

(ఇ) రెండు సంవత్సరాలలోపు వయస్సు ఉన్న ప్రతి బాలికకు వివాహం చేయడం సదరు గ్రామంలో పురాతన ఆచారంగా ఉన్న విషయం వాస్తవమేనా?

(ఈ) అయితే, సదరు గ్రామంలో సామాజిక మార్పును తీసుకురావడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**పాఠశాల విద్యా, మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి):**

(అ) అవునండీ

(ఆ) లేదండీ .

అట్టి సంఘటనలు ఏవీ ప్రభుత్వం దృష్టికి రాలేదు. మెదక్‌లోని మహిళా, శిశు అభివృద్ధి ఏజన్సీ ప్రాజెక్టు డైరక్టర్, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరక్టర్, 2005 సెప్టెంబరులో గంగిరెద్దుల గూడెం గ్రామంలోని గ్రామ పెద్దలు, మహిళలు/యువజన బృందాలు/పాఠశాల ఉపాధ్యాయులతో సవివరమైన దర్యాప్తు నిర్వహించారు. గంగిరెద్దుల గూడెం గ్రామంలో గత మూడు సంవత్సరాల నుండి ఎలాంటి బాల్య వివాహాలు జరగలేదని గ్రామ సర్పంచ్‌తో సహా గ్రామాధికారులు నివేదిక ఇవ్వడమయింది. అయినప్పటికీ, భవిష్యత్తులో ఇటువంటి బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని మీ ద్వారా గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

(ఇ) లేదండీ . ఈ విషయం వాస్తవం కాదు.

(ఈ) ప్రభుత్వేతర సంస్థలు, ఇతర అనుబంధ ప్రభుత్వ శాఖల సహాయ, సమన్వయంతో బాల్య వివాహాలను రూపుమాపటానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. గ్రామానికి ఒక ప్రాథమిక పాఠశాల/మిని అంగన్ వాడి కేంద్రాన్ని మంజూరు చేయడమయింది. శాఖీయ అధికారులు పరిస్థితిని క్షుణ్ణంగా పర్యవేక్షిస్తూ, సమాచారం, విద్య, కమ్యూనికేషను (ఐఇసి) శిబిరాల ద్వారా వారికి అవగాహనను కల్పిస్తున్నారు.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : నమస్కారం సార్, నా దురదృష్టం ఏమిటంటే, నా క్వశ్చన్స్ అన్నీ లాస్ట్‌కే వస్తున్నాయి. ఇప్పుడు కూడా ఈ క్వశ్చన్ పదవది. ఇప్పటికే ఆరు క్వశ్చన్స్ పోయాయి తెలుగుదేశం పార్టీ వల్ల...

మిస్టర్ స్పీకర్ : లాస్ట్ క్వశ్చన్ అయినా మీకు అవకాశం వచ్చిందా కదా !

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి : అధ్యక్షా, నేను మొదటి ప్రశ్నగా, రాష్ట్రంలో అక్కడక్కడ సాంఘిక దురాచారంగా బాల్య వివాహాలు ఇంకా కొనసాగుతున్న విషయం వాస్తవమేనా అంటే వాస్తవమే అని మంత్రిగారు ఒప్పుకున్నారు. బాల్య వివాహాలు ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, ఎకనామికలీ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఉండే ప్రాంతాల్లో ఎక్కువగా జరుగుతున్నాయి. మైనార్టీల్లో అయితే ట్రాఫికింగ్ ఎక్కువగా ఉంది.

ముఖ్యంగా మీ దృష్టికి తీసుకుని వచ్చేదేమిటంటే, తెలంగాణ ప్రాంతంలో నల్గొండ, మెదక్, వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లోను, రాయలసీమలో చిత్తూరు జిల్లాలోను, ఆంధ్రలో విజయనగరం జిల్లాలో ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతున్నాయి. ఈ బాల్య వివాహాలతోపాటు జోగిని వ్యవస్థ కూడా ఉంది. బాల్య వివాహల సందర్భంగా రెండేళ్ల పురిటి బిడ్డలకు పెళ్లిళ్లు చేస్తారు. జోగిని వ్యవస్థలో పదేళ్లు దాటక ముందే ఆడ పిల్లలను దేవుళ్లతో పెళ్లిళ్లు జరిపించి, ఆ తరువాత వ్యభిచార కూపంలోకి దించడం వంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఇక గౌ.మంత్రిగారు రెండవ ప్రశ్నకు సమాధానంగా జవాబు ఇచ్చారు. దానిని ఒకసారి మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. రాష్ట్ర రాజధానికి సమీపంలోనే ఉన్న గంగిరెద్దులగూడెం గ్రామంలో రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గల ఆడపిల్లలకు వివాహాలు చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అని అంటే లేదండీ అన్నారు. నాకు తెలిసి డిపార్టుమెంట్‌తో వాళ్లు రెవ్యూ చేయడం లేదో, లేదా డిపార్టుమెంట్‌కు తెలిసే లోపలే అక్కడ బాల్య వివాహాలు జరుగుతున్నాయో నాకైతే తెలియదు గాని, ఈ గంగిరెద్దులగూడెం అంటే ఎక్కడో లేదు అధ్యక్షా, ఇది మా తోటి శాసనసభ్యురాలు సునీతా లక్ష్మారెడ్డిగారి నియోజకవర్గంలోనే ఉంది. మెదక్ జిల్లా నర్సాపురం నియోజకవర్గంలోని కౌడిపల్లి మండలంలోని సోమక్కపల్లి గ్రామ పంచాయితీలో ఒక hamlet village అది. గత మూడు సంవత్సరాల నుండి ఎటువంటి బాల్య వివాహాలు జరగలేదని మంత్రిగారు

అంటున్నారు. ఈ పేపర్‌ను చూడండి (ఒక దినపత్రికను చూపిస్తూ) అధ్యక్షా, కావాలంటే దీనిని మీకు పంపిస్తాను.

ఉ.10.40

అధ్యక్షా, ఇది నాలుగైదు నెలల క్రిందటి న్యూస్ పేపర్. గౌరవ మంత్రి గారు 3 సంవత్సరాల నుంచి ఇన్సర్మేషను లేదన్నారు. ఎక్కడా ఏమీ జరగడం లేదన్నారు. ఇది సభ దృష్టికి కూడా తెలియడం మంచిదని చదువుతున్నాను.

" పురిట్లోనే పూర్ణమ్మలు. పూర్ణమ్మలు అంటే గురజాడ గారు రాసిన పుత్తడి బొమ్మ పూర్ణమ్మ అనే మంచి పుస్తకం. గర్భంలోనే నిశ్చితార్థాలు, పురిటిలోనే పెళ్లిళ్లు. కులపెద్దల మాటే శిరోధార్యం. కాదంటే ఖతం. రాజధానికి 60 కిలోమీటర్ల దూరంలో సాగుతున్న తంతు. "

సార్, రాజధాని నగరానికి 60 కిలోమీటర్ల దూరంలో గంగిరెద్దుగూడెంలో పూర్ణమ్మల గురించి తెలియదు. నాటికీ, నేటికీ కనిపిస్తున్న అలనాటి పరిస్థితి. ముదుసలి కిచ్చి పెళ్లి చేస్తే, నేటి పూర్ణమ్మ, అంటే గంగిరెద్దుగూడెంలో పురిటిలో ఏడాది, రెండేళ్ల బాలుడితో తాళిబొట్టు కట్టిస్తున్నారు. పెరిగి పెద్దయ్యేదాకా తమ భర్తలు బ్రతికి ఉంటే వాళ్లు సుమంగళులే. లేదా జీవితాంతం విధవలే. అలా భార్యా భర్తలు కాకుండా గ్రామంలో ఒంటరిగా మిగిలిన బాలలు.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ అడగండి. పంపించండి.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి : సభకు తెలియడం మంచిది సార్. ప్రభుత్వం ఒప్పుకుంటే నేను చదివేవాడిని కాను. ప్రభుత్వం ఒప్పుకోలేదు కాబట్టి మీ దృష్టికి తెస్తున్నాను. అండర్‌లైన్ చేసుకున్న కొద్ది లైన్లనే చదువుతాను.

ఆ గ్రామంలో 6 తరాలుగా సాగుతున్న సంప్రదాయం. వారించేవాళ్లు లేరు. కూడదని చెప్పే నాథుడు లేడు. పెళ్లి తంతు విచిత్రంగా ఉంటుంది. గ్రామంలో మహిళలు ఎవరైనా గర్భం ధరిస్తే చాలు, ఆడపిల్ల పుడితే ఫలానా వారి అబ్బాయికి ఇచ్చి పెళ్లి చెయ్యాలని ఒప్పందం కుదుర్చుకుంటారు. అమ్మాయి పుడితే ఉయ్యాలలో ఉండగానే చిన్నకుర్రాడి చేత తాళి కట్టిస్తారు. అంతే వారు దంపతులు అయిపోతారు. భార్యాభర్తలు కాకుండా ఉండే బాలలు ఆ గ్రామంలో ఉండరు. ఈ న్యూస్ పేపరు తమరికి పంపుతున్నాను ( గౌ. సభాపతికి పంపించారు)

అలాగే Child Marriages Act 1929 లో వచ్చింది. దాదాపు 77 సంవత్సరాల కిందట ఈ యాక్టు వచ్చింది. మన ఇండియన్ గవర్నమెంటు చేసింది కాదు, ఎప్పుడో బ్రిటిష్ వారు 77 సంవత్సరాల క్రితం Prevention Of Child Marriages చేశారు. యాక్టు చదివితే ఒక విచిత్రం ఉంది. ఇటీవల Prevention of Child Marriages Act లో Child Marraiges are not illegal or not invalid అన్నారు. ఇదేమిటి? ఛైల్డ్ మేరేజెస్ ఇల్లీగల్ కాదట, వాలిడ్ కూడ కాదట. పెళ్లి చేసుకున్న తర్వాత అది పెళ్లి కాదని చెప్పలేరు. ఇల్లీగల్ కాదు. మరి యాక్షను ఎట్లా తీసుకుంటారు? అందుకోసం నేను తమ దృష్టికి తెస్తున్నాను, 77 సంవత్సరాల క్రిందట అలనాడు బ్రిటిష్ వాళ్లు చేసిన యాక్టు. ఆనాడు సమాజంలో ఏం ఉందో తెలియదు. మా తల్లి కూడా అప్పటికి పుట్టి ఉండదు. ఈ నాటి పరిస్థితులకు అనుగుణంగా మనం ఈ ప్రభుత్వం ఈ దురాచారాలకు వ్యతిరేకంగా రూల్సుని ఫ్రేం చేయాలి. గుజరాత్‌లో రూల్సు ఫ్రేం చేశారు. హర్యానాలోను, రాజస్థాన్‌లోను చేశారు. నేను అంటున్నాను, మీ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను. ఎన్.హెచ్.ఆర్.సి. (నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్) వారి సర్వే ప్రకారం మన భారతదేశంలో లక్షమంది ఉంటే, కేవలం మన రాష్ట్రంలోనే 20 వేల నుంచి 25 వేల వరకూ ఉన్నారు ఒక్క ఏడాదిలోనే. మనం రూల్సు తీసుకురాలేమా? చెప్పండి.

రూల్సు ఫ్రేం చేయలేమా? మేధావులు ఎవరూ లేరా? నేను అంటున్నాను, ఈ పరిస్థితులకు అనుగుణంగా దీనికి సంబంధించిన శాఖలు అంటే, హెల్త్ కావచ్చు, పోలీసు కావచ్చు, వెల్ఫేర్ కావచ్చు. వీటిని అన్నింటినీ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు సమన్వయపరచి చక్కగా ఇంటిగ్రేటెడ్‌గా ఒక ప్లాను రూపొందించి, దానిని చక్కగా అమలు చేసి, ఈ దురాచారాన్ని రూపుమాపాలని తమ ద్వారా మనవి చేస్తున్నాను. అట్లాగే, నేను అడిగిన అన్నిటికీ సమాధానం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, గౌరవ సభ్యులు, రాజధానికి సమీపంలో ఉన్న గంగిరెద్దు గూడెం గ్రామంలో 2 సంవత్సరాల లోపు పిల్లలకు పెళ్లిళ్లు చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అని అడిగేరు. దానికి సమాధానం లేదు అని, అట్టి సంఘటనలు ప్రభుత్వ దృష్టికి రాలేదని, న్యూస్‌పేపరులో వచ్చిన దాని ఆధారంగా అధికారులను పంపించి, ఎంక్వయిరీ చేయించి, తీసుకున్న చర్యల గురించి చెప్పడం జరిగింది. తర్వాత, పురిటిలో పూర్ణమ్మ శీర్షిక 19-9-05 నాడు వచ్చేక అధికారులు గంగిరెద్దు గూడెం వెళ్లి విచారణ చేయడం జరిగింది. అప్పటి కంటే ముందుగానే ఆ గ్రామంలో బాల్య వివాహాలు జరగడంలేదని గ్రామ సర్పంచి, ఇతర పెద్దలు రాత పూర్వకంగా ఇవ్వడం జరిగింది. వారు రాసిన స్టేట్‌మెంట్ మీకు పంపిస్తున్నాను. అంతేకాకుండా, రాష్ట్రంలో 2 జిల్లాలలో ఇటువంటి సంఘటనలు జరిగినట్లు ప్రభుత్వ దృష్టికి రావడం జరిగింది. హైదరాబాదులో తరుణి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ డాక్టర్ మమతా రఘువీర్ 2005 ఫిబ్రవరి, మార్చి నెలల్లో వరంగల్ జిల్లాలో 10 మండలాల్లో 63 బాల్య వివాహాలు జరిగేయని జాతీయ మానవ హక్కుల కమిషన్ దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ వారు స్పందించి, వరంగల్ జిల్లా కలెక్టర్‌ను నివేదిక పంపించమని ఆదేశించింది. ఆ నివేదిక మీద కలెక్టరు వెంటనే స్పందిస్తూ తగిన చర్యలు చేపట్టడం జరిగింది. చిత్తూరులో కాళహస్తి లో 2 దేవాలయాలలో 2-5-05న 100 నుండి 150 వివాహాలు జరిగేయని డాక్యుమెంటేషన్ అడ్వకేట్స్ ఫోరం సుప్రీంకోర్టుకు మౌఖికంగా ఫిర్యాదు చేయడం జరిగింది. చిత్తూరు జిల్లా కలెక్టరు పోలీసు సూపరింటెండెంట్ విచారణ జరిపి సవివరంగా నివేదిక పంపించడం జరిగింది. వారు విచారించి 100 నుంచి 150 వివాహాలు అన్నీ బాల్య వివాహాలు కావని, కొన్ని మాత్రమే బాల్య వివాహాలని వారు తెలియజేయడం జరిగింది.

అధ్యక్షా, చట్టాన్ని గురించి చెప్పారు. ఈ బాల్య వివాహాలను అరికట్టడానికి 1929లో బ్రిటిషు వారు ఒక చట్టాన్ని చేయడం జరిగింది. కొన్ని రాష్ట్రాలు ఈ చట్టాన్ని అనుసరిస్తున్నాయి. మన రాష్ట్రంలో మాత్రం ఈ చట్టం ప్రకారం నియమావళి ఇంకా రూపొందించలేదు. రాష్ట్రంలో 2002లో నిర్బంధ వివాహ రిజిస్ట్రేషన్ చట్టాన్ని రూపొందించడం జరిగింది. 2003లో ఆ చట్టం కింద నియమావళిని రూపొందించడం జరిగింది. దాని ప్రకారం త్వరలో మ్యారేజ్ ఆఫీసర్సును నియమించబోతున్నాం. రాష్ట్రంలో ప్రతి వివాహాన్ని రిజిస్టరు చేయడం వల్ల వధూవరుల వివాహం నమోదు చేయడం జరుగుతుంది. దీని వల్ల బాల్య వివాహాలు అరికట్టే ప్రయత్నం చేస్తున్నాం. 30-5-2001న రాష్ట్రప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ జారీ చేసిన జీవోఎంఎస్ 184 ప్రకారం ఇప్పటికే గ్రామ పంచాయతీ స్థాయిలో ఎక్జిక్యూటివ్ ఆఫీసర్సు, విలేజ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్సు వివాహాల రిజిస్టరును విధిగా నిర్వహించవలసిందిగా ఆదేశించడం జరిగింది.

గౌరవ సభ్యులు చల్లా రామకృష్ణా రెడ్డి గారు సూచించినవి తప్పకుండా పరిశీలిస్తాము. ఇతర శాఖల వారితో సంప్రదించి, వారి సమన్వయంతో బాల్య వివాహాలను అరికట్టడానికి తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి : సార్, సముద్రం అంత ఆన్సర్ ఇచ్చారు గౌరవ మంత్రి గారు. ఏ అలలో నా సమాధానం ఉందో నాకు తెలియదు. ఒక చరిత్ర మినిస్టరు చెబితే బాగుంటుంది. ఒక దురాచారం గురించి మహిళా మంత్రి గారు చెబుతున్నారు, వారి మీద నాకు అభిమానం ఉంది. ఇట్లా సమాధానం ఇస్తున్నారు. లేదన్నారు. మీకిచ్చిన పేపరులో కేవలం ఒక న్యూస్ రాశారు. ఫొటోలు ఉన్నాయి. ఆ ఫొటోలు గల పిల్లలు ఊళ్లల్లో ఉన్నారు, వెరిఫై చేయండి.

ఉ 10 .50

ఫోటోలు ఉన్నాయి. గత రెండు మూడు సంవత్సరాల నుండి తీసినవి ఉన్నాయి. దానికి ఈ ఫోటోలలో ఉన్న పిల్లలు ఆ గ్రామాలలో ఉన్నారా లేదా అంటే లేకపోతే నాది తప్పు అవుతుంది. దానికి చెప్పండి.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి: అధ్యక్షా, లేదని చెప్పడంలేదు. జరుగుతున్నది. నివారణ చేయడానికి అందరితో కలిసి పనిచేస్తాము. ప్రభుత్వ జివోల ద్వారా, చట్టం ద్వారా నివారించలేము. అందరి సహాయ సహకారలతో ఇటువంటి కార్యక్రమాలు నివారించడానికి ప్రయత్నం చేస్తామని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

### ప్రకాశం జిల్లాలో భూమిలేని పేదలకు భూమి కొనుగోలు పథకాన్ని సరిగా అమలు చేయకపోవుట

స్వల్పవ్యవధి ప్రశ్న నెం.179-ఎ(5327-పి)

సర్వశ్రీ డి సాంబయ్య (సంతనూతలపాడు), ఎం. మహీధర రెడ్డి (కందుకూరు), కె.పి. కొండారెడ్డి (మార్కాపురం) - గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా:

అ) ప్రకాశం జిల్లాలో భూమిలేని నిరుపేద ఎస్.సిలు, ఎస్. టిలకు (బిపిఎల్) ప్రయోజనం కల్పించడానికి ఉద్దేశించిన భూమి కొనుగోలు పథకాన్ని సరిగా అమలుచేయడం లేదా?

ఆ) సదరు పథకం క్రింద 2005-06 ఈ ఆర్థిక సంవత్సరంలో రు 60 లక్షలను ఇప్పటివరకు ఖర్చుచేయని విషయం వాస్తవమేనా?

ఇ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి(శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్):**

అ) లేదండీ.

ఆ) లేదండీ

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. సాంబయ్య: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు నా ప్రశ్నకు ఇచ్చిన సమాధానం సత్యదూరంగా ఉంది. ఆ ప్రశ్న ఏమిటంటే, ప్రకాశం జిల్లాలో భూమిలేని నిరుపేద ఎస్సి, ఎస్టి లకు ప్రయోజనం కలిగించడానికి ఉద్దేశించిన భూమి కొనుగోలు పథకాన్ని సరిగా అమలుచేస్తున్నారా లేదా? రెండవది సదరు పథకం క్రింద 2005-06 ఆర్థిక సంవత్సరంలో రు 60 లక్షలు ఇప్పటిరకు ఇంకా మిగిలి ఉన్న విషయం వాస్తవం కాదా? ఇందుకు గల కారణాలు ఏమిటి? ప్రకాశం జిల్లాలో ఎస్సిలకు భూమి కొనుగోలు పథకం క్రింద రు 2 కోట్ల 40 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. ఒక్కొక్క ఎకరానికి రు 60 వేలు చొప్పున 400 ఎకరాలు కొని 400 మంది లబ్ధిదారులకు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్దేశ్యం. అయితే ఇప్పటివరకు ప్రభుత్వం 70 ఎకరాలు మాత్రమే కొనడం జరిగింది. రు 28,99,000 లు ఖర్చుచేసింది. ఇంకా రు .2,11,00,000 లు మిగిలివున్న మాట వాస్తవమా కాదా, మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

ఇప్పటికే మార్చి నెల వచ్చింది. ఈ నెలాఖరుకు ఈ డబ్బు ఖర్చుపెట్టాలి. ఇంకా 300 ఎకరాలు కొనాలి. ఎందుకు కొనలేదు? కారణం ఏమిటి? ఈ డబ్బు ఎందుకు మిగిల్చారు. ఇది ఎస్సి కార్పొరేషన్ అధికారుల

అలసత్వమా లేక నిర్లక్ష్యమా ? మంత్రిగారు చెప్పాలి . వారు చెప్పిన సమాధానం చాలా బాధ్యతారాహిత్యంగా ఉంది . రు 2,11,00,000 మిగిలి ఉంటే ప్రభుత్వం 330 ఎకరాలు కొని ఇవ్వాలా లేదా వారు చెప్పాలి .

శ్రీ డి . ఎస్ . రెడ్యానాయక్ : అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో 2005-06 లో 400 ఎకరాలు చేకూర్చడం జరిగింది . 400 ఎకరాల భూమి ఖరీదుచేసి ఆ జిల్లాలో వివిధ మండలాల్లో ఉన్న ఎస్‌సిలు ఎవరైతే ఇంతకుముందు భూమి లేకుండా ఉన్నారో, అటువంటి రైతులకు 18 నుండి 60 సంవత్సరాల లోపల వున్న మహిళా లబ్ధిదారులను సెలక్ట్ చేసి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న మాట వాస్తవం . గౌరవసభ్యులు చెప్పినట్లు ఇప్పటివరకు ప్రకాశం జిల్లాలో 2005-06 లో 70 ఎకరాల 46 సెంట్లు రు 28,74,000 తో కొనుగోలు చేసి ఇవ్వడం జరిగింది . ఇంకా 75 ఎకరాలకు ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వాల్సి ఉంది . లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది . మిగతా ప్రాసెస్ అయింది . జిల్లా కలెక్టరు మంజూరు చేయాలి . ఇంకా 331 ఎకరాల భూమికొనుగోలు వివిధ దశలలో ఉంది . 360 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది . ల్యాండ్ పర్చేజింగ్ స్కీం కాబట్టి ప్రాసెస్ కొంత ఆలస్యం జరిగింది . ఈ డబ్బు ల్యాప్స్ అయ్యే ఎమౌంట్ కాదు . మళ్లీ శాంక్షన్ చేయాల్సిన అవసరం లేదు . మామూలుగా ప్రతి సంవత్సరం జనవరి, ఫిబ్రవరి, మార్చి లలో ఎక్కువగా ప్రాసెస్ జరుగుతుంది . గ్రామాలలో లబ్ధిదారులను ఎంపిక చేసిన తరువాత భూమి అమ్మే రైతు కాన్‌సెప్ట్ తీసుకుని ప్రాసెస్ జరపాల్సిన అవసరం ఉంది . ఈ ఎంపికలో ఎంఆర్‌వో, ఇడి, ఎస్‌సి కార్పొరేషన్ అధికారులు వెళ్లి భుమి చూచి లబ్ధిదారులకు వ్యవసాయ యోగ్యంగా ఉందా లేదా, దానిపై ఏమన్నా ఆరోపణలు వచ్చి వున్నాయా, లిటిగేషన్‌లో ఉందా, భూమి క్లియర్‌గా ఉందా లేదా అని పరిశీలించడానికి సమయం పడుతుంది . ఆ తరువాత జాయింట్ కలక్టరు అధ్యక్షతన కమిటీ ఆ భూమిని పరిశీలించి ఆవార్డు పాస్ చేసి నిధులు ఇవ్వడానికి కొంత సమయం పడుతుంది, భూమి తీసుకుని, డబ్బు చెల్లించి, లబ్ధిదారులకు హ్యాడెడ్ ఓవర్ చేసిన తరువాత వ్యవసాయ యోగ్యంగా ఉండాలి, ముందు ముందు ఎటువంటి లిటిగ్‌షన్లు లేకుండా చూడడానికి సమయం పడుతుంది . డబ్బులు మాత్రం ల్యాప్స్ అయ్యేది కాదు . టార్గెట్ ప్రకారం తప్పకుండా కొనుగోలు చేసి ఇస్తాము .

శ్రీ డి. సాంబయ్య : అధ్యక్షా, 330 మంది లబ్ధిదారులకు అనేక విషయాలలో ప్రాసెస్ జరుగుతుందని మంత్రిగారు చెప్పారు . ఏ ఏ గ్రామాలలో ఎన్నిక చేశారు ? దాని ప్రోగ్రస్ ఏమిటి ? మంత్రిగారు చెప్పాలి . ఎందుకంటే ఎస్‌సి కార్పొరేషన్ ఎకరం రేటు రు . 60 వేలుగా నిర్ణయించారు . అక్కడ గుళ్లకమ్మ, వెలిగొండ ప్రాజెక్టులు రావడం వలన భూముల ధరలు విపరీతంగా పెరిగాయి . ఎకరా ఒక్కొంటికి సుమారు 2, 3 4 లక్షల వరకు రేటు ఉంది . కానీ ప్రభుత్వం నిర్ణయించిన ధర కేవల ం రు . 60 వేలు మాత్ర మే ఉంది . మంత్రిగారు 40 మందికి కొన్నాము, ఇంకా 330 మందికి ఇంకా కొనుగోలు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాము, ప్రాసెస్‌లో ఉందని చెబుతున్నారు . ఏ ఏ గ్రామాలలో ఉందో వివరంగా చెప్పాలి .

శ్రీ ఎం . మహీధర రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు ల్యాప్స్ అయ్యే ఫండ్ కాదు, క్యారీ ఓవర్ అవుతుందని చెబుతున్నారు . మురిగిపోయేది కాదు, ముడి కట్టుకునే నిధులు అంటున్నారు . ఒక విషయం తమరిద్వారా అడుగుతున్నాను . ఈ భూముల కొనుగోలు పథకం అనేక జిల్లాల్లో ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో గౌరవసభ్యులు సాంబయ్యగారు చెప్పినట్లు ప్రాజెక్టులు వస్తున్న తరుణంలో భూముల రేట్లు చాలా పెరిగాయి . ఇప్పుడు శాస్త్రీయంగా నిర్ణయించిన రేటు ప్రకారం ఎస్‌సి లకు భూములు కొనడానికి సాధ్యపడడంలేదనే విషయం వాస్తవమా కాదా ? అధికారులు చేస్తున్న జాప్యం కానీ, ప్రొసీజర్‌లో మంత్రిగారు చెప్పింది గానీ గత 25, 30 సంవత్సరాల నుండి ఇదే ప్రొసీజర్ నడుస్తున్నది . మార్చి నెలలో హడావుడిగా ప్రారంభించి భూములు చూడకుండా నిరుపయోగంగా ఉన్న భూములు పేద హరిజన మహిళలకు కాకుండా, రైతులకు ఎక్కువ ప్రయోజనం చేకూర్చే విధంగా కట్టబెడుతున్న విషయం వాస్తవమా కాదా ?

కొల్లేటివారి పాలెం, కందుకూరు మండలాల్లో గత మూడు సంవత్సరాలుగా జరిగిన ఈ పథకంలో కనీసం ఉప్పునీరు కూడా పడని భూములు ఈ ప్రాజెక్టు ద్వారా కొనుగోలు చేసిన విషయం వాస్తవమా కాదా ? దీనిపై ఎటువంటి చర్య తీసుకుంటున్నారు ?

శ్రీ డి .ఎస్ . రెడ్యానాయక్ ః అధ్యక్షా, గౌరవసభ్యులు సాంబయ్యగారు, మహీధర రెడ్డిగారు అడిగిన విషయం ప్రకాశం జిల్లాలో ఎంతోమంది లబ్ధిదారులు ఎకరం చొప్పన తీసుకుంటున్నారు అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే ఒక లబ్ధిదారునికి రు 40 వేల విలువ కలిగిన భూమి పంచాలనే నిబంధన ఉంది . ఇందులో రు 40 వేల విలుద దృష్టిలో పెట్టుకుని ఒకచోట 2 ఎకరాలు రావడానికి అవకాశం ఉంది . మరొకచోట తరిభూమి ఉంటే ఒక ఎకరం రావడానికి అవకాశం ఉంది . కోస్తా జిల్లాల్లో అయితే అరఎకరం రావడానికి అవకాశం ఉంది . ఒక యూనిట్‌కు, ఒక వ్యక్తికి రు . 40 వేలు ఇవ్వాలనే నిబంధన ఉంది .

ఉ.11.00

మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక సంవత్సరం క్రితం గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చినప్పుడు ఈ భూమి ఒక యూనిట్ ధర రు.60,000కి పెంచడం జరిగింది. ఎకరం రు.60,000 కాదు. దయచేసి సభ్యులు అర్థం చేసుకోవాలి. ఒక లాభోక్తునికి రు.60,000 విలువగల భూమి ఇప్పించాలని నిబంధన ఉంది. అందులో రు.10,000 సబ్సిడి, రు.12,000 మార్జిన్ మని, రు.38,000 ఎన్.ఎస్.ఎఫ్.డి., రుణం. మొత్తం రు.60,000 భూమి ఇప్పించాలి. ఒక్కో జిల్లాలో ధరనుబట్టి అంటే, కడప వంటి మెట్ట ప్రాంతాల్లో దాదాపు రు.30,000 ఒక ఎకరంం లభిస్తుంది, అటువంటి చోట్ల రెండు ఎకరాలు దొరుకుతుంది. ఇంతకుముందు గౌరవసభ్యులు చెప్పినట్లుగా కోస్తా జిల్లాల్లో ఒక్కో ఎకరం, రెండు, మూడు లక్షలకు ఉంటుంది. అటువంటి చోట అర ఎకరం ఇప్పించడానికి అవకాశం ఉంటుంది. డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రు.46,000 కోట్లతో ఈ రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు చేపట్టాలని, ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ ప్రాజక్టులు కట్టాలి, వంకలు, వాగులు ఉన్న చోట చెరువులు కట్టాలనీ, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు కట్టాలని నిర్ణయించుకున్న తరువాత రాష్ట్రం అంతా భూముల ధర పెరిగిన మాట వాస్తవం. ఇందాక మహీందర్ రెడ్డిగారు చెప్పారు. దానికి, దీనికి ధరలు పెరిగాయి కాబట్టి ఎక్కువ రేటు పెట్టి కొనడానికి మా వద్ద అనుమతి లేదు. రు.60,000కి అనుమతి గల భూమి ఇప్పిస్తాము. ప్రకాశం జిల్లాలో ఈ సంవత్సరానికిగాను వివరాలు నావద్ద ఉన్నాయి. పొల్లుపల్లి గ్రామం, అర్ధవీడు మండలంలో 68.67 ఎకరాలు 52 మంది లాభోక్తులకు సర్వే నెంః173,174,573,615 ద్వారా ఈ ప్రాసెస్ ఆర్.డి.వో వద్ద పెండింగ్‌లో ఉంది. మెదక్‌లోని కందుకూరులో అర్ధవీడు మండలంలో 19 ఎకరాలలో 19మంది లాభోక్తులకు సర్వే నెంః 470 ద్వారా ఆర్.డి.వో వద్ద పెండింగ్‌లో ఉంది. మన్నెంవారిపాలెం, చిన్న గంగారం 37.61 ఎకరాలు 87 మంది లాభోక్తులకు సర్వే నెంః75,76,77,108 ఆర్.డి.వో., వద్ద పెండింగ్‌లో ఉంది. వై.చెర్లపల్లి గ్రామంలో డోర్నాల మండలంలో 9.54 ఎకరాలను 9 మంది లాభోక్తులకు సర్వే నెంః38/4, 68/2, 92/1,2 ఆర్.డి.వో వద్ద పెండింగ్‌లో ఉంది. వై.చెర్లపల్లి, డోర్నాల మండలంలో 23.15 ఎకరాలు 23 మంది లాభోక్తులకు సర్వే నెంః214,215,225,196 ఆర్.డి.వో.,వద్ద పెండింగ్‌లో ఉంది. బిరుదుల నాప, మార్కాపురం ఈ విధంగా 17 మండలాల్లో మొత్తం 331 ఎకరాల భూమి వివిధ దశలలో ప్రాసెస్‌లో ఉంది. ఇదంతా కొనుగోలు చేసి ఆర్.డి.వో, జాయింట్ కెలెక్టర్ల లెవెల్‌లో ఉన్నాయి. ఇవన్నీ ప్రాసెస్ చేసి తప్పకుండా అందచేస్తాము.

మిస్టర్ స్పీకర్ః సభ్యులకు సమాచారాన్ని ఫార్‌వర్డ్ చేస్తారు.

## హిమాయత్‌సగర్ నియోజకవర్గంలో కొత్త సబ్ స్టేషన్ల ఏర్పాటు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.179-బి(5327-డబ్ల్యు)

Sri G. Kishan Reddy - Will the Minister for Information and Publications & Energy and Coal be pleased to stated:

a) whether there are any proposals to establish additional new Sub-stations in order to solve low voltage problems in the State, if so, the details thereon;
b) the stage at which the proposals to establish new Sub Stations at Fever Hospital in the area of Himayatnagar Assembly Constituency and Gandhi Medical College in Basheerbagh stand at present; and
c) the time by which these Sub-Stations will be established?

**MINISTER FOR INFORMATION AND PUBLIC RELATIONS ( MOHD. SHABIR ALI):**

a) Yes Sir. It is programmed for erection of 280 Nos. of new 33/11 KV Sub-stations in the State during the year 2005-2006, out of 140 Nos. 33/11 KV Sub-stations have been commissioned upto February 2006. In addition to the above, there is a proposal for erection of 549 Nos. new 33/11 KV SS during next two years, ie., 2006-2007 & 2007-2008.
b) Government have issued orders to hand over the sites at Fever Hospital and Gandhi Medical College to APCPDCL for erection of new 33/11 KV Sub-stations and handing over of the sites, is under process.
c) Erection of new 33/11 KV Sub-stations at Fever Hospital and Gandhi Medical College in Hyderabad city will be taken up on handing over of the sites by Medical and Health Department and the erection of the Sub-stations will be completed within three months from the date of handing over of the sites.

శ్రీ జి. కిషన్ రెడ్డిః కావలసిన సబ్ స్టేషన్ లేని కారణంగా, ఈనాడు నాణ్యత అయిన విద్యుత్ అందడం లేదు. రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో ఉన్న లో వోల్టేజ్ సమస్యని అధిగమించడానికి సబ్ స్టేషన్ ఏర్పాటు అత్యంత ముఖ్యమైన విషయం. అవసరమైన విషయం. ఇప్పుడు వేసవి తాపం పెరుగుతున్న రీత్యా ఈ లో వోల్టేజ్ సమస్య ఇటు రైతాంగాన్ని, పట్టణ ప్రజానీకాన్ని పట్టి పీడిస్తోంది. ఈనాడు లో వోల్టేజ్ కారణంగా గ్రామీణ ప్రాంతాలలో ట్రాన్‌ఫార్మర్స్, సబ్ స్టేషన్స్ తక్కువ కారణంగా పెద్ద ఎత్తున వ్యవసాయదారులకు సంబంధించిన పంపుసెట్లు, ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోతున్నాయి. రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయిన తరువాత రైతులు స్వయంగా, ఆ ట్రాన్స్‌ఫార్మర్‌ని రిపేరింగ్ సెంటర్స్‌కి ట్రాన్స్‌పోర్ట్ చేసుకోవడం, అధికారులకు లంచం ఇవ్వడం ఈ విధంగా రైతాంగం లో వోల్టేజ్ కారణంగా ఇబ్బందులకు గురవుతున్నారు. 24 గంటలలోపు రిపేరు చేయాలని ప్రభుత్వ రూల్ ఉందో, ఆ నియమాన్ని ఎక్కడా పాటించడం లే దు. ఐదు, ఆరు, పది రోజులు అవుతున్న సంఘటనలూ ఉన్నాయి. రిపేరయిన ట్రాన్స్‌ఫార్మర్స్ పెడుతున్నారు, అవి లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించడం లేదు. 33 కె.వి. గురించి మంత్రిగారు చెప్పారు. జిల్లాలవారీగా ఇప్పటికే 33 కె.వి సబ్‌స్టేషన్‌కానీ, 133 కె.వికానీ, 220 కె.వికానీ, 440 కె.వీ.,కానీ అసలు ఎన్ని సబ్ స్టేషన్స్ పని చేస్తున్నాయి? ప్రదానంగా వెనకబడిన జిల్లాలో లో వోల్టేజ్‌తో ఇబ్బంది పడుతున్న జిల్లాల్లో వ్యవసాయ పంపుసెట్టు అధికంగా వాడుతున్న జిల్లాల్లో ఈ సబ్ స్టేషన్లు 133 కెవి, 220 కెవి తక్కువ ఉన్న విషయం వాస్తవమా? దానికి సంబంధించిన వివరాలు ఏమైనా ఇస్తారా? కొన్ని జిల్లాల్లో అధికారులు 220 కెవి, 130 కెవి సబ్‌స్టేషన్స్ పెట్టడంలో వివక్షత చూపుతున్నారు. ఇది వాస్తవమా? ఈ రోజు అనేక గ్రామాలలో, గ్రామ పంచాయితీల్లో స్ట్రీట్ లైట్స్ కోసం సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టారు. అవి పని చేయడం లేదు. వాస్తవమా? కొత్త సబ్ స్టేషన్స్ ప్రభుత్వం ఏమైనా గుర్తించిందా? ఈ విషయంలో నా నియోజక వర్గంలో మూడు సబ్ స్టేషన్స్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. గతంలో రోషయ్యగారు విద్యుచ్ఛక్తి మంత్రిగా ఉన్నప్పుడు తమ ద్వారా జవాబు రావడం జరిగింది. ఒకటిన్నర సంవత్సరం అయింది. ఇంకా రెండు సబ్ స్టేషన్స్ ల్యాండ్ అక్వైర్‌మెంట్ విషయంలో ఉన్నాయి. ఇదే అసెంబ్లీలో ఒకటిన్నర సంవత్సరాల క్రిందట సమాధానం ఇచ్చినా ల్యాండ్ అక్వైర్‌మెంట్ దగ్గరే ప్రభుత్వం ఉంది. ఆ సబ్ స్టేషన్ ఏర్పాటు విషయంలో ఎప్పటిలోగా పూర్తి చేస్తారు. ఈ సబ్ స్టేషన్ లేని కారణంగా లో వోల్టేజ్ ఉంది, మేము ఏమీ చేయలేమని అధికారులు చెబుతున్నారు. సబ్ స్టేషన్ కోసం ల్యాండ్ దొరకడం లేదన్నారు. అంబర్‌పేట, తులసీరాంనగర్ కాలనీ, కాచిగూడ, బాపూనగర్, చప్పల్ బజార్, హిమాయత్ నగర్‌లలో ట్యూబ్ లైట్స్ పని

చేయడం లేదు. అనేక అపార్ట్‌మెంట్స్‌లో సాయంత్రం లిఫ్ట్ పని చేయడం లేదు. ఈ సబ్ స్టేషన్స్ ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఈ 220 కె.వి., 130 కె.వి., సబ్ స్టేషన్స్‌కి సంబంధించి బ్యాక్‌వర్డ్ డిస్ట్రిక్ట్‌లో ఆ రిక్వైర్‌మెంట్‌ని ఎప్పటిలోగా చేస్తారు?
ఉ. 11.10

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ :- అధ్యక్షా, రాష్ట్రంలో 33/11 కె.వి. సబ్ స్టేషన్స్ 2614 ఉన్నాయి. 2003-04 వ సంవత్సరంలో 2329 ఉండేవి. 2004-05వ సంవత్సరంలో 144 కొత్తగా పెట్టాము. 2006 సంవత్సరం మార్చి వరకు 282 మంజూరు చేశాము. అందు 142 పూర్తి అయ్యాయి. మార్చి చివరకు 140 పూర్తి చేస్తామని తెలియజేస్తున్నాను. రాష్ట్ర మొత్తం మీద ఎన్ని మంజూరు చేశారని అడిగారు. ఆ సమాచారం నా దగ్గర ఉంది. 33/11కె.వి. సబ్ స్టేషన్స్ నల్గొండలో 168 ఉన్నాయి. వీటికి మూడు యాడ్ అవుతాయి. వీటితో కలిపి మార్చ్ మాసాని కల్లా 171 సబ్ స్టేషన్స్ అవుతాయి. మహబూబ్‌నగర్ లో 159, మెదక్‌లో 173 జిల్లా వైజ్‌గా చెప్పలంటే చెపుతాను. శ్రీకాకుళం 44, విజయనగరం 43, విశాఖపట్టణం 80 ....

మిస్టర్ స్పీకర్ :- వారికి పంపించండి.

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ :- హైలెవల్ సబ్ స్టేషన్స్ జిల్లా, రీజనల్ వైజ్‌గా చెపుతాను. కోస్తా 106, రాయలసీమ 64, తెలంగాణా154 సబ్ స్టేషన్స్ ఉన్నాయి. రాబోయే రోజుల్లో కొత్తగా మూడు 400 కె.వి. సబ్ స్టేషన్స్‌ని నిజామాబాద్ జిల్లాలోని డిచ్‌పల్లిలో, మెదక్‌జిల్లా లోని గజ్వేల్‌లో , గుంటూరులోని నర్సరావు పేటల్లో ప్రారంభోత్సవం చేశాము. హైదరాబాద్‌లో 220 కె.వి. సబ్ స్టేషన్స్‌ని ఎర్రగడ్డ చిలకలగుడలోనూ ఏర్పాటు చేస్తున్నాము. అలాగే 132 కె.వి.సబ్ స్టేషన్స్‌ని పాటిగడ్డ, బల్కంపేట్, ఉస్మానియా యూనివర్శిటీ, మూసారంబాగ్, మైలారం ట్యాంక్‌లకు ఇవ్వడం జరిగింది. 2005-06లో ఇప్పటికే హైదరాబాద్ సిటీలో 71 సబ్ స్టేషన్స్ ఉండగా, 2005-06వ సంవత్సరంలో పది పూర్తి చేయాలని అనుకొన్నాము. అందు 5 పూర్తి అయ్యాయి. లుంబిని పార్క్, గోషామహల్, కందికల్ గేట్, అడ్డగుట్ట, కొత్తకోటవి పూర్తి అయ్యాయి. మిగిలినటువంటి, అత్తాపూర్, బొల్లారం, సుభాష్‌నగర్, శాంతి థియేటర్, బన్సీలాల్‌పేటవి మార్చి చివరికి పూర్తి అవుతాయి. వీటికి ల్యాండ్ ప్రాబ్లం ఉండేది, కానీ ఈ జిఓ రావడంతో చాలా వరకు క్లియర్ అయ్యాయి. మలక్‌పేట్ రేస్ కోర్సు, గుడిమల్కాపూర్, యాకత్‌పురా, ఫీవర్ హాస్పటల్, గాంధీ హాస్పటల్, గాంధీ మెడికల్ కాలేజీలు ఉన్నాయి. గాంధీ హాస్పటల్, ఫీవర్‌హాస్పటల్ కిషన్‌రెడ్డి గారి నియోజకవర్గంలో వస్తాయి. మొన్ననే ల్యాండ్ హ్యాండోవర్ చేసుకొన్నారు. మూడు, నాలుగు మాసాల్లో పూర్తి అవుతాయి. 15 సబ్ స్టేషన్స్ హైదరాబాద్ సిటీకి వస్తాయని తెలియజేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI : Hon'ble Minister has given details of the entire State. But he has forgotten to give details about the Old City. Sir, the Old City again has been neglected. In the answer which has been given by him, he has mentioned only 'Yakutpura'. 280 new 33/11 KV Sub Stations are being given in the State during the year 2005 - 2006. I would like to know as to how many are being given to the Old City. Also Sir, in the answer, the Hon'ble Minister has said that in addition to the above, there is a proposal for erection of 549 Nos. new 33/11 KVSS during next two years, i.e. 2006-2007 & 2007-2008. How many are going to be given to the Old City ? Speaker Sir, Old City is facing lot of problems and I would like to say that Old City is being neglected in every aspect. In the answer, only one name, Yakutpura is mentioned. There is a low voltage problem. The number of transformers has to be increased. Hardware has to be given. There are regular power cuts being imposed in the city. Annual examinations are going on. So, I would like to know as to how much is being given to the Old City.

جناب محمد علی شبیر ۔ اولڈ سٹی میں پانچ سب اسٹیشن مکمل کرلئے ہیں جیسے پرانا پل' کنڈیکل گیٹ' کوشہ محل وغیرہ ۔ عطاء پور میں کام چل رہا ہے مارچ میں کام مکمل کر لیا جائے گا ۔ البتہ ضیاء کوڑہ' کماری واڑی اور یاقوت پورہ یہ تین مقامات پر زمین کا مسئلہ ہے اس کو مسئلہ کو جلد حل کرلیں گیں اور وہاں پر بھی کام شروع کردیں گے ۔

## జీరో అవర్

శ్రీ సిహెచ్. వెంకటరావు (పాయకరావుపేట) :- అధ్యక్షా, పాయకరావు పేటలోని మంగవరం గ్రామంలో విషజ్వరాలు ప్రబలడం వల్ల 900 మంది రోగాల బారిన పడినట్లు న్యూస్ పేపర్స్‌లోనూ, ఈ టివి 2 లోనూ వచ్చింది. ఈ గ్రామాలకు ఇంతవరకు అధికారులు సందర్శించలేదు. చాలా మంది ప్రజలు భయాందోళనలకు గురౌతున్నారు. గతంలో ఉద్దండపురంలో కూడా సరైన చర్యలు తీసుకోలేదు. ఈ విష జ్వరాల వల్ల 150 మంది బలైపోయారు. రాష్ట్ర మంతా విషజ్వరాలతో ఉన్నా ప్రభుత్వ మాత్రం స్పందించడం లేదు. నా నియోజకవర్గంలో 30 పడకల ఆసుపత్రి, మూడు పి.హెచ్.సి. ఆసుపత్రుల్లో సరైన వైద్యం లేదు, మందులు లేని పరిస్థితి ఉందని తెలియజేస్తున్నాను. ఆర్థికశాఖ మంత్రి గారే ఆరోగ్య శాఖను చూడడం వల్ల ఆయనకు తీరిక లేకపోవడం వల్ల, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఆరోగ్య శాఖకు మంత్రిని ప్రభుత్వం నియమించకపోవడం దురదృష్టకరం. ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడం ఎంత వరకు సమంజసమని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, వారుప్రస్తావన చేసిన రాజకీయాల జోలికి నేను వెళ్లడం లేదు. వారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకొన్నాను. తగు చర్యలు తీసుకొంటాను.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి (దొమ్మాట):- అధ్యక్షా, నా నియోజకవర్గంలోని దొమ్మాటలోని వర్గల్ మండలం, నర్సంపల్లి గ్రామంలో ఒక మాజీ ఐ.ఎ.ఎస్. అధికారి ఒక బోగస్, 'జైబాబు సొసైటీ' ని ఏర్పాటు చేసి పేదలకు సంబంధించిన దాదాపు 30కోట్ల రూపాయల విలువైన 850 ఎకరాల భూమిని కొల్లగొడుతున్నారు. ఈ విషయాన్ని అనేక పర్యాయాలు సభా దృష్టికి తీసుకువచ్చాను. ఈ విషయమై గౌరవ రెవెన్యూ మంత్రి గారు ప్రధాన మంత్రి చేత మా జిల్లాలో ఈ భూ పట్టా సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమం సందర్భంగా చెపితే, సర్వే చేయించి దోషులను శిక్షింపజేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు ఆ హామీ నెరవేరలేదు. పేదవారి కోసం ఈ ప్రభుత్వం ఉందని చెపుతారు. మరి ఈ ప్రభుత్వం పేదల కోసం ఉందా, లేక పేదల భూములను కుంభకోణం చేసే వ్యక్తుల కోసం ఉందా మంత్రి గారు సమాధానం ఇచ్చి ఈ భుమిని పేదలకు అందేట్లు చూడాలిని కోరుతున్నాను.

ఉ.11.20

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను . తగు చర్యలు తీసుకుంటాను.

శ్రీ మల్‌రెడ్డి రంగా రెడ్డి : అధ్యక్షా, గత వారం రోజులుగా పడిన అకాల వర్షాల వల్ల , వడగళ్ల వానల వల్ల పంట పొలాలు బాగా దెబ్బతినడం వల్ల రైతులు చాలా నష్టపోయారు. నల్గొండ, జిల్లాలో మెట్‌పల్లి , నాగరకర్నూలు తదితర ప్రాంతాలు, ఖమ్మం జిల్లాలోనూ, ఇంకా రాష్ట్రంలోని అనేక ఇతర జిల్లాలలో విపరీతంగా పడిన అకాల వర్షాల వల్ల పంటలు బాగా అంటే పూర్తిగా దెబ్బతినడం జరిగింది. అనేక మంది చనిపోవడం కూడా జరిగింది. అందువల్ల ఈరోజు రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. రైతాంగం చాలా నష్టపోయింది. కాబట్టి వారికి ఇన్స్యూరెన్సును అమలు చేయడానికి, ఆ రకంగా ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించడానికి ప్రయత్నం చెయాలి.

ఎప్పటికప్పుడు రెవిన్యూ అధికారులు , వ్యవసాయాధికారులు కూడా దెబ్బ తిన్నటువంటి పంట పొలాలు, భూములను పరిశీలించిన జరిగిన నష్టాన్ని పూడ్చే విధంగా రైతులను ఆదుకోవడానికి కావలసిన ప్రయతన్నాలు చేయ వలసి.ఉంది. ఆ విధంగా చేయాలని తమ ద్వారా నేను మంత్రి గారిని కోరుతున్నాను. అనేక జిల్లాలలో కోట్లాది రూపాయల విలువ గల పంటలను రైతులు నష్ట.పోయారు. వారికి తగు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘు వీరా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది విన్నాను. తప్పకుండా తగు చర్యలు తీసుకుంటాము. ఫార్మర్స్ గురించి వారు చెప్పారు. మీరు ఎప్పుడు సమయం ఇస్తే అప్పుడు మినిష్టరు గారు చెబుతారు.

శ్రీ ఆర్. రవీంద్ర కుమార్ (దేవరకొండ) : అధ్యక్షా, ఇది స్త్రీ శిశు సంక్షేమ శాఖకు సంబంధించింది. అంగన్ వాడీ వర్కర్సుకు సంబంధించిన విషయం . ఇది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అంగన్‌వాడీ స్త్రీ లకు సంబంధించిన సమస్యలను గురించి తమకు తెలియజేయడం జరుగుతోంది. కార్మికులు ఎఐసిఐ ఈ అనుబంధ వర్కర్స్ అసోసియేషన్ వారు ఇందిరా పార్కు వద్ద ధర్నా నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం , ఈ అంగన్ వాడీ వర్కర్సుకు రూ. 1000 ఇస్తున్నారు. దానితోబాటు రాష్ట్ర ప్రభుత్వం వారు కూడా మరో రూ. 1000 కలిపి మొత్తం రూ. 2,000 ఇవ్వవలసిందిగా చెప్పడం జరిగింది. అయితే ఇంతవరకూ ఈ ప్రభుత్వం ఆ విషయంలో ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. అలాగే ఎన్నికలకు ముందు చెప్పిన ప్రకారం హెల్త్ వర్కర్సుకు రూ. 200, హెల్పర్సుకు రూ. 100 పెంచడానికి ముఖ్యమంత్రి గారు ఒప్పుకున్నారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం వారికి కనీస వేతనాన్ని అంగన్ వాడీ వర్కర్సుకు రూ. 3,600 గాను, హెల్పర్సుకు రూ. 2,400 గాను పెంచాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్య లక్ష్మి : అధ్యక్షా, వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. త్వరలో సమాధానం ఇస్తాను.

جناب محمد مقتداء خان ۔(SRI MOHAMMED MUQTADA KHAN) محترم اسپیکر صاحب میں آپ کے ذریعہ وزیر بلدیہ کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ ضیاء کوڑہ مسلخ کئی زمانے سے چل رہا تھا ۔ تلگو دیشم کے دور حکومت میں اس مسلخ کو اچانک بند کردیا گیا ۔ جس کی وجہہ سے ہزاروں لوگ بے روزگار ہوگئے اور اُن کے افراد خاندان کا گزر بسر مشکل ہوگیا ہے۔ وہاں کام کرنے والے لوگ بھوک سے مر رہے ہیں ۔ اس مسلخ کو عصری بنانے کا وعدہ کیا گیا لیکن دو سال سے اس کام کو شروع نہیں کیا گیا ۔ اسی طریقہ سے رنمست پورہ اور عنبر پیٹ کے مسالخ کو بھی بند کردیا گیا وہاں پر بھی کام کرنے والے لوگ بہت ہی پریشان ہیں وہ بے روزگاری کا شکار ہوگئے ہیں اور اُن کا گزر بسر مشکل ہوگیا ہے۔ ان مسالخ کو بھی عصری بنانے کا وعدہ کیا جاچکا ہے لیکن ابھی تک ان کے تعمیراتی کام نہیں شروع نہیں کئے گئے ہیں۔ میں وزیر بلدیہ سے مطالبہ کرتا ہوں کہ فوری ان مسالخ کو عصری بنانے کام شروع کردیا جائے تاکہ ہزاروں بے روزگار لوگ جو اس سے روزگار حاصل کررہے تھے دوبارہ روزگار سے لگ جائیں ۔

جناب محمد فرید الدین (SRI MOHAMMED FAREEDUDDIN)۔ معزز رکن نے جو کہا ہے میں اسکو نوٹ کرلیا ہوں متعلقہ منسٹر صاحب کے علم میں لاؤں گا تاکہ اس پر کاروائی کی جاسکے ۔

---

శ్రీ కోనేరు రంగా రావు : అధ్యక్షా, వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. తీసుకుంటాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో 7 శాతం ఉన్న చేనేత కార్మికుల సమస్య గురించి తెలియజేస్తున్నాను. ఈ రోజు వారు చాలా ఇబ్బందులలో ఉన్నారు. వారడిగిన వెంటనే ఆ కర్మాగారాలను పునరుద్ధరిస్తామని, వారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలని, వారికి చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని, చేనేత వస్త్రాలపై రిబేటును 120 రోజుల వరకూ పెంచాలని తమ ద్వారా కోరుతున్నాను. ఈ సమస్యను గుర్తించి, ముఖ్యమంత్రి గారు రెకమెండ్ చేసిన విధంగా ఆర్థిక మంత్రి గారు రూ. 250 పెంచి వెంటనే వారికి ఇవ్వాలని మంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నాము.

అదే విధంగా , చేనేత మగ్గాలకు సబ్సిడీ మీద కరెంటు ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే వారికి చాలా ప్రాంతాలలో ఇళ్లు లేవు. అటువంటి వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను. చేనేత కోపరేటివ్ సొసైటీలకు ఇచ్చిన లోన్సును పూర్తిగా మాఫీ చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI G. VINOD : Matter noted Sir. We will give appropriate reply.

శ్రీ కె. రాములు (మెట్‌పల్లి) : అధ్యక్షా, మా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గారు వినాలి. ల్యాండ్ ఎక్విజేషన్ చట్టం ప్రకారం ప్రాజెక్టు కొరకు మా వద్ద ప్రజల నుండి ల్యాండు తీసుకున్నారు. ప్రాజెక్టులో చట్టం అమలు అవుతున్నది. కానీ పనులు మాత్రం కుంటుపడ్డాయి. దయచేసి మంత్రి గారు తీసుకున్న ల్యాండుకు నష్ట పరిహారం చెల్లించవలసిందిగా కోరుతున్నా.ను. సత్తుపల్లి విలేజ్ భూములు , చెరువులు, కుంటలు అన్నిటిని ప్రాజెక్టుల కోసం అక్వైర్ చేశారు. ఎస్.ఆర్.ఎస్.పి. చట్టం ప్రకారం

భూములు  అక్వైర్ చేసి 40 సంవత్సరాలు జరిగినప్పటికీ ఇంత వరకూ నష్టపరిహారం వారికి ఇవ్వలేదు.  దానిని కూడా ఇప్పించ వలసిందిగా  తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

శ్రీ. ఎన్. రఘు వీరా రెడ్డి :  అధ్యక్షా, సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి (నిర్మల్): అధ్యక్షా, మార్చి నెల 6 వ తేదీన , 10 వ తేదీన తెలంగాణాలో వడగళ్ల వాన పడిన విషయం అందరికీ తెలిసిందే.  ముఖ్యంగా తెలంగాణాలోని ఆదిలాబాద్, ఖమ్మం, నిజామాబాద్ ప్రాంతాలలో దీని మూలంగా తీవ్ర పంట నష్టం జరిగింది. రైతాంగం చాలా నష్ట పోయింది. మా నిర్మల్ ప్రాంతాన్ని ఉదహరిస్తాను.  గంగారాం అనే వ్యక్తి తన గేదె రాలేదని దానిని తీసుకు వచ్చేందుకు బయటకు వెళ్లిన సందర్భంలో అక్కడ పిడుగుపడి చనిపోవడం జరిగింది.  ఈ విధంగా ఆ యా ప్రాంతాలలో 14, 15, 10 చొప్పున మేకలు, గొర్రెలు, గేదెలు చనిపోవడం, పంటలు విపరీతంగా నష్టపోవడం జరిగింది. ఈ పంట నష్టానికి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని తమ ద్వారా కోరుతున్నాను.  రాజశేఖర రెడ్డిగారు రైతాంగాన్ని ఆదుకుంటామని చెప్పారు.  వారు వారికి పంటలకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

డా. ఎస్. శైలజ నాథ్ (శింగనమల) : అధ్యక్షా, అనంతపురం జిల్లాలో ప్రభుత్వం యొక్క ప్రోత్సాహంతో హార్టీకల్చర్ ఏర్పాటు చేయడం జరిగింది.  గత 10 వ తేదీన వచ్చిన అకాల వర్షాలు, వడగళ్ల వానపడటంతో, దాని మూలంగా 60 వేల బొప్పాయి చెట్లు, 5 వేల అరటి చెట్లు పడిపోవడం , 65 శాతం మామిడి చెట్ల పూత రాలిపోవడం జరిగింది.  మడకసిరలో పంటలకు బాగా నష్టం జరిగింది. రైతుల చేతికి వచ్చిన పంట నష్టపోవడం జరిగింది.  ప్రత్యేకించి నా నియోజక వర్గంలో రైతులకు చేతికి వచ్చిన పంట నాశనమైపోయి రైతాంగం చాలా నష్టపోయారు.  వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రభుత్వం వారికి న్యాయం చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘు వీరా రెడ్డి :  అధ్యక్షా, తమరు ఎప్పుడు సమయం ఇస్తే అప్పుడు ప్రభుత్వం తరఫున నేను స్టేట్‌మెంట్ ఇస్తాను.

## సంతాప ప్రతిపాదన.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కందుల నాగార్జున రెడ్డి గారి మృతి పట్ల

మిస్టర్ స్పీకర్ : సంతాప ప్రతిపాదన.

' ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కందుల నాగార్జున రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. '

శ్రీ కందుల నాగార్జున రెడ్డి గారు 1983, 1989 మరియు 1999 సంవత్సరాలలో ప్రకాశం జిల్లా కంభం నియోజక వర్గమునకు శాసన సభ సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు.  వీరు రైతుల మరియు వ్యవసాయ కార్మికుల సంక్షేమం కొరకు శ్రద్ధ వహించారు.  వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2006 సంవత్సరము మార్చి 9 వ తేదీన మరణించారు.  వీరి వయస్సు 58 సంవత్సరములు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రెండు నిమిషముల పాటు మౌనం పాటిద్దాము.

( రెండు నిమిషాల పాటు సభ మౌనం పాటించింది. ) పది నిమిషముల పాటు టీ బ్రేక్.

(Then the House adjourned at 11.31 a.m. )

( టి విరామనంతరము సభ తిరిగి 11.50 నిముషాలకు సమావేశమైనది, స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, నేను తమ ద్వారా ప్రత్యేకంగా ప్రస్తావించే అంశం ఇది పశుగణాభివృద్ధికి సంబంధించినటువంటి అంశం మంత్రివర్యులు కాస్తా దీని మీద సీరియస్‌గా ఆలోచించవలసిన అవసరం వుందని చెబుతున్నాను. ఇప్పటికే సుమారుగా 12 లక్షల పైచిలుకు గొర్రెలు చచ్చిపోయాని చెప్పి సగానికి ఎక్కువ గొర్రెలు చచ్చినా రాష్ట్ర వ్యాప్తంగా బాధపడుతూ ఏడుస్తున్నారు. ఒకవైపు ఏమో గొర్రెలు చనిపోయి బాధపడుతూవుంటే ఇప్పుడు చనిపోవడం అన్ని కూడా దశలలో కాదు, మళ్లీ ఇప్పుడు అమ్మతల్లి పేరుతోటి వేలాది గొర్రెలు చనిపోతున్నాయి. నా సబ్‌మిషన్ ఏమంటే ఈ రెండు సంవత్సరాలు బాగానే చర్చించాము, ఇంతకుముందు చర్చించాము. దీనికి జిల్లా కలక్టరుకు తగిన ఆదేశాలు ఇచ్చి రెవ్యూ చేసి కనీసం మందులు ఇచ్చే ఏర్పాటు చేయించాలి. ఫెడరేషన్ ఏర్పాటు చేస్తామన్నారు, ఆ ఫెడరేషన్‌కు ఇప్పటికి రూపం రాలేదు. ఈ ప్రకృతివైపరీత్యాల్లో చనిపోయిన వాటి కి చాలామంది రైతాంగానికి మనం డబ్బులుఇస్తున్నాము. ఇది నేషనల్ కెలామిటి క్రింద దీనిని గుర్తించాల్సిన అవసరం వున్నది. ముఖ్యమంత్రిగారు ఆల్‌ఇండియా కమిటి వేసినారు, చైర్మన్‌గా వారు ఉన్నామని చెప్పినారు. ఇన్సూరెన్సుకు సంబంధించి స్పెషల్ బిల్లు పెట్టడంవల్ల గొర్రెల కాపురలను రక్షించుకోడానికి వీలు వుంది. ఇప్పుడు ఉన్న పరిస్థితిలలో వైద్యులు లేరు. ఏ రకంగా అయినా ఏర్పాటు చేయమనండి, ఉదాహరణకు మా నియోజకవర్గంలో ఒక డాక్టరు లేరు, 5 పోస్టులు వుంటే ఒక్కరు లేరు. దీనితోటి గొర్రెలకు అసలు మందులు ఇచ్చుడు కాదు కదా? గొర్రెలు చచ్చిపోతుంటే ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఏర్పడుతుంది. జాయింట్ డైరక్టరును అడిగితే ఆయన ఏమంటాడు, నేను ఏమి చేసేది సార్ అని చెబుతాడు. అందుకని జిల్లా కలక్టరుకు తగిన అదేశాలు ఇచ్చి వృత్తిని రక్షించండి. ఇప్పటికే కోళ్ల పరిశ్రమ పోయింది, బర్డుఫ్లూతో మొత్తం భూస్థాపితం అయినది. గొర్రెలు కూడా లేకుండా పోతే దాదాపు అసలు మాంసం అనేది లేకుండా పోతుంది, బలవర్ధకమైన ఆహారం ఇది. ఇటువైపు నుంచి కోట్ల రూపాయలు ఆదాయం ప్రభుత్వానికి వస్తుంది. ఈ రోజు వేలాది మంది వచ్చి ఇక్కడ దర్నా చేస్తున్నారు. వాళ్లు అనేక విషయాలు అడుగుతున్నారు, ప్రభుత్వం ఇస్తామన్నవి ఇవ్వమంటున్నారు. ఇటు వైపు వున్నప్పుడు గొర్రెల, మేకల మాట వింటే రఘువీరారెడ్డిగారు ఒంటికాలిమీద లేచి నిలబడేది ఇక్కడే, ఇప్పుడు అవి చచ్చిపోతావుంటే ఆలోచించడం లేదు. దయచేసి ప్రభుత్వం కలక్టర్సుకు తగిన ఆదేశాలు ఇచ్చి చూడమని చెప్పండి. ఇన్సురెన్సు కోసం బిల్లు పెట్టమని చెప్పండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, నోముల నరసింహ్మయ్యగారు చెప్పిన గొర్రెలకు సంబంధించిన స్పెషల్ మెన్షన్‌కు సంబంధించిన పాయింట్సు నోట్ చేసుకున్నాను. సంబంధించిన మంత్రిగారికి పంపిస్తాను.

## ప్రభుత్వ ప్రతిపాదనలు

MR. SPEAKER: All the Government Motions are deemed to have been moved.

### 2006-2007 సం.పు ప్రభుత్వ లెక్కల సమితి సభ్యుల ఎన్నిక

DR. Y.S.RAJASEKHARA REDDY, LEADER OF THE HOUSE: Sir, I beg to move:

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 226 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among its Members to be Members of the Committee on Public Accounts for the year 2006-2007,"

### 2006-2007 సం.పు అంచనాల సమితి సభ్యుల ఎన్నిక

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 228 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among its Members to be Members of the Committee on Estimates for the year 2006-2007," and

### 2006-2007 సం.పు ప్రభుత్వ రంగ సంస్థల సమితి సభ్యుల ఎన్నిక

"That the Members of this House do proceed to elect in the manner required by Rule 231 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, 15 Members from among its Members to be Members of the Committee on Public Undertakings for the year 2006-2007."

MR. SPEAKER: Motions moved.

## ప్రకటనలు

MR.SPEAKER: In accordance with the rules and regulations made by me for the conduct of elections according to the principle of proportional representation by means of single transferable vote, I fix the following programme of dates for election to the Committee on Public Accounts, Committee on Estimates and Committee on Public Undertakings for the year 2006-2007:

| | | |
|---|---|---|
| Last date for filing of nominations | : | 20th March, 2006 |
| Date of scrutiny of nominations | : | 21st March, 2006 |
| Last date for withdrawal of candidature | : | 23rd March, 2006 |
| Date on which poll, if necessary, be held | : | 25th March, 2006 |

I have one more announcement.

This is to announce to the House that 20th Legislators' Sports and Cultural Meet, 2006 is being held from 13th to 23rd March, 2006. The Hon'ble Chief Minister will be inaugurating the sport event at 4.30 p.m. today, i.e., 13th March, 2006 at Lal Bahadur Stadium, Hyderabad.

All the Hon'ble Members are, therefore, requested to be present at the inaugural function and participate in the event.

## 2006-2007సంవత్సరానికి వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) పై

గ్రాంట్ల కొరకు అభ్యర్థన – ఎనిమిదవరోజు

అభ్యర్థన నెం. **XV (15)** - క్రీడలు, యువజన సేవలు

అభ్యర్థన నెం. **XII (12)** - పాఠశాల విద్య

అభ్యర్థన నెం. **XVI (16)** - వైద్యం, ఆరోగ్యం

అభ్యర్థన నెం. **XXI (13)** - ఉన్నత విద్య

అభ్యర్థన నెం. **XXII (14)** - సాంకేతిక విద్య

(ప్రతిపాదించబడినవి)

SRI DHARMANA PRASADA RAO: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.202,21,00,000/- under Demand No.XV (15) - Sports and Youth Services."

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి: ఇలా ప్రతిపాదిస్తారు:

''అభ్యర్థన నెం .X11 (12) పాఠశాల విద్య క్రింద రూ 5463,73,56,000/-లకు మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయవలెను'' గౌరవ సభ ఆమోదించమని ప్రతిపాదిస్తున్నాను.

SRI K. ROSAIAH: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2113,22,66,000/- under Demand No.XVI (16) - Medical and Health."

SRI PINNAMANENI VENKATESWARA RAO: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.1246,39,29,000/- under Demand No.XIII (13) - Higher Education" and

"That the Government be granted a sum not exceeding Rs.202,87,78,000/- under Demand No.XIV (14) - Technical Education."

MR. SPEAKER: Demands moved. Cut motions 654 to 879 are deemed to have been moved.

## సభా కార్యక్రమము

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ఒక ప్రివిలేజి వున్నది. ఒకవైపు హౌస్ లోపల డిబేట్ జరుగుతావున్నది .శ్రీపాదసాగర్ ప్రాజెక్టుపైన జరిగినటువంటి అవినీతి, 400 కోట్ల రూపాయలు అవినీతి జరిగిన విషయం, చాలా స్పష్టంగా మీకు ఆధారలతో సహా చెబుతున్నాను. బయట ఒక అధికారి అంటాడు నిన్న టివిలో ''ఎట్టి పరిస్థితిలలోను మేము ఫైల్సు పెట్టే ప్రసక్తి లేనేలేదని'' చెప్పి

ప్రభుత్వ సలహాదారు సీతాపతిరావుగారు చెబుతున్నాడు. ప్రిన్సిపల్ సెక్రటరీ గారు ఏమో నిన్న ఆదివారం కూడా ఆఫీసులు చుట్టూ తిరుగుతూ అక్కడకు వెళ్లి అక్కడ అంటాడు " శ్రీపాద ప్రాజెక్టు పనులలో అక్రమాలు అబద్ధం " అని అంటాడు. ఆ విధంగా ఒక అధికారిగా ఉన్నటువంటి ఒక వ్యక్తి , తెచ్చినటువంటి కూడా చిత్తుకాగితాలుగా చూపెట్టేసి లేనిపోనివి అన్ని చెప్పి , పూర్తిగా అక్కడ శాసన సభలో ఈ విధంగా చర్చచేస్తున్నారని, ఈ విధంగా మాట్లాడుతావున్నారు. దీంట్లో ఈ యొక్క ఇద్దరు అధికారులే మెయిన్. ..

MR.SPEAKER: You give me a notice on that. You made your point clear. You give me a notice. I will examine it.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అవునండీ గవర్నమెంటుఅంటే వీళ్లే గవర్నమెంటా? గవర్నమెంటు ఒక వైపున జవాబు చెప్పకపోయే. ఇంకా ఈ చర్చ జరుగుతావున్నది. ఇప్పుడేమో ఇంకో సభ్యుడని మాట్లాడమని అవకాశం కూడా ఇచ్చారు. అధికారులు ఒకరేమో ఇది అంతా చిత్తుకాగితాలు దాంట్లో ఏమి సారంలేదు చెప్పి, ఇంకో అధికారి ఏమో అసలు ఫైల్సుపెట్టే ప్రసక్తి లేదు అంటారు. ఇది ఎవరు నడుపుతున్నారు? ఇప్పుడు ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు, వీళ్లు నడుపుతున్నారా? లేకపోతే అధికారులు వాళ్ల ఇష్టానుసారంగా మాట్లాడి, సభ్యులను ఇన్‌సల్టుచేసే విధంగా, మా హక్కులను భంగం కల్గించే విధంగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమో తమరు కూడా దీనిని సీరియస్‌గా నోట్ చేసుకోవాలి. ప్రొసీడింగ్స్ జరుగుతావుంటే ఈ విధంగా అధికారులు మాట్లాడడం ఏమిటి? ఒకవైపునేమో కాంట్రాక్టర్సు మాట్లాడుతారు, అడ్వర్‌టైజ్‌మెంటు ఇస్తారు.

MR.SPEAKER: You give me a notice on that. You have not even given a notice. How can you ask me to take it seriously?

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, ఇక్కడనేమో అధికారులు ఈ విధంగా బాధ్యతగల అధికారులు వాళ్లు నిలువదోపిడి చేస్తున్నారు. దాంట్లో భాగస్వాములు వీళ్లు అంతా కూడా, ఇలాంటి వ్యక్తులు ఇచ్చే స్టేట్‌మెంట్సు...

MR.SPEAKER: If you are serious enough you give me a notice. There are rules and procedures.

మ.12.00

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి (వాయల్పాడు): అధ్యక్షా, ఇదేమి క్రొత్త సాంప్రదాయం. కనీసం నోటీస్ లేకుండా ప్రివిలేజ్ మోషన్ ఇస్తామనే దానిక్రింద మాట్లాడే అవకాశం తీసుకుని ఎట్లాపడితే అట్లా మాట్లాడితే ఎట్లా? నోటీస్ ఇస్తే అది రూల్స్ ప్రకారం ఉందా, లేదా; అడ్మిట్ చేయాలా, లేదా; కమిటీకి పంపించాలా, వద్దా అనే విషయంలో స్పీకర్‌గారు నిర్ణయం తీసుకోవాలి. మీకు రూల్స్ తెలియవా? రూల్స్ తెలుసుకోవాల్సిన అవసరంలేదనుకుంటూ మీరు మాట్లాడితే ఎట్లా?

MR. SPEAKER: I have already advised the Member to give me a notice.

SRI P. LAKSHMAIAH: I want a ruling to be given by the Chair, Sir.

SRI T. DEVENDER GOUD: One submission Sir.

MR. SPEAKER: Devender Goud Garu has brought it to my notice. He has brought it to the notice of the House the point on which he wants to raise a notice of privilege. I have not received the notice. Once the notice comes to me, that will be examined. Without giving the notice, mentioning the names is done. It is for the Chair to examine whether it attracts privilege or not. So, till then, mentioning the names while not giving notice, cannot go on record.

SRI T.DEVENDER GOUD: I want to make a submission.

MR.SPEAKER: You have made your submission. You have to quote some rule. To facilitate your point you have to quote some rule. When you are speaking, you can raise your objection. But now you are talking of a privilege. You should be well acquainted with the rules. You have to give me a notice on this. You cannot generalise it.

## లఘుచర్చ
## శ్రీపాదసాగర్ ప్రాజెక్ట్‌పై (కొనసాగింపు)

శ్రీ చాడా వెంకటరెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, గత 10, 12 రోజులుగా శాసనసభలో శ్రీపాదసాగర్ ప్రాజెక్ట్‌పైన అసెంబ్లీలో చర్చ జరుగుతోంది. అలాగే బయట కూడా వార్తాపత్రికల్లో వార్తలు ప్రచురితమవుతున్నాయి. అలాగే టి.వి.ల్లో కూడా చర్చాగోష్ఠులు సాగుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ శ్రీపాదరావుగారు అజాతశత్రువు. ఆయన అన్యాయంగా బలైపోయారు. వారి పేరుతో ఉన్నటువంటి ప్రాజెక్ట్ ఈ రకంగా వివాదాస్పదంకావటం బాధాకరం. కరీంనగర్‌కు చెందిన మాకు ఆవేదన కలిగిస్తోంది. ఈ సందర్భంగా కొన్ని విషయాలను సభముందు ఉంచదలచాను. శ్రీపాదసాగర్ ప్రాజెక్ట్‌తోపాటు ఇంకా అనేక ప్రాజెక్ట్‌లను ఈ ప్రభుత్వం చేపడుతోంది. ఈ ప్రాజెక్ట్‌లకు సంబంధించిన అంశాలపైన మా సి.పి.ఐ. పార్టీ తరపున మేము పూర్తిగా బలపరుస్తూ వచ్చాము. ప్రాజెక్ట్‌లు అత్యంత ఆవశ్యమైనటువంటివి. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదం కలిగించేవి. అందుకనే సి.పి.ఐ. పార్టీవైపునుండి ప్రత్యేక బృందం, డెలిగేషన్ ప్రత్యేకంగా అన్ని ప్రాజెక్ట్‌లను సందర్శించి ముఖ్యమంత్రిగారికి రెండు, మూడు దఫాలుగా రిప్రజెంట్ చేయటం జరిగింది.

ప్రాజెక్ట్‌లను పెద్దయెత్తున చేపడుతున్నారు. ఇక్కడ ఇంజనీరింగ్ సిబ్బంది విషయంలో, అలాగే నిధులకు, విధులకు, భూసంస్కరణలు, అలాగే అవినీతికి సంబంధించిన అనేక విషయాలలో అన్ని అంశాలను అధ్యయనం చేయవలసిన అవసరం ఉన్నది. లోతుగా పరిశీలించకపోతే ఇంత పెద్దయెత్తున జలయజ్ఞంపేరిట ప్రాజెక్ట్‌లు చేపట్టిన మీరు అనుకున్నటువంటి లక్ష్యాన్ని చేరటానికి అనేక ఒడిదుడుకులకు, ఇబ్బందులకు గురికావలసి వస్తుందని చెప్పాము. ప్రాజెక్ట్‌ల విషయంలో జలయజ్ఞానికి సంబంధించిన ప్రభుత్వ విధానాన్ని మేము పూర్తిగా బలపరుస్తున్నాము. దాదాపు అన్ని ప్రాజెక్ట్‌లను మేము పరిశీలించి వచ్చాము. ప్రతి ప్రాజెక్ట్‌వద్ద ఏ పని ఎలా జరుగుతుందనే విషయంలో ముఖ్యమంత్రిగారిని స్వయంగా కలసి మెమొరాండం ఇచ్చి నొక్కిచెప్పటం జరిగింది. ప్రాజెక్ట్‌లలో అవినీతికి సంబంధించి జాగ్రత్తగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నదని మేము ప్రత్యేకంగా చెప్పాము. ప్రత్యేకంగా ఒక డెలిగేషన్‌గా వెళ్లి వారికి చెప్పటం జరిగింది. ఒకటి, రెండు విషయాలు ప్రత్యేకంగా ప్రస్తావించదలచుకుంటున్నాను. నాణ్యతలో ప్రమాణాలు పాటించవలసిన అవసరం ఉన్నది. మనం నిర్మించబోయేవి ఒకటి, రెండు సంవత్సరాలు మాత్రమే ఉండే ప్రాజెక్ట్‌లు కాదు. ఇవి తరతరాలకు సంబంధించిన ప్రాజెక్ట్‌లు. జవాబుదారీతనం ఉండాలి. అప్పుడే ప్రజలలో ప్రభుత్వ ఆశయాలపట్ల విశ్వాసం పెరుగుతుందని చెప్పాము. ఇంత పెద్ద మొత్తంలో ప్రాజెక్ట్‌లు చేపట్టినప్పుడు ఆరోపణలు సహజంగానే వస్తుంటాయి. ఆరోపణలు వచ్చినప్పుడు ప్రతివిమర్శలు చేయకుండా ఆరోపణల వెనుక ఉన్న ఉద్దేశ్యాన్ని నివృత్తిచేయటం ప్రభుత్వ బాధ్యత. ప్రజలద్వారా, ప్రజలచేత, ప్రజలకొరకు ఎన్నుకోబడిన ప్రజా ప్రభుత్వం అనే విషయాన్ని మరచిపోకూడదు. మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నాము. మనం బాధ్యతాయుతంగా ఉండాలి. ఈ రాష్ట్రంలో చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్నటువంటి ప్రాజెక్ట్‌లను పూర్తిచేయటానికి ఒకేసారి పెద్దమొత్తంలో డబ్బులు కేటాయిస్తున్నందుకు ప్రభుత్వానికి అభినందనలు చెప్పాము. గతంలో ఉన్నటువంటి తెలుగుదేశం ప్రభుత్వ 9 సంవత్సరాల కాలంలో ఖర్చుపెట్టినంత డబ్బు ఈ ప్రభుత్వం ఒకే ఒక్క సంవత్సరంలో ఖర్చుపెడుతోంది. దానికి మేము కాదనటంలేదు. దీనికి సంబంధించిన కొన్ని విషయాలు ప్రత్యేకంగా పరిశీలనచేయాలి.

శ్రీపాదసాగర్‌కు సంబంధించిన కొన్ని విషయాలలో మమ్మల్ని కూడా అపార్థంచేసుకునే పరిస్థితికి బాధ, ఆవేదన కలిగింది. ఒక మంత్రిగారు మాట్లాడుతూ వామపక్షాలు తెలుగుదేశం ట్రాక్‌లోపడ్డాయని, కమ్యూనిస్ట్‌లపట్ల జాలివేస్తోందని వ్యాఖ్యానించటం ఎటువంటి సిగ్నల్స్ ఇస్తాయో చెప్పాలి. అలాగే మరొక మంత్రిగారు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీవారు మాట్లాడమంటే మాట్లాడుతున్నారని అన్నారు. ఇక్కడ ప్రత్యేకంగా కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. తెలుగుదేశం ప్రభుత్వకాలంలో ప్రాజెక్ట్‌ల నిర్మాణం చేయలేదంటూ అనేక ఆందోళనలు, ఉద్యమాలు, పోరాటాలు చేశాము. విద్యుచ్ఛక్తిపై నిర్వహించిన ఆందోళనలు మరచిపోలేదు. ప్రాజెక్ట్‌ల విషయం ఎవరూ మరచిపోలేదనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇటువంటి వ్యాఖ్యానాలు చేయటం ఎవరికి ప్రయోజనం చేకూరుస్తాయనేది నేను ఆ మంత్రుల విజ్ఞతకే వదిలేస్తున్నాను. అలాంటి వ్యాఖ్యానాలవల్ల ప్రయోజనం ఎవరికి చేకూరుతుందని ప్రశ్నిస్తున్నాను. ఈనాడు కొన్ని డాక్యుమెంట్స్ ప్రధాన ప్రతిపక్షంవైపునుండి స్పీకర్‌గారికి అందచేయటం జరిగింది. ఆ డాక్యుమెంట్స్ నిజమైనవా, సృష్టించబడినవా లేక ఎలాంటివి, ఏ రకమైనవి అనే విషయాలు కూడా లోతుగా అధ్యయనంచేయాలి. ఆ డాక్యుమెంట్ ఎవరు చేశారు, ఎక్కడనుండి వచ్చాయి, ఎలా వచ్చాయి మొదలగు అన్ని విషయాలను కూడా మనం పరిశీలించవలసిన అవసరం ఉన్నది.

పెద్దలు రోశయ్యగారు సమాచార చట్టం ఉందని చెప్పారు. సమాచారచట్టం ఉందనేది అందరికీ తెలిసినదే. ఈనాడు ఎవరైనా సమాచారచట్టం క్రింద అప్లై చేసుకోవచ్చు, తీసుకోవచ్చు. కాని నిండు శాసనసభలో ఒక సమస్య చర్చకు వచ్చినప్పుడు సమాచార చట్టం ద్వారానే డాక్యుమెంట్స్ తెచ్చుకోవాలనే సమాధానం సరైనది కాదని నేను అభిప్రాయపడుతున్నాను. ప్రధానంగా సి.పి.ఐ. పార్టీ తరఫునుండి ఇదివరకే నొక్కి చెప్పినట్లుగా ప్రాజెక్ట్‌ల విషయంలో ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించటంలేదు. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ విషయంలో కూడా మా పార్టీ అభిప్రాయాన్ని చాలా క్లియర్‌గా వ్యక్తంచేశాము. అదేవిధంగా పోలవరం విషయంలో కూడా మా పార్టీ వైఖరి చాలా స్పష్టంగా చెప్పాము. మేము ఎవరి ట్రాక్‌లోనో, ఎవరి చెప్పుచేతలలోనో లేక కనుసన్నలలోనో పనిచేయవలసిన అవసరం లేదు. మాకు ఒక నిబద్ధత ఉన్నది, ఒక విధానం ఉన్నది, ఒక డైరెక్షన్ ఉన్నది. ఆ డైరెక్షన్‌లోనే మేము పనిచేస్తున్నాము, పనిచేస్తామని ఈ సందర్భంగా చెప్పదలచుకున్నాను.

మ.12.10

శ్రీపాద సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి కొన్నివిషయాలు ఇక్కడ చెప్పవలసిన అవసరముందని ఈ సందర్భంగా నేను మీ దృష్టికి తీసుకొస్తున్నాను. 1.1.2005 నాడు ఒక లక్షా 36 వేల ఎకరాలకు రు. 933 కోట్లకు ఒక లైన్ ఎస్టిమేట్ వేశారని తెలుస్తున్నది. అది లైన్ ఎస్టిమేట్ కాబట్టి దానిని పెద్దగా పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం లేదనుకున్నా ఈ టెండర్ నెంబర్ 4/2005 19.1.2005 నాడు భూసేకరణ మొత్తాన్ని తీసేస్తే రు. 1366 కోట్లుగా ఎస్టిమేషన్ వేసినది నిజమా కాదా అనేది చర్చించవలసిన అవసరమున్నది. అయితే ప్రభుత్వం అందించిన నోట్‌లో ఒక లక్షా 36 వేల ఎకరాలకు వారు వేసిన ఎస్టిమేషన్ అది అనే విషయం కనపడుతున్నది.అయితే అందులో ఈ భూసేకరణకు సంబంధించి ఎన్ని ఎకరాలకు డబ్బు పెట్టారనే విషయాన్ని కూడా తేటతెల్లం చేయవలసిన అవసరమున్నది. అలాగే ఈ పదమూడు వందల నలభై నాలుగున్నర కోట్ల రూపాయలకు సంబంధించి ఎస్టిమేషన్ 12.3.2005 రోజున ఎస్ ఇ గారు ఇంటర్నెట్‌లో ఎందుకు పెట్టవలసివచ్చిందో ఇవ్వాళ మనం పరిశీలన చేయవలసిన అవసరమున్నది. అదే ఎస్ ఇ గారు 12.3. 2005 రోజున రు. 1757.18 కోట్లకు ఎస్ ఇ గారు సి ఇ గారికి సబ్మిట్ చేశారని ప్రభుత్వ నోట్‌లో తెలిపారు. ఇది నిజమే అయితే ఎస్ ఇ గారికి తెలిసే ఇంటర్నల్ బెంచ్ మార్క్ వాల్యూను టెక్నికల్ బిడ్‌లో వుంచారు. రు. 1344.5 కోట్ల టెక్నికల్ బిడ్స్‌ను 15.3.2005న ఇంటర్నల్ బెంచ్ మార్క్ విలువను రు. 1344.5 కోట్లుగా ఎస్. ఇ. గారు ఎందుకు వుంచినట్లో తెలియవలసిన అవసరమున్నది. ఆ ఎస్ ఇ గారి పేరు విశ్వేశ్వర రావు గారు. ఆయన విశ్వరూపం ధరించారా లేక నన్ను అమాయకుణ్ణి బలి చేశారు, పై ఆఫీసర్ల ఆదేశాలను అమలు చేశాను, ఇందులో నా స్వంతం ఏమీ లేదని చెబుతున్నారు. ఇందులో ఆయన స్వంతం వుందా లేదా అనేది తెలియాలి. ఏమైనప్పటికీ ఆయన ఎందుకు ఈ రు. 1344.5 కోట్లను ఇంటర్నెట్‌లో ఇంటర్నల్ బెంచ్ మార్క్‌గా ఎందుకు పెట్టారనేది అనేక సందేహాలకు తావిస్తున్నది. ఈ రోజున చూస్తే రు.

1344.5 కోట్లకు కూడా ఎస్టిమేషన్ ఉన్నదని, అందులో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించే విషయం వున్నదని ఇక్కడ సమాచారం కనపడుతున్నది. 17.3.05వ తేదీన టెలిఫోన్ ఆదేశాలను అనుసరించి తప్పుగా వున్న ఇంటర్నల్ బెంచే మార్క్‌ను అప్‌లోడ్ చేసి కరెక్ట్ చేశామని ప్రభుత్వ నోట్‌లో చెప్పబడింది. అద్దంలో అగుపడినట్లు ఇంటర్నెట్‌లో కనపడుతుంటే నాలుగు రోజుల దాకా ఏమి చేసినట్లు? రు. 17 వందల కోట్లకు పైబడిన ఎస్టిమేషన్ వున్నదని ఒక వైపున చెబుతుంటే రు. 1344.5 కోట్లదే ఇంటర్నెట్‌లో ఎందుకు వున్నదనే విషయాన్ని ఇవ్వాళ మనం చర్చించవలసిన అవసరం వున్నది. ఎంతోబాధ్యతాయుతంగా వుండవలసిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు అర్థమవుతున్నది. దీనిని మంత్రి గారేమో టెక్నికల్ మిస్టేక్‌గా సమర్థించడం ఎంతవరకు సమంజసమని ఇవ్వాళ పరిశీలన చేయవలసిన అవసరమున్నది. 18.3.2005న ఇంటర్నల్ బెంచ్ మార్క్ విలువ రు. 1725.5 కోట్లు అంటే భూసేకరణ విలువను తీసేస్తూ ఎస్ ఇ గారు అప్‌లోడ్ చేశారు. దానితో టెక్నికల్ మిస్టేక్ కరెక్ట్ చేయబడిందనేది ప్రభుత్వ వాదనగా వున్నది. అయితే ఇక్కడ ఒక అంశాన్ని పరిశీలన చేయవలసిన అవసరమున్నది. ఒకవైపు లక్షా 36 వేల ఎకరాలకు రు. 1344.5 కోట్లు ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎస్టిమేట్ వునన్నదని చెబుతున్నారు. ప్రభుత్వ వాదనలో కొంత వాస్తవికత వున్నది. రు. 1344.5 కోట్ల ఎస్టిమేషన్ రెండు లక్షల ఎకరాలకు సంబంధించినదని ఇంకొక వాదన వున్నది. అలాగే రు. 1725 కోట్ల ఎస్టిమేషన్ రెండు లక్షలఎకరాలకు సాగు నీరు అందించే ఎస్టిమేషన్ అనేది ప్రభుత్వ వాదనగా వున్నది. ఈ రెండు విషయాలను చూస్తే మొదటి ఎస్టిమేషన్‌లో 16 కుంటలున్నాయి. రు. 1725 కోట్లు ఎస్టిమేషన్‌గా వున్నది. ఈ 16 కుంటలకు గాను ఈ రు. 1344 కోట్ల ఎస్టిమేషన్‌లో ఎనిమిది కోట్ల 30 లక్షల రూపాయలుంటే రు. 1725 కోట్ల ఎస్టిమేషన్‌లోనేమో రు. 86 కోట్ల 54 లక్షలున్నాయి. కుంటల్లో మాత్రం తేడా లేదు కాని వాటి రేట్లలోనే తేడా కనపడుతున్నది. మిగతా విషయాల్లో చూస్తే ఈ థిక్‌నెస్‌కు సంబంధించి కాని, 16 మిల్లీమీటర్ల సీట్‌కు సంబంధించి కాని తేడాలు ఏమీ వున్నట్లుగా కనపడడం లేదు. అయితే దీనికి సంబంధించి నాకున్న కొన్ని అనుమానాలను అడగదలచుకున్నాను. ఏ ప్రాతిపదికన మొదటి ఎస్టిమేషన్ ప్రిపేర్ చేశారు? రెండవ దఫా పెంచినప్పుడు తేడా ఏమిటనేది పరిశీలన జరగాలి. ఉదాహరణకు ప్రభుత్వ వాదన వాస్తవమనుకుంటే ఏయే మండలాలలో, ఏయే రెవిన్యూ విలేజెస్‌లో ఎంతెంత ఏరియా పెరిగింది? ఇంతకుముందు వున్న రెవిన్యూ విలేజెస్‌కి ఇప్పుడున్న రెవిన్యూ విలేజెస్‌కి ఎంత తేడా వున్నది? ప్రభుత్వం వద్ద రు. 1344.5 కోట్ల ఎస్టిమేషన్ వున్నదా, లేదా? రెండు లక్షల ఎకరాలకు పెంచినట్లుగా ఎస్టిమేషన్ వున్నదని చెప్పి ఇక్కడ స్పీకర్ గారి కి స్వాధీన పరిచే పరిస్థితి వున్నది కాబట్టి అప్పుడే ఈ గందరగోళం తొలిగిపోయే పరిస్థితి కనపడుతుంది. అందువల్ల నేను చెప్పదలచుకున్నదేమంటే ఇదంతా టెక్నికల్‌గా కాంట్రాక్టులు చేసిన వారికి కొంత అనుభవం వుంటుంది. మా లాంటి వారికి ఇలాంటివి లోతుగా తెలుసుకుంటే కాని తెలిసే పరిస్థితి వుండదు. ఏది ఏమైనప్పటికీ టెక్నికాలిటీస్‌ను లోతుగా పరిశీలన చేస్తే ఈ ఎస్టిమేషన్లను ఎస్ ఇ విశ్వేశ్వర రావు గారు ఇంటర్నెట్‌లో రు. 1344.5 కోట్లని ఏదైతే పెట్టారో ఆయన రు. 1725 కోట్ల ఎస్టిమేషన్ వుండగా ఎందుకు పెట్టినట్లు అనేది ప్రధానమైన చర్చ, దీనికి మూలమైన చర్చ. ఆ చర్చకు సంబంధించి లోతుగాచర్చ జరుగవలసిన అవసరమున్నది. పరిశీలన చేయవలసిన అవసరమున్నదని అనుకుంటున్నాను. అలాగే ఇంటర్నల్ బెంచ్‌మార్క్ విలువ లో రు. 1344.5 కోట్లు గా 15.3.2005 వరకుఇంటర్నెట్‌లో వున్నప్పుడు టెండర్స్‌లో పాల్గొన్నవారు రు. 17 వందల కోట్లకు పైగా ఎలా కోట్ చేశారు? అందులో కూడా వీరు ముగ్గురూ కోట్ చేశారనేది మనకున్న సమాచారం ద్వారా తెలుస్తున్నది. అంటే వారు ముగ్గురు కూడా కుమ్మక్కై ఈ టెండర్స్‌లో పాల్గొన్నారా? ఇంకా ఎక్కువ మంది రాలేదంటే..... ఇలాంటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్సుకు సంబంధించి లిమిటెడ్ పర్సన్సే గుర్తింపు వున్నవారా? అంటే .......కొంతమంది మాత్రమే రికగ్నైజ్డ్ వున్నారనేది కొన్ని సందేహాలకు తావిస్తున్నది.

మ.12.20

అయితే ప్రభుత్వంలో జరుగుతున్నటువంటి విషయాలు తెలిసి వాళ్లు ఇంటర్నల్ బెంచ్ మార్క్ కంటె ఎక్కువగా కోట్ చేశారా? అనే తదితర సందేహాలు కూడా వస్తున్నాయి . ప్రభుత్వం ఎస్టిమేట్స్‌ను పెంచబోతున్నదనే విషయం తెలిసి ఎక్కువగా కోట్ చేశారా అనే అనుమానాలకు అధికారుల నుంచి నేరుగా జవాబులు రావాలి. అప్పుడే వాస్తవాలు బహిర్గతం అవుతాయి. అందుకే స్పీకర్ ముందు ఫైల్స్ పెట్టమన్నారు, కాని ప్రభుత్వం ముందుకు రాలేదు. ఇప్పటికైనా సరే ఉన్నటువంటి అనేక అనుమా

నాలను నివృత్తి చేసేలా ప్రభుత్వం నుంచి సమాధానం రావాలి. డాక్యుమెంట్లు చూపించడం ద్వారా, అధికారుల నుంచి నేరుగా సమాధానం చెప్పించడం వల్ల ఈ అనుమానాలు నివృత్తి అవుతాయని మేము అభిప్రాయపడుతున్నాం . డాక్యుమెంట్స్ చూపించ కుండా, అధికారులు నేరుగా సమాధానం చెప్పకుండా ఈ సమస్య పరిష్కారం అవుతుందని మేము భావించడం లేదు. ప్రధా నంగా మేము అప్పీల్ చేయడమేమంటే, వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టులు కడుతున్నారు కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం ముందుకు వచ్చి మళ్లీ ఈ అంశం మీద అవసరమనుకుంటే ప్రత్యేకంగా సమావేశాన్ని పెట్టి, ప్రభుత్వమే ఉన్నటువంటి ఈ అను మానాలను నివృత్తి చేయడానికి చొరవ చూపితే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాం . అయితే ప్రధానంగా ఎస్టిమేట్స్ రూ. 1344 కోట్ల నుంచి ఒకేసారి రూ. 1725 కోట్లకు పెంచబడ్డ తీరుతెన్నులు, ఇంటర్నెట్‌లో పెట్టబడ్డ ఫిగర్స్ తీరుతెన్నుల మీద వస్తున్న ఆరోపణలు, ఈ మధ్య విశ్వేశ్వరరావు ఇచ్చినటువంటి ఇంటర్వ్యూ తీరుతెన్నులు, అధికారులు బహిర్గతంగా మాట్లా డుతూ పని చేస్తున్న తీరుతెన్నులు , అసెంబ్లీలో ఒక వైపు ఈ అంశం మీద చర్చ జరుగుతుంటే, ఇంకొకవైపు సిఇగారు, ప్రిన్సిపల్ సెక్రటరీ గారు అదే అంశం మీద బయట వారిదైన పైఖరిలో మాట్లాడుతుంటే సమాజానికి ఎటువంటి సిగ్నల్స్ పోతున్నాయనే విష యాన్ని గమనంలోకి తీసుకోవలసిన అవసరం వుంది. ప్రభుత్వం ఒకవైపు ఈ అంశం మీద అసెంబ్లీలో చర్చ పెట్టింది. అధికారపూ ర్వకంగా ఇక్కడ చర్చ జరుగుతోంది. ఇక్కడ చర్చ జరుగుతుంటే, బయట అధికారులు కూడా అదే అంశం మీద చర్చలు చేస్తుంటే మనకున్నటువంటి గౌరవం, మనకున్నటువంటి ప్రతిష్ట, మనకున్నటువంటి హక్కులకు భంగం కలగకుండా ఎలా వుంటుందని నేను ప్రధానంగా ప్రశ్నించదలుచుకున్నాను. దానికి సంబంధించి కూడా మనసుంటే మార్గం ఉంటుందనే పద్ధతిలో చెప్పారు. మేము మొదలే చెప్పాం . ఈ రకమైన పద్ధతుల్లో ప్రభుత్వం గట్టిగా, పట్టుదలతో వుంది. వేల కోట్ల రూపాయలు తీసు కొచ్చి ప్రాజెక్టులు కడుతున్నారు, దాని విషయంలో మాకు వేరే ఉద్దేశ్యం లేదని చెప్పాం, ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించడం లేదు. ప్రభుత్వ పద్ధతులను కూడా మేము ప్రత్యేకంగా అభినందిస్తున్నాం అయితే ఇలాంటి దశలో ఇలాంటి అనుమానాలు, సందేహాలు వచ్చినపుడు వాటిని నివృత్తి చేయవలసిన బాధ్యత ఒక డెమోక్రటిక్ గవర్నమెంటు, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నుకోబడిన ప్రభు త్వంపై ఉందని నేను ప్రధానంగా చెప్పదలుచుకున్నాను. మళ్లీ పెద్ద మొత్తంలో ప్రాజెక్టులను టేకప్ చేస్తున్నటువంటి పరిస్థితి వుంది. ఏప్రిల్‌లో రూ. 20వేల కోట్ల పనులకు సంబంధించి టెండర్లు పిలిచే పరిస్థితి వుంది. ఇంతకు ముందు ఎదురైన పరిస్థి తులే మళ్లీ రావడానికి అవకాశం వుంది. అందువల్ల కాంట్రాక్టర్స్ అవినీతికి సంబంధించి ప్రభుత్వం వైపు నుంచి ముందు లోతుగా పరిశీలన జరగాలి. అందుకనే మేము కమ్యూనిస్ట్ పార్టీ తరపున ఒక బృందంగా వెళ్లి చెప్పాం . ఎస్ఆర్ఎస్‌పి వరదల కాలువ కేట గిరి-1, కేటగిరి -2 క్రింద జరుగుతున్నటువంటి పరిణామాలను ముఖ్యమంత్రిగారికి స్వయంగా చెబితే వారు సానుకూలంగా విన్నారు. ధరల ఆధారంగా సంవత్సర సంవత్సరానికి ఎస్టిమేట్స్ మారుతుంటాయి. సిమెంటు బస్తా ధర రూ. 100 లుంటే రెండు మాసాలలో అది రూ. 130 నుంచి 140 వరకు పెరిగింది. ఒకేసారి నలభై రూపాయలు పెరిగింది . ఈవిధంగా ఫ్లక్చ్యువే షన్స్ వున్న పరిస్థితుల్లో ఎప్పటికపుడు మార్పుల గురించి ప్రజలకు తెలియజెప్పే పరిస్థితి వుంటే బాగుంటుందని మా అభిప్రాయం . ఈ ప్రాజెక్టులను పెద్ద మొత్తంలో చేపడుతున్నారు, జల యజ్ఞం, భగీరథ ప్రయత్నమనే పద్ధతిలో పని చేసుకుంటూ పోతున్న పరిస్థి తుల్లో మేము ప్రధానంగా చెప్పదలుచుకున్నదేమంటే, ప్రభుత్వానికి మేము ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసేదేమంటే, మీరు మీపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి సరైన జవాబు చెప్పండి, అనుమానాలను నివృత్తి చేయండి. వాస్తవాలు కావాలి, తప్పులు జరిగితే ఎక్క డున్నాయో వాటిని వివరించి చెప్పండి. మీరు చేసింది కాదు, ఎవరు చేసినప్పటికీ దాన్ని తెలియపరచవలసిన అవసరం వుంది. అధికారులు కూడా చెబుతున్నారు, సిఇగారు చెబితే అన్‌లోడ్ చేశాను, అప్‌లోడ్ చేశానని ఎస్.ఇ.గారు చెబుతున్నారు. టెక్నికాలి టీస్‌కు సంబంధించి జరుగుతున్నటువంటి లోపాల విషయంలో వస్తున్న ఆరోపణలకు సంబంధించి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని, నిజాయితీని నిరూపణ చేసుకోవడానికి ప్రయత్నం చేయాలి. పని చేసినపుడే ఇలాంటి ఆరోపణలు వస్తుంటాయి, పనులు చేయక పోతే ఏమీ రావు. కావున వచ్చినటువంటి అనుమానాలను నివృత్తి చేసుకోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని అభిప్రాయప డుతున్నాం . సిపిఐ పార్టీ తరపున మేము పదేపదే చెబుతూ వచ్చాం . ఇప్పుడు కూడా చెబుతున్నాం . శ్రీపాదసాగర్ ప్రాజె క్టుకు సంబంధించి వచ్చినటువంటి ఆరోపణల్లో వాస్తవాలేమిటి? అవి అవాస్తవాలా? ప్రధాన ప్రతిపక్షం ఇచ్చిన డాక్యుమెంట్స్‌లో వున్న వాస్తవాలేమిటి? ఎస్టిమేట్స్ రాంగా, రైటా, అందులో ఏమైనా తప్పులున్నాయా? , వీటిని ప్రభుత్వం దగ్గర వున్న ఫైల్స్‌తో బేరీజు

వేసుకుని చూడడానికి  ప్రభుత్వమే ఒక సమావేశం ఏర్పాటు చేసి నిజానిజాలు నిగ్గు తేలిస్తే బాగుంటుందని అభిప్రాయపడు తున్నాం .  ఈ విషయంపై రోజుల తరబడి చర్చించుకుంటూ విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకోవడం కాదు.  తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అసలు ఒక్క ప్రాజెక్టు నిర్మాణం కూడా జరగలేదు.  అయితే అప్పుడు అవినీతి జరగలేదా, దేవాదుల ప్రాజెక్టులో జరగలేదా, ఎస్టిమేట్స్ పెంచలేదా? అని విమర్శించడం తగదు, అప్పుడు కూడా అవన్నీ జరిగి వుండవచ్చు .  విమర్శకు ప్రతివిమర్శ చేయడం గాకుండా  వాస్తవాలపైపు ఈరోజు చర్చ జరగాలి.  ప్రభుత్వం ఏమి చేస్తున్నది,  ఇక్కడేమి జరుగుతున్నదో ప్రజలు చూస్తున్నారు, గమనిస్తున్నారు,  తెలుగుదేశం ప్రభుత్వ  హయాంలో  ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి వాళ్ల ఈరోజు ప్రతిపక్షంలో  కూర్చున్నారు. మీరు ఎన్నికల్లో వాగ్దానాలు చేశారు, మీపై ప్రజలకు విశ్వాసం, నమ్మకం వున్నాయి.  మీరు ప్రాజెక్టులు కడతారనే నమ్మకంతో ప్రజలున్నారు.  ప్రజలు  నమ్మారు కాబట్టే  మీరు అధికారంలో కి వచ్చారు, ప్రాజెక్టులు కడుతున్నారు.  అటువంటి పరిస్థితుల్లో  ఆరోపణలు వస్తే, మీ చిత్తశుద్ధి, నిజాయితీ ఏమిటో రుజువు చేసుకోవడానికి, అనుమానాలు నివృత్తి చేయడానికి, వాస్తవాలేమిటో ప్రజల ముందుంచడానికి ప్రయత్నం చేయాలి.  ఎనిమిది కోట్ల పైబడి ప్రజలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నారు,  అలాగే భారతదేశంలో  కోట్లాది ప్రజలు చూస్తున్నారు, పరిస్థితులను గమనిస్తున్నారు .  నేను ప్రధానంగా పదేపదే  ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేదేమంటే పంతాలు పట్టింపులు గాకుండా వీలైనంత వరకు వాస్తవాలేమిటో ప్రజలకు తెలియజెప్పండి.  ఇప్పటికే ఈ శ్రీపాదసాగర్ ప్రాజెక్టుపై నాలుగైదు రోజుల నుంచి చర్చ జరుగుతోంది.  నేను చెప్పేదేమంటే,  1.36 లక్షల ఎకరాలకు సంబంధించి రూ. 1344 కోటల ఎస్టిమేట్స్ అనే అంశం ప్రధానంగా తేలాలి.  ఈ రూ. 1344 కోట్ల ఎస్టిమేట్స్ అన్నది రెండు లక్షల ఎకరాలకు సంబంధించిన ఎస్టిమేట్సా, లేక 1.36 లక్షల ఎకరాలకు సంబంధించిన ఎస్టిమేట్సా అన్న ఒక్కటి తేలితే వాస్తవాలన్నీ బయటకు వస్తాయి.  ఎస్ఇ గారు చేసిన పొరపాటు ఏమిటి, సిఇ గారు ఏమి మార్పులు చేశారన్నది తెలియవస్తుంది.   ఈ  ఫ్యాక్ట్స్ ను దాచి వుంచడం వల్ల ప్రయోజనం ఉండదని  ప్రధానంగా అభిప్రాయపడుతున్నాం .  ఈ విషయాల మీద  ప్రభుత్వం నుంచి సానుకూలమైన  పద్ధతుల్లో జవాబు వస్తుందని ఆశిస్తున్నాం .   ఈ అంశం మీద రోజుల తరబడి చర్చ జరుగుతోంది, ఇంకా అనేక విషయాల మీద మాట్లాడుకోవలసిన అవసరం వుంది.  జల విధానం షార్ట్ డిస్కష్‌లో పెట్టారు.  జలవిధానం అత్యంత ప్రధానమైనది.  ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడు ప్రాంతాలున్నాయి.  అనేక ప్రజా సమస్యల గురించి చర్చించవలసిన అవసరం వుంది.  అందువల్ల ఫ్యాక్ట్స్ ఏమిటో ఒకసారి చెప్పగలిగితే, వాస్తవాలు తెలుసుకోవడానికి ఫైల్స్ , డాక్యుమెంట్సు ఒకసారి పెట్టి పోల్చిచూసుకోగలిగితే ఒక ముగింపుకు రావచ్చు .  నిజాలు బయటకు వస్తాయి.  ఇంకా దీనిపై చర్చ అవసరం లేదు.  వాస్తవాలు తేలితే  ప్రభుత్వానికి కూడా మంచిదని ఈసందర్భంగా తెలియజేస్తున్నాను.   ఈ రకమైన పద్ధతుల్లో  ప్రభుత్వం తన నిజాయితీని నిరూపించుకోవడానికి ముందుకు రావాలని కోరుతున్నాను.  జల విధానం గురించి త్వరలో చర్చ చేసుకోవడం మంచిగా వుంటుంది.  శ్రీపాదరావుగారు అజాత శత్రువు, వివాదాస్పదుడు కాదు.  ఆయన పేరుతో వున్న ఈ ప్రాజెక్టు  వివాదాస్పదం కావడం  కొంచెం బాధ కలుగుతోంది.
మ.12.30

(శ్రీమతి జి.కుతూహలమ్మ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఈ ప్రాజెక్టుకు సంబంధించి త్వరగా ఒక కంక్లూజన్‌కు రావాలని,  వస్తుందని ఆశిస్తూ , ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Madam Panel Speaker, it is quite an ironical issue that has overshadowed both inside and outside the Assembly for almost eleven days. It is also very sad that we have not yet had a discussion neither on a single 304 nor any other short discussion could be taken up. The House also could not take up any demand for discussion. And it is only this issue, which has really overshadowed this House for the last eleven days.

Madam, it was during the question hour on Thursday, the 2nd March, 2006 that the Members from the opposition party made allegations about jacking up the project estimate for Sripada Sagar Stage-II. The next day, the issue figured again when the Telugudesam Party gave an adjournment motion and the same was disallowed. Then the Telugudesam Party stalled the House proceedings. They have also submitted a documentary evidence on the issue to the Hon'ble Speaker. Besides the Telugudesam Party, C.P.I. (M), C.P.I., T.R.S., and our party M.I.M., also demanded for placing the files pertaining to the Sripadasagar Project before the Hon'ble Speaker.

The Hon'ble Chief Minister responded to the matter and rejected the demand made by the opposition parties and stated that no irregularity has taken place and he went away to receive the United States President Mr.George Bush and accompanied him in his visit to Acharya N.G.Ranga Agricultural University. Later on, we were told that the Cabinet discussed this issue and decided to go offensive against the Telugudesam Party charges. Madam, the Hon'ble Chief Minister directed the Minister for Major Irrigation to be ready with all facts and figures about the protest, apparently to turn down the tables on the opposition. According to the reports, the Chief Minister has called for the files relating to the Sripada Sagar Project and went through it.

In the backdrop of the allegations that this august House made on last Monday, we expected the Government to respond to our demand and agree for placing the files before the Speaker and would allow a discussion in the House. However, the Government tried to stonewall the issue. Next day, our party along with other opposition parties gave adjournment motion notice on the issue of increasing the project estimates overnight and awarding the contract. But those were also disallowed. When the opposition parties agitated over the issue, the Hon'ble Minister for Legislative Affairs, Sri Rosaiah Saheb told the House that under the Right to Information Act, the opposition parties should apply for the files and the Government denied to place the files before the Speaker.

This Government talks about the Right to Information Act as they are putting all the files and information of various departments on the State Government websites viz., "aponline.com, apgov.in". Most of the Government Departments have their own websites but the present Government has closed down the Irrigation and Command Area Development Department's website that existed during the previous government's regime. Why this government has closed down I & CAD Department's website? Why this government shut down the I & CAD Department's website? Under the Right to Information Act, various departments have placed their information on the websites for the knowledge of the general public. But surprisingly, the Irrigation and Command Area Development Department has not put any information for the public under the Right to Information Act. In such a situation, where do we get this information from? Only some information is provided about the functioning of the central designs as also the organization of Irrigation and Command Area Development Department. This is how the government is treating the important subjects like irrigation for which a massive outlay of

Rs.10000 crores is earmarked in the State Annual Plan for the year 2006-07. Any one getting online information about the I & CAD Department is a big joke. We have also insisted for a proper response from the Government but instead, we were suspended from the services of the House for two days. It is so unfortunate that instead of listening to our demands, the ruling party with their absolute majority had thrown us out. The ruling party while resorting to this action did not see any distinction between the real opponents and the alliance. We all i.e., C.P.I. (M), C.P.I., M.I.M., T.R.S. and the Congress party fought 2004 general elections together against the communal forces. But I am sorry to say that we were all treated just like other opposition party. Instead of taking us into confidence and clearing the doubts about escalating project cost by Rs.400 crores, the ruling party simply suspended all the allied parties from the service of the House.

After suspending the Members of opposition parties, both the Legislative Affairs Minister and the Chief Minister took the mike and launched a tirade against us. They made no distinction between the main opposition and the other parties. We were clubbed with the Telugudesam Party and the Chief Minister made us the Telugudesam Party allies in his verbal attack. Madam, it was very sad. Being an ally, it does not mean that we will turn a blind eye as to what is happening around us. No, we cannot remain blind, we cannot remain deaf and we cannot remain dumb of what is happening in the state. At the same time, in any political line up, it is for the party in majority to show large heartedness to carry the small parties with them.

After suspension, the Telugudesam Party and T.R.S., have organized their own protest and our party and left parties staged our own protest. Next day, the suspension was not revoked as usual and we were kept out of House. All the opposition parties made a march upto Dr. B.R. Ambedkar Statue located at Tank Bund. Once again, the Chief Minister spoke to the media and launched a tirade against us and accused that all the parties are blackmailing the Government and holding the House to ransom. We were really shocked at the language used by the Hon'ble Leader of this august House. The Hon'ble Chief Minister made a statement, which says that in democracy it is the majority that rules and the minority parties do not have voice. What is that statement? Democracy means giving respect to the views of smaller parties also. I would say that it is not the hallmark of democracy and stifling the voice of opposition amounts to dictatorship. If the Chief Minister thinks that only the will of majority party prevails in the Assembly and others do not matter, then there is no need of this House. Just like the Telugudesam Party, which had abolished the Legislative Council, the Congress should also approach the Central Government to abolish the Legislative Assembly. The opposition parties cannot remain as mute spectators to the will of the majority party. We do not want such a House. Again, if the Government thinks that opposition parties should take recourse for Right to Information Act to seek information on major deals involving hundreds of crores of rupees of tax payers money, then where is the need for a forum for discussion? Madam, we have question hour and in question hour we ask

questions. Then again a question arises. Why should we put questions because we have Right to Information Act? I would say that this is not a right practice.

Coming to the opposition charges and the Government's response that was spelt out in the form of a note on Sripada Sagar Project, which was circulated by the Government, I would like to make few observations. There are lots of papers, which need to be discussed because lots of allegations have been made. I would not go into the details and say whether it is true or false, right or wrong, signed or unsigned but we were given a note, on which there is no signature and there is no name at all. Whatever it is, it is fine. But the question arises as to why there be an escalation and why it has been increased. When the Hon'ble Minister raises to give his reply, I would like to know whether there is any increase in the width, was there any increase in the length, was there any increase in depth or was there any increase in steel, resulting in the cost escalation. This has to be made very clear. I do not know but there are many papers and I have also a booklet with me and one estimate says the cost as Rs.1366 crores and another estimate says the cost as Rs.1757.18 crores. And also, there are lots of other documents available here, which need to be addressed. Further, I am also having the documents given by my Hon'ble Friends from the opposition parties.

SRI N. RAGHUVEERA REDDY: Don't believe them.

SRI AKBARUDDIN OWAISI: I am coming to it. I was given papers by my friends from the opposition parties and that is the reason why all parties i.e., C.P.I. (M), C.P.I., and M.I.M., are demanding for the files to be placed before the Hon'ble Speaker. Madam, let all the files be placed before the Speaker, let all the political parties decide and people know whether it is right or wrong. This is what is pointed out in these books. I do not know as to what is right and what is wrong.

(Interruptions from Sri N. Raghuveera Reddy)

On behalf of our Minister, I request the panel speaker that he may be given a chance.

మ. 12.40

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి: అధ్యక్షా, అక్బర్ చాలా తెలివైన వాడు. కాని, ఈమధ్యలో ఎందుకనో మరి వారి (తెలుగుదేశం) ట్రాప్‌లో పడిపోతున్నాడు. ప్రపంచం అంతా నవ్వినా ప్రతిపక్షనాయకుడు నవ్వరు కాని, ఈరోజు అక్బర్ మాట్లాడుతుంటే మాత్రం నవ్వుతున్నారు. ఆ నవ్వు ఎక్కువ సేపు ఉండదు మేడమ్. అవన్నీ ఫేక్ అని, దొంగ డాక్యుమెంట్స్ అని, తప్పుడు డాక్యుమెంట్లు అని ఖచ్చితంగా మేము నిరూపించడానికి రెడీగా ఉన్నాము. 100% నిరూపిస్తాము. We will not run away. వాళ్ల మీద ఏమి చర్యలు తీసుకోవాలో కూడా సజెస్ట్ చేయమని అక్బర్‌ని కోరుతున్నాను.

ఛైర్‌పర్సన్: నవ్వు ఆరోగ్యానికి మంచిదే కదా!

SRI AKBARUDDIN OWAISI: Madam, Sri Raghuveera Reddy has said that when Akbaruddin is speaking, the Hon'ble Leader of Opposition is laughing and smiling. This is what is M.I.M. Wherever we go, they laugh. When we go with them (addressing Telugudesam Party) the Congress will laugh and when we go with Congress then they (addressing Telugudesam Party) would laugh.

As per the note given to us, on 1st January, 2005, the Irrigation Department submitted the line estimate for Rs.935 crores for Stage I, Phase I of Sripadasagar Project for creating irrigation potential of 1.36 lakh acres. Subsequently, on 19th January, 2005 a tender notice was issued for Stage II, Phase I for providing irrigation facilities to 1.36 lakh acres. But on 1st February addendum was issued to develop two lakh acres under the same phase. Mean while, an estimate of Rs.1366 crores was prepared for creating irrigation potential of 1.36 lakh acres, for which technical bids were opened on 15th March. On the same day, the Superintending Engineer uploaded the internal benchmark valuing Rs.1344 crores. But the Government does not know as to how these figures were uploaded when the Superintending Engineer himself submitted an estimate of Rs.1757 crores for creating irrigation potential of two lakh acres. The story takes a curious turn from this point. According to the notes circulated by the Minister, the Superintending Engineer turned out to be the villain of the peace. The details of enquiry and details of all the officers were given to us. That is fine. But on the basis of enquiry report, the Chief Minister has directed the Principal Secretary, I & CAD Department to transfer the S.E., to a non-focal post. I do not understand what is meant by non-focal point. But we have told that the Superintending Engineer was transferred to the Office of Commissioner, Godavari Water Utilization Authority. Is this Godavari Water Utilization Authority is a non-focal point for the government? I really do not know.

As per the sequences quoted from the note, after the Chief Engineer submitting an estimate of Rs.1757 crores for creating irrigation potential of two lakh acres, the Government accorded administrative approval for Rs.1689 crores in August, 2005 for Stage II, Phase I. The Hon'ble Lok Ayuktha also has called for certain information based on newspaper reports and the case is still under enquiry. It is quite clear that the Government has found a scapegoat in which the then Superintending Engineer made a mistake in preparation of estimates and award of contract for Sripadasagar Project. It is also very surprising that when the debate is going on, the Contractors' Association gave a statement in the newspaper saying that there are no irregularities. Madam, the newspapers have carried photographs of all departmental officers sitting when the tenders were opened and drinking liquor. I have newspapers that carried photographs. It is so sad.

(Interruptions from Sri N. Kiran Kumar Reddy)

There are procedural irregularities also because it is evident from the facts that administration approval was accorded for the enhanced estimates after the lapse of four and half months, whereas the Government awarded the contract in April, 2005.

SRI N. KIRAN KUMAR REDDY: I request my young friend to send those documents/photographs to the Government so that if it is true some action can be taken. Because, we do not know from which tenders and from which papers he is quoting. If it is found true then the Government can take some action on that. I request you to kindly send it through the Hon'ble Speaker to the Government.

మ 12.50

SRI AKBARUDDIN OWAISI: Already papers have been sent by the Main Opposition Party. Mr. Devender Goud has given.

SRI N. KIRANKUMAR REDDY: No. No. Where is that they were drinking while opening a tender? If they had sent, you can't quote from them. If you feel it, you can quote. I request you if there is any such thing, please send it so that appropriate action can be taken.

SRI AKBARUDDIN OWAISI: I will give the photographs. They came in Vaartha News Paper. I am sending one of my Partymen to get them. I will show you them.

There have been procedural irregularities. It is evident from the fact that the administrative approval for the enhanced estimate was accorded four and a half months after the Agreement was concluded with the Contractor in April, 2005. Fine. If what I say is wrong, the Hon'ble Opposition Party has come up. I was seeing in the papers. I also heard them saying that they would complete the project in the old estimate ie., Rs.1366.00 crores. I would like to know from the Government whether any contractor comes forward to take up the project with Rs. 1366.00 crores. Will the Government allot them and save money? The Mobilisation Advance of Rs. 42.00 crores was paid to the contractor in September, 2005. It is obvious that the administrative approval was obtained only after the contractor started insisting on payment of mobilisation advance. The administrative approval should have been obtained before the tenders were called for. But this was not done.

The Annexure throws me light on the alleged mis-deeds of the then Superintending Engineer rather than the process of updating the estimates and award of contract of Sripada Sagar Phase-II Stage-I work. Even after going through the detailed Note and the Annexure, we can't take out anything about the justification for the hike in the estimate and the correctness of procedure followed for the award of the tenders. It is so sad that in the Note so many times the name of the Hon'ble Member of this House Sri Devender Goud was mentioned and the language too used was not appropriate. We are here to have a discussion. We are here to have a health debate. We are here to appreciate the right and to oppose the wrong, but the language should be maintained. It was very sad to see that the language and the way in which Mr. Devender Goud was addressed.

On 2nd of March the Government has not been able to convince all our doubts about the issue. In fact some more doubts have crept into the mind after seeing the Note. I would come on record. We expected that the Government would come with all the facts and figures to vindicate its claim that there has been absolute transparency in the award of contract and that there is every justification for revising the cost estimate for the project. But that was not done. There are so many other things which I want to know when the Hon'ble Minister gives reply.

I once again request the Government to place all the files relating to Sripada Sagar before the Hon'ble Speaker for perusal by all the political parties to get at the truth of the issue. We don't want the Government to pre-judge our response after we see the files. After going through the files we may feel whether the Government is justified and whether there is prima facie evidence in what the Main Opposition Party had alleged about the issue. We have an open mind on the issue. Let the

Government come clean on this tabling the files for perusal in stead of standing on false prestige and creating unnecessary doubts in the minds of the general public.

I thank you very much for giving me this opportunity.

శ్రీ జి. కిషన్ రెడ్డి:- అధ్యక్షా, శ్రీపాదసాగర్ ప్రాజెక్టు నిర్మాణం పైన ఇంత రచ్చ జరగడం అందులో రు.400 కోట్లకు అవినీతి చోటు చేసుకోవడం నిజంగా స్వర్గీయ శ్రీపాదరావు గారి ఆత్మ ఘోషిస్తూ ఉంటుంది. లక్షా 36 వేల ఎకరాలకు సాగు నీరు అందించే విధంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు లైన్ ఎస్టిమేషన్ మొదట రు.933 కోట్లుగా ఖరారు చేశారు. గోదావరి సాగునీరురెండు లక్షల ఎకరాలకు పెంచుతూ ప్రాజెక్టు అంచనాలను రు.1343 కోట్లగా సవరించారు. ఆ తరువాత అంచనాను కేవలం 48 గంటలలో రు.1725 పెంచడం అన్నదానికి కారణం ఏమిటి? ఈ 48 గంటలలో ఏమి జరిగింది? అంచనాలను పెంచాలనే ప్రతిపాదన ఎవరు చేశారు? అంచనాలను ఓ.కె చేస్తూ ఎవరు నిర్ణయం తీసుకున్నారు? ఎవరు ఎక్కడ సంతకాలు పెట్టారు? ఈ పెంపు సమర్థనీయమైనదని రుజువు చేసే ఆధారాలు ఈ ప్రభుత్వం ఏమైనా చూపిస్తున్నదా? ఈ ప్రశ్నలకు గత ప్రభుత్వం పది రోజులుగా అసెంబ్లీలోనూ బయట చర్చ జరుగుతున్నప్పటికీ కూడా సమాధానం చెప్పలేకపోతున్నది? తెరవెనుక ఈ సంఘటనకు సూత్రధారులు ఎవరు? ఈ భేతాళ ప్రశ్నలకు సమాధానం చెప్పే విక్రమార్కులు ఎవరు? ఈ ప్రాజెక్టు పైన లోకాయుక్త సుమోటోగా తీసుకొని కేసును రిజిస్టర్ చేసిన విషయం వాస్తవమేనా? ఇప్పుడు లోకాయుక్తలో కేసు పెండింగ్‌లో ఉన్న విషయం వాస్తవమా, కాదా? గోదావరి బేసిన్ డైరెక్టర్ ఆదరాబాదరాగా ఎస్.ఇ దగ్గర ఉన్న ఫైల్స్‌ను ఎందుకు సీజ్ చేశారు? అధికారులకు కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ లేదా? ఎస్.ఇ కానీ సి.ఇ గాని గోదావరి బేసిన్‌డైరెక్టర్ గాని ప్రిన్సిపాల్‌సెక్రటరీ గాని, అడ్వైజర్, మంత్రి గారు, సి.యం గారు ఏమి చేస్తున్నారు? ఎవరు రెస్పాన్సిబుల్? ఈ రకంగా ఎస్టిమేషన్స్ 48 గంటలలో మారడానికి కారణం ఏమిటని ప్రశ్నిస్తున్నాను. ఎవాల్యుయేషన్‌కమిటీ ఏమి చేస్తున్నది, హై పవర్ కమిటీ ఏమి చేస్తున్నది. ఈ రెండు కమిటీలకు టెండర్ ప్రాసెస్ వెళ్లలేదు. ఏజెన్సీ ఫెయిల్ అయ్యిందా అన్నవిషయాలను ప్రభుత్వం చెప్పవలసిన అవసరం ఉంది. సి.ఐ ఇండియాని బై పాస్ చేసి, బెంచ్‌మార్క్‌ను ఛేజ్ చేస్తూ ఎస్.ఇ లోడ్ చేశారని చెప్పారు. సి.ఐ ఇండియా సిఇ చెబితే కానీ మాకు తెలియలేదు అని మంత్రి గారు చెప్పారు. ఇది పచ్చి అబద్ధం. దేవాదుల ప్రాజెక్టు పైన తెలుగుదేశం పార్టీ వారు టెండర్స్ ఈ యొక్క ఎస్టిమేషన్స్ పొరపాటు జరిగాయి కాబట్టి మేము కూడా చేస్తాము అంటున్నారు. సి.యం గారు ప్రసంగిస్తూ దేవాదుల డబ్బు చంద్రబాబునాయుడు చెల్లిస్తారా అని ప్రశ్నించారు. అంటే, వారు అక్రమాలు చేశారు, మేము చేస్తామని అర్థం వచ్చే విధంగా చర్చ జరిగింది. దానికి కూడా ఈరోజు ప్రభుత్వం చెప్పవలసిన అవసరం ఉంది. ఈ సభకు ఇచ్చిన నోట్‌లో ఈనాడు పేపర్‌కు సంబంధించి కూడా నోట్ పెట్టారు. ఆగష్టు, 10న ఈనాడులో ఇవన్నీ రావడం జరిగింది. 48 గంటలు కాదు అని అన్నారు. ఇది తెలుగుదేశం పార్టీ చెబుతోందని అన్నారు. గత సంవత్సరం ఆగష్టులో చాలా డీటెయిల్డ్‌గా ఈనాడు పేపర్‌లో రాస్తే ఈ ప్రభుత్వం ఏమి చేస్తున్నది, మంత్రి గారు ఏమి చేస్తున్నారు? సి.యం గారు ఏమి చేస్తున్నారు? ఈరోజు రెవ్యూ చేశాము, సేమ్ ఆఫీసర్ అని చెప్పారు. కాని, ఇందులో చాలా క్లారిటీగా 48 గంటలలో టెండర్ మారిందని చెప్పినప్పుడు ఈ టెండర్ విషయంలో పునరాలోచన ఎందుకు చెయ్యలేదు? ఇది ఒక మాయాజాలం. ఇది నేను చెబుతున్నది కాదు. ప్రభుత్వం సరఫరా చేసిన కాగితాలలో ఇవన్నీ ఉన్నాయి.ఈనాడులో వచ్చిన డీటెయిల్స్ ఏ రకంగా పొరపాటు జరిగింది అనే విషయాలు రు.3080 కోట్లు బహిరంగంగా దోపిడీ జరిగింది, కాంట్రాక్టర్లకు అనుగుణంగా అంచనాలు పెరిగాయి, పైస్థాయిలో ఒత్తిడులు వచ్చాయని ఈనాడు పేపర్‌లో వచ్చింది.

మ 100

ముఖ్యమంత్రిగారి ఆఫీసులో రెవ్యూ చేస్తున్నట్లు చూపించారు తప్ప ' ఈనాడు' లో వచ్చిన న్యూస్‌కు సరియగు సమాధానం ముఖ్యమంత్రి ఆఫీసు నుండి యివ్వని విషయం తెలియజేస్తున్నాను. ఈనాడు కంపెనీస్ అడ్వర్‌టైజ్‌మెంట్ యిచ్చాయి. ఇది కంపెనీ సమస్య కాదు, కమిషన్ సమస్య. ఈ కంపెనీలపై చేసే ఆరోపణలు కాదు, ప్రభుత్వంలో చేస్తున్న పొరబాట్లపై ఆరోపణలు చేస్తున్నాను. అంచనాలు రు. 400 కోట్లకు అదనంగా ఎట్లా పెరిగాయో చర్చ జరుగుతోంది. ఈ

విషయంలో ప్రభుత్వం స్పష్టంగా జవాబు చెప్పాలని కోరుతున్నాను. కిక్ బ్యాక్స్ విషయంలో , టెండర్స్ ప్రొసీజర్, అంచనాల విషయంలో ప్రధానంగా ప్రభుత్వం జవాబు చెప్పవలసిన అవసరం వుంది. టెండర్ ఆమోదించింది గత 31 మార్చ్ నాడు. తరువాత మూడు రోజుల్లోనే ఎగ్రిమెంట్ చేసుకున్నారు. ఆదివారం, అర్థరాత్రి పూట ఎగ్రిమెంట్ చేసుకోవలసిన అవసరం ఏమి వచ్చింది? 03.04.05 తేదీ ఆదివారం . ఏమి కొంప మునిగందని టెండర్‌ను ఆమోదించిన తరువాత ఆదివారం అర్థరాత్రి ఎగ్రిమెంట్ చేసుకోవలసిన అవసరం ఏర్పడింది? ఎగ్రిమెంట్‌కు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఆగస్టులో వచ్చింది. రు. 42 కోట్లు మొబిలైజేషన్ అడ్వాన్స్ యిచ్చారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు రెండవ దశకు రు. 1344 కోట్లు అంచనా వ్యయం వున్న దాన్ని రు. 1737 కోట్లకు పెంచడం ద్వారా రు. 400 కోట్లు అదనంగా పెంచినట్లయింది. ఆ రు. 400 కోట్లప్రజా ధనం ఎక్కడికి పోయింది? ఎందుకు దుర్వినియోగం చేస్తున్నారని, ఎవరు తీసుకుంటున్నారని తమ ద్వారా అడుగుతున్నాను. ప్రతిపక్షాలు అడిగితే రు. 400 కోట్లు దుర్వినియోగం జరగలేదని అంటున్నారు. మీ దగ్గర పొరబాటు జరక్కపోతే, మీలో నిజాయితీ వుంటే గౌరవ సభాపతి సమక్షంలో ఫైల్స్ ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నిస్తున్నాను. ఫైల్స్ తమ ముందు పెట్టడానికి ఎందుకు జంకుతున్నారు? సమాచార హక్కును గురించి మరొకవైపు రోశయ్య గారు మాట్లాడుతున్నారు. సమాచార హక్కు అంటే అసెంబ్లీలో ఫైల్స్ పెట్టే విషయం పొందుపరచలేదు కాబట్టి ఫైల్స్ పెట్టలేకపోతున్నాము అని అర్థం వచ్చే విధంగా రోశయ్య గారు మాట్లాడుతున్నారు. ఈనాడు సమాచార హక్కు సామాన్య ప్రజలకు కూడా వున్నందున వారికి కూడా సమాచారం యిస్తూన్నారు. రాష్ట్రంలోని 7 కోట్ల ప్రజలు ఎన్నుకున్న శాసనసభ్యుల ముందు, శాసనసభలో ఫైల్స్ పెట్టడానికి ఈ ప్రభుత్వం ఎందుకు వెనుకంజ వేస్తున్నదో చెప్పవలసిన అవసరం వుంది. రాజ్యాంగంలో కూడా చాలా స్పష్టంగా వుంది. ప్రజా ప్రతినిధులతో కూడిన అంశాలలో సభలో ప్రభుత్వం చేసిన పొరబాట్లను ఎండగట్టడం అనేది ప్రతిపక్షాల కర్తవ్యం . వేల కోట్ల రూపాయలతో ప్రారంభించిన జల యజ్ఞంలో తిమింగలాలు జొరబడ్డాయి. అనేక ప్రాజెక్టులకు సంబంధించి పొరబాట్లు జరుగుతున్న విషయం, ప్రతిరోజు పేపర్లలో చూస్తున్న విషయం , వివరాలతోసహా వస్తున్న విషయం అందరికీ తెలుసు. ప్రభుత్వం తప్పించుకోలేదు. ఫైల్స్ పెట్టే సాంప్రదాయం లేదని వారు అంటున్నారు. గతంలో విద్యుచ్ఛక్తికి సంబంధించిన ఎగ్రిమెంట్స్ విషయంలో యిదే సభలో గత ప్రభుత్వం ఫైల్స్ పెట్టిన విషయం ప్రభుత్వం ఆలోచించాలి. ఈనాడు పేపర్‌లో యాడ్ వచ్చింది. ఈ యాడ్ ఈనెల 9వ తేదీనాడు వచ్చింది. ఆ పేపర్ యాడ్ శాసనసభను వెక్కిరిస్తున్నట్లుగా వుంది. శ్రీపాదసాగర్ ఫేజ్ 2 కు సంబంధించి పర్ టియంసి వాటర్ కాస్ట్ రు. 144 కోట్లు. దేవాదుల స్టేజ్ వన్‌కి సంబంధించి మూడు సంవత్సరాల క్రితం చేసిన ఎస్టిమేట్స్ ప్రకారం పర్ టియంసి వాటర్ కాస్ట్ రు.162 కోట్లు. పేపర్‌లో డిటెయిల్స్ యిచ్చారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేవాదుల ఫేజ్ 2 కి సంబంధించి పర్ టియంసి కాస్ట్ రు. 252 కోట్లు . ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వేసిన అంచనాలకు సంబంధించి శ్రీపాదసాగర్, దేవాదుల ఫేజ్ 2 కి సంబంధించి రు. 108 కోట్లు పర్ టియంసి తేడా వుందంటే కారకులు ఎవరు? ఈ యాడ్ చూడండి. ' మీరు చాలా పిచ్చి వారు. రు. 400 కోట్లు తేడా శ్రీపాదసాగర్‌లో వచ్చిన విషయం మాట్లాడుతున్నారు తప్ప దేవాదుల విషయం మాట్లాడడం లేదు. ప్రజాధనం దుర్వినియోగం జరుగుతోంది' అంటూ పేపర్లో క్లియర్‌గా అయినా యిండైరెక్ట్‌గా వచ్చింది. '' It can be seen from the above, the cost of lifting this water in Sripadasagar is lower than the cost of Devadula - I sanctioned three years back and Devadula - II sanctioned recently " అంటే ఏమిటి అర్థం? 'గత మూడు సంవత్సరాల క్రితం శాంక్షన్ చేసినటువంటి దేవాదుల ఫేజ్ వన్‌కు చేసిన శాంక్షన్ కంటే దేవాదుల ఫేజ్ టు కి ప్రతి టియంసి వాటర్‌కి ఎక్కువ ఎస్టిమేట్ వేసి ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ వుంటే అసెంబ్లీలో మీరు మాట్లాడడం లేదు. ఎల్లంపల్లి గురించే మాట్లాడుతున్నారు. అందులో రు. 400 కోట్లు మాత్రమే దుర్వినియోగం జరిగింది. దేవాదుల విషయంలో అంతకంటే ఎక్కువగా వందల కోట్ల దుర్వినియోగం జరిగింది' అనే అర్థం వచ్చేటట్లు పేపర్ యాడ్ యిచ్చారు. ప్రభుత్వం జవాబు చెప్పవలసిన అవసరం వుంది. అదేవిధంగా ఈనాడు రాష్ట్ర మంత్రివర్గం కాని లేదా ప్రభుత్వం కాని ఈ చట్టసభకు,సభ్యులకు జవాబుదారీ అనే విషయం ప్రభుత్వం గుర్తు వుంచుకోవలసిన అవసరం వుంది. మీకు మెజారిటీ వుండవచ్చు. కానీ ఈ చట్టసభకు, శాసనసభ్యులకు మీరు జవాబుదారీ అనే విషయం ఈ ప్రభుత్వం విస్మరిస్తున్నది. ప్రజాప్రతినిధులమైన మనం మనలను ఎన్నుకున్న ప్రజలకు జవాబుదారీ అనే విషయం మనం గుర్తు వుంచుకోవలసిన అవసరం వుంది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఈరోజు ప్రశ్నలకు జవాబు చెప్పడం లేదు.

తమకు జవాబుదారీ తనం వుందనే విషయం గుర్తు వుంచుకోవడం లేదు. ప్రతిపక్షాలు ప్రశ్న వేస్తే మీరు తిరిగి ప్రశ్న వేస్తారు. ప్రశ్నకు ప్రశ్న జవాబు కాదు. కాంగ్రెస్ పార్టీ గత రెండు సంవత్సరాలుగా ప్రశ్నకు ప్రశ్నే లక్ష్యంగా పెట్టుకున్నారు తప్ప ప్రశ్నకు జవాబు చెప్పడం లేదు. ప్రతిపక్ష పార్టీ ప్రశ్న వేస్తే ' మీరు ఏమి చేశారు? రెండు సంవత్సరాల క్రితం ఏమి చేశారు? ఐదు సంవత్సరాల క్రితం ఏమి చేశారు?దేవాదుల ప్రాజెక్టు విషయం ఏమిటి? ఫలానా ప్రాజెక్టుల విషయం ఏమిటి? ' అనడం , ప్రశ్నకు తిరిగి ప్రశ్న వేయడం చేస్తున్నారు. ప్రశ్నకు ప్రశ్న ఎప్పటికీ జవాబు కాదు. చట్టసభల్లో ప్రశ్న వేస్తే జవాబు చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. యస్ఇ పొరబాటు చేశారు అని సమర్థించుకుంటున్నారు. ఈ యస్ఇ ఎవరు? వారు ఈ గవర్నమెంట్‌లో పార్ట్ అండ్ పార్సిల్ కాదా? యస్ఇని బలిపశువును చేయాలని అనుకుంటున్నారు. ఈ పవిత్రమైన సభలో యస్ఇకి పిచ్చిపట్టింది అని స్టేట్‌మెంట్ యిచ్చారు. ఈ పిచ్చి పట్టిందంటున్న యస్ఇని మరొక విభాగానికి, టెండర్ ప్రాసెసింగ్ విభాగానికి ట్రాన్స్‌ఫర్ చేశారు. ఒక విభాగంలో వున్నప్పుడు పిచ్చి పట్టిన యస్ఇని మరొక విభాగానికి ఎలా ట్రాన్స్‌ఫర్ చేస్తారు? ఆవిధంగా రిటెన్‌గా ఎలా జవాబు చెప్పారు? ప్రభుత్వం కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ వహించడానికి సిద్ధంగా లేదు. యస్ఇ, సిఇ, ప్రిన్సిపల్ సెక్రటరీ, ఇతర సంబంధిత అధికారులు ఎవరు పొరబాటు చేసినా ఇది ప్రభుత్వానికి సంబంధించిన కలెక్టివ్ రిస్పాన్సిబిలిటీ. ఆ రకంగా యస్ఇని బలిపశువును చేసి మీరు తప్పించుకోవడానికి వీలులేదు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి అసెంబ్లీపై విశ్వాసం వుందా? ముఖ్యమంత్రిగారికి స్పీకర్ గారిపై విశ్వాసం లేదా? ఇప్పటికి అసెంబ్లీలో చర్చపెట్టి దాదాపు పది రోజులు అవుతోంది. ప్రభుత్వం ఫైల్స్‌ను స్పీకర్ ముందు పెట్టి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవడానికి ప్రభుత్వం ఎందుకు ప్రయత్నం చేయడం లేదు? అవినీతి జరగలేదని, అక్రమాలకు తావు లేదని,టెండర్ ప్రక్రియలో పొరబాటు జరగలేదని ప్రభుత్వం భావిస్తే ఫైల్స్ గౌరవ సభాపతి ముందు పెట్టడానికి ఎందుకు నిరాకరిస్తోంది? సభాసమయాన్ని కాలయాపన ద్వారా ప్రభుత్వం ఎందుకు వృధా చేస్తున్నదో జవాబు చెప్పవలసిన అవసరం వుంది. మీకు సిన్సియారిటీ వుంటే, అవినీతి జరగలేదని నమ్మకం వుంటే, యింత పవిత్రమైన సభా సమయాన్ని ఎందుకు దుర్వినియోగం చేస్తున్నారు? ఫైల్స్ పె ట్టే విషయంలో ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు? ముఖ్యమంత్రి, ప్రభుత్వం ఆత్మపరిశీలన చేసుకొని ఈ యిస్యూలో స్పందించవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు రైట్ టు యిన్‌ఫర్మేషన్ వచ్చిన తరువాత కూడా ఫైల్స్ సభ ముందు పెట్టవలసిన అవసరం లేదని ప్రభుత్వం చెబుతోంది. ఏడు కో ట్ల ప్రజలచే ఎన్నుకోబడిన శాసనసభ్యులమైన మాకు ఫైల్స్ సభ ముందు పెట్టమని అడిగే హక్కు వుంది. తమరు గౌరవ సభాపతిగా ప్రభుత్వాన్ని ఆమేరకు ఆదేశించవలసిందిగా కోరుతున్నాను.

మ.1.10

అదే విధంగా దేవాదుల ప్రాజెక్టు అంచనాల కంటే ఎల్లంపల్లి ప్రాజెక్టు అంచన చాలా తక్కువని మీరు సమర్థించుకుంటున్నారు. దేవాదుల కాని, ఎల్లంపల్లి కాని, పులిచింతల కాని, ఏ ప్రాజెక్టు అయినప్పటికీ కూడా అంచనాల్ని ఎవరు నిర్ధారిస్తున్నారో చెప్పవలసిందిగా కోరుతున్నాను. కంట్రాక్టర్లు నిర్ధారిస్తున్నారా లేక ఏదైనా సైంటిఫిక్ మెథడ్ ఉందా? దేని ఆధారంగా అంచనాలు రూపొందిస్తున్నారు? ఈనాడు అధికారులు, కంట్రాక్టర్లు గెస్ట్ హౌజ్‌ల్లో కూర్చొని అంచనాలు రూపొందిస్తున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సంబంధించి మూడు రోజులకు ఒకసారి, మూడు నెలలకు ఒకసారి చొప్పున మూడుసార్లు అంచనాలు మార్చారు. ఒకసారి లైన్ ఎస్టిమేట్ అని 900 కోట్ల రూ.లు, ఆ తరువాత 1300 కోట్ల రూ.లు అని, ఆ తరువాత 1700 కోట్ల రూ.లు అని అంచనాలు మార్చారు. ఈ కోట్లు అన్నీ ఎవరివి? ఇదంతా ప్రజా ధనం. ప్రజాధనానికి మనమంతా ధర్మకర్తలం మాత్రమే. ముఖ్యమంత్రిగాని, మంత్రులు గాని, శాసనసభ్యులు గాని ప్రజాధనానికి ధర్మకర్తలుగా మాత్రమే ఉండాలి తప్ప, దానిని దుర్వినియోగం చేయడం గాని, లేదా దుర్వినియోగం చేస్తుంటే చూస్తూ కూర్చోడవం గాని చేయడం న్యాయం కాదు. అది సహించరాని విషయము. దేవాదుల ప్రాజెక్టు అంచనాల కంటే ఎల్లంపల్లి ప్రాజెక్టు అంచనాలు తక్కువగా ఉన్నాయని ప్రభుత్వం వితండవాదం చేస్తోంది. అయితే అంచనాలు సరిగా ఉన్నాయా లేదా, అబ్‌నార్మల్‌గా ఉన్నాయా లేదా ప్రభుత్వం చూడటం లేదు. మీరు Third Party estimation వేయించడం లేదు. కంట్రాక్టర్లు వేస్తున్న అంచనాలనే మీరు అప్రూవ్ చేస్తున్నారు. ఒకవైపు లక్షల కోట్ల రూ.ల వ్యయంతో సాగునీటి ప్రాజెక్టులు చేపడుతున్నారు, ఈ సంవత్సరం బడ్జెట్‌లో పది వేల కోట్ల రూ.లు కూడా

పెట్టారు. కాని కంట్రాక్టర్లు వేస్తున్న ఎస్టిమేట్స్‌ను ప్రభుత్వం అంగీకరిస్తోంది. ఇది చాలా అన్యాయం. ప్రభుత్వం మీ ముందు ఫైల్స్ పెట్టాలి. అన్ని ప్రాజెక్టులకు Third Party estimation వేయించాలి. అలా చేసినట్లయితే ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి మీకు తెలుస్తుంది. Who is accountable for this? ప్రజా ధనానికి జవాబుదారీ ఎవరో ప్రభుత్వం చెప్పాలి. 13-11-2005వ తేదీన గోదావరి ఖనిలో ఎల్లంపల్లి ప్రాజెక్టుపైన బహిరంగ చర్చ జరిగినపుడు, బిజెపి పార్టీ ప్రతినిధి ప్రభాకర్‌గారు ఆ చర్చలో పాల్గొని, పేపర్లు అన్నీ ఆనాడే ఇచ్చి, దీనిపై సిబిఐ ఎంక్వయిరీ వేయమని డిమాండ్ చేయడం జరిగింది. అప్పుడు అడ్వయిజర్ సీతాపతిరావుగారు ఏమి చెప్పారంటే, సిబిఐ ఎంక్వయిరీకి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఆనాడు చర్చను అర్ధాంతరంగా ముగించారు. ఆరోజున పేపర్స్‌ను, సి.డి.లను కూడా చూపించడం జరిగింది. అయితే ఆనాడే చర్చలో ఎందుకు మీరు లేవనెత్తలేదంటూ ప్రభుత్వం ఇప్పుడు శాసనసభకు సమర్పించిన స్టేట్‌మెంట్‌లో పేర్కొనడం హాస్యాస్పదంగా, వాస్తవ విరుద్ధంగా ఉంది.

మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము-- మీ దగ్గర ఫైల్స్ పెట్టాలి. టెండర్లన్నీ రద్దు చేయాలి. థర్డ్ పార్టీ ఎస్టిమేషన్ వేయించాలి. ఎల్లంపల్లి ప్రాజెక్టు అంచనాల విషయంలో అవినీతి ఆరోపణలు వచ్చిన దృష్ట్యా, మూడుసార్లు అంచనాలు మార్చిన దృష్ట్యా, హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత ఎంక్వయిరీ జరిపించవలసిందిగా బిజెపి తరఫున డిమాండ్ చేస్తున్నాము.

ఛైర్‌పర్సన్ : రాములుగారు మాట్లాడండి...

SRI AKBARUDDIN OWAISI: Madam, when I was speaking on this issue, Sri N. Kiran Kumar Reddy talked about the relevant documentary evidence. Here are those papers. Since it is in telugu, I cannot read. Some photographs in which some of the officers were taking liquor while opening the tender documents. I hope Dr. N. Janardhan Reddy may assist me in reading that news-paper clipping.

ఛైర్‌పర్సన్ : పేపర్ పంపించండి.

(ఈ దశలో డా.ఎన్. జనార్ధనరెడ్డి తాను ఆ పేపర్ కటింగ్ చదివి వినిపిస్తానని చెప్పి తీసుకున్నారు)

ఛైర్‌పర్సన్ : అక్బర్‌గారూ, మీరు ఆ పేపర్ కటింగ్ నాకు పంపించండి. వారికి (తెలుగుదేశం పార్టీ ) అవకాశం వచ్చినపుడు వారు చదివి వినిపిస్తారు.

(డా.ఎన్. జనార్ధనరెడ్డి పేపర్ కటింగ్‌ను చదవడానికి ప్రయత్నించసాగారు)

SRI AKBARUDDIN OWAISI: I hope my hon'ble friend may read that portion.

ఛైర్‌పర్సన్ : వాళ్లకు అవకాశం వచ్చినపుడు వారు చదువుతారు. మీరు నాకు పేపర్ ఇస్తామన్నారు. ఇవ్వండి.

డా.ఎన్. జనార్ధన రెడ్డి : ఒక్క నిమిషం మేడమ్, చదివి వినిపిస్తాను.

ఛైర్‌పర్సన్ : రాములుగారు మాట్లాడండి.

(అంతరాయం )

శ్రీ కొమిరెడ్డి రాములు : మేడమ్, హౌజ్‌ను ఆర్డర్‌లో పెట్టండి. This is an important issue.

(అంతరాయం )

ఛైర్‌పర్సన్ : అక్బర్‌గారూ, పేపర్ ఇచ్చేందుకు మీకు పర్మిషన్ ఇచ్చాను. దయచేసి పేపర్ పంపించండి. వాళ్లకు అవకాశం వచ్చినపుడు వారు చదువుతారు. రాములుగారూ మాట్లాడండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

ఛైర్‌పర్సన్ : రాములుగారు ఒక నిమిషం కూర్చోండి. రఘువీరారెడ్డిగారు మాట్లాడుతారంటా !

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : మేడమ్, గౌ.సభ్యులకు మీరు అవకాశం ఇచ్చారు. మీ ద్వారా పేపర్‌ను గవర్నమెంట్‌కు పంపుతాను అంటే మీరు పర్మిషన్ ఇచ్చారు. సరే, అతనికి తెలుగు రాక మీకు పంపిస్తానన్నాడు. అది ఆయన విజ్ఞతకే వదిలివేస్తున్నాను. అయితే అతను ఇంకొక సభ్యుడిని చదవమని చెప్పే అధికారం అతనికి లేదు, మధ్యలో పేపర్ తీసుకుని తమ వద్ద ఉంచుకునే అధికారం కూడా ఇతర సభ్యులకు లేదు. మీరు పదే పదే చెబుతున్నా, దౌర్జన్యంగా మీకు పంపకుండా, సభను, సభాపతి స్థానాన్ని అగౌరవపరిచే విధంగా వ్యవహరించడం సరైనది కాదు. ఆయన మధ్యలో ఎలా పేపర్ తీసుకుని తన వద్ద పెట్టుకుంటారు? మేము దీనిని స్ట్రాంగ్‌గా అబ్జెక్టు చేస్తున్నాము. I request you to kindly name him. When the Chair is directing, how can he go on hold the paper cutting in his hands. It is strong objection. దయచేసి ఆ పేపర్‌ను తెప్పించుకుని, ప్రభుత్వానికి పంపించవలసిందిగా రిక్వెస్టు చేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: He has mentioned my name, hence, I should be given an opportunity. Because, it was in telugu, I could not read it. Just I was trying to give an example. If the Minister can read, I will be happy.

ను.1.20

ఛైర్‌పర్సన్ : పేపర్ మీరు ఇస్తామన్నారు, పంపించండి. మధ్యలో ట్రాన్స్‌మిషన్ అయింది. దీనికి సంబంధం లేదు. రాములు గారిని పిలిచాను వారు మాట్లాడతారు. పేపరు పంపించండి. మధ్యలో మీరు పేపరు తీసుకోకూడదు.

(Interruptions)

ఛైర్‌పర్సన్ : పేపరు పంపించేక మళ్లీ మీ చేతికి ఎట్లా వస్తుంది ? మళ్లీ మీరు తీసుకోకూడదు. పేపరు దయచేసి పంపించండి. క్లారిఫికేషను ఇవ్వాలంటే ఇవ్వండి. పేపరు పంపించండి.

SRI AKBARUDDIN OWAISI: He has mentioned my name.

ఛైర్‌పర్సన్ : దానికి మీరు క్లారిఫికేషను ఇవ్వండి. పేపరు మాత్రం దయచేసి పంపించండి.

SRI AKBARUDDIN OWAISI: Just I was trying to given an example. If the Minister can ready that telugu portion, I will be happy.

ఛైర్‌పర్సన్ : పేపరు ఇక్కడకు పంపిస్తామని అన్నారా లేదా? మీ చేతిలో ఉన్నపుడే మీరు చదివి ఉండాల్సింది.

SRI AKBARUDDIN OWAISI: Here in this paper, some photographs are there. Some of them are taking liquor.

శ్రీ కె. రాములు : అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. సభా సమయం వృధా అయిపోయింది. మెయిన్ ఎలిగేషన్స్ ఏమి ఉన్నాయంటే, ప్రధాన ప్రతిపక్షం రూ.400 కోట్లు దుర్వినియోగం అయిందని, ఎస్కలేషను అయిందని చెప్పింది. రూ.700 కోట్లు అని టిఆర్ఎస్ వారు అంటున్నారు. అయితే వీరిద్దరూ ఈ విషయాల మీద సబ్‌స్టాన్షియేట్ చేయలేకపోయారు. నిర్ధారణ గా కూడా ఎక్కడా లేదు.

శ్రీపాదరావు గారు ఇంతకు ముందు మీరు కూర్చున్న చోట కూర్చునే వారు. వారంటే మాకు అపారమైన గౌరవం ఉంది. మా కరీంనగరులో ఎక్కడ లేని గౌరవం ఉంది. వారి పేరు మీద ఈ ప్రాజెక్టు పెట్టారు. అంతకు ముందు ఎల్లంపల్లి ప్రాజెక్టు దాని కాస్టు కంపేర్ చేస్తే ఇది తక్కువ ఉందని మనవి చేస్తున్నాను. ఇన్ని రోజులు చర్చ జరుగుతూ పోతే, ఒకటే చెబుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం రూ.400 కోట్లు ఎస్కలేషను జరిగిందని, కాని దానిలో ఆ అవకాశం లేదు. రూ.700 కోట్లకు అవకాశం లేదు. రూ.400 కోట్లు అని, రూ.700 కోట్లు అని ఇంకో కుంభకోణమని అడ్వాన్సు పార్టీ అని అంటారు. అలా జరిగినట్లు కనిపించడం లేదు.

( తెలుగుదేశం పక్షం నుంచి అంతరాయం)

మీరన్నారు రూ.400 కోట్లు అని. మా లింగయ్య గారు రూ.700 కోట్లు అన్నారు. మీ దగ్గరే రూ.300 కోట్లు డిఫరెన్సు ఉంది. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే, విషయాలలో ఎక్కడా సత్యం లేదు. ఏ డాక్యుమెంటులో గాని, ఎస్టిమేట్‌లో గాని లేదు. మీరు చెప్పిన దానిలో ఎక్కడా డాక్యుమెంటు ప్రొడ్యూస్ చేయలేదు. సత్యం చెబుతున్నాను. రిప్లయి కాదు. ఇది ఏదైతే ఉందో అది ఎక్కువ ఎకరాలకు అవసరం పడుతుందని ఎక్కువ చేశారు. ప్రైస్ ఎస్కలేషన్ జరిగింది. వాటి మీద ఈ ఎస్కలేషన్ పెరిగిందని మనవి చేస్తున్నాను. ఎక్కడా మొత్తం డాక్యుమెంట్సు చూస్తే, ఎక్కడా దీనిలో అవినీతి, అక్రమం జరిగినట్లు ఆధారాలు లేవు. కేవలం అపోజిషన్ పార్టీస్ there are defintely some sort of watch dogs. అసత్యమైన విషయాలు చెప్పారు. సభా సమయం వృధా కాకుండా ప్రజలను తప్పుదోవ పట్టించారు. ఇది సరైనది కాదు. లోకాయుక్త సిటింగ్ జడ్జి అన్నారు. ఇంత పెద్ద నిండు సభలో చర్చ జరిగినపుడు ఒక డాక్యుమెంటు ముందుకు తీసుకువచ్చి, ఈ విధంగా జరిగిందని చెప్పడానికి ఆస్కారం లేదు. నేను మీ ద్వారా చెప్పేది, ఈ చర్చ ముందు ఎక్కడ వచ్చింది అంటే ముఖ్యమంత్రి గారు ప్రాజెక్టు బాట పేరు మీద ఎర్రాపూర్ వచ్చారు. ముఖ్యమంత్రి గారు ప్రాజెక్టు రెవ్యూ చేసినపుడు కాంట్రాక్టరు వచ్చి ఎస్.ఇ. మేము ఇన్ని రోజుల నుంచి ఫార్మాలిటీస్ కంప్లీట్ చేశాక కూడా ప్రాజెక్టు చేపట్టేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నపుడు ఆ ఎస్.ఇ.ని క్వశ్చన్ చేస్తే ఆ ఎస్.ఇ. సమాధానం చెప్పలేకపోయారు. ల్యాండ్ ఎక్విజిషన్ కలెక్టర్ నాగన్న గారు ప్రాసెస్ కంప్లీట్ చేయలేకపోయారు. వర్క్స్ ఇమీడియెట్‌గా టేకప్ చేయమని ముఖ్యమంత్రి గారు చెబితే ఎస్.ఇ. ఇటువంటి డాక్యుమెంట్సు తీసుకువచ్చి బయట పెట్టవచ్చు గాని, ఎర్రాపూర్‌లో ఈ పనులు గేరప్ చేసి, శ్రీపాద రావు ప్రాజెక్టును ఎక్స్‌పిడిషస్‌గా కంప్లీట్ చేయమని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. ఎక్కడా ఎవరూ గాని ఈ ప్రాజెక్టులో కాస్టు ఎస్కలేషన్ అయిందని గాని, అవకతవకలు అయ్యాయని గాని ఎవరూ ఎప్పుడూ చెప్పలేదు. ఒకసారి ఇక్కడకు వచ్చేక ఎక్కడో రెండు పేపర్లు పెట్టి, ఫైల్సు స్పీకరు గారి ఛాంబరులో పెట్టాలని, టేబిల్ మీద పెట్టాలని డిమాండు వచ్చింది. ఇది న్యాయం కాదు.

13-11-2005 న రామగుండంలో ఎన్‌టిపిసి గెస్టుహౌసులో అప్పుడు విచారణ జరిగింది. ముఖ్యమంత్రి గారు పోయిన సెషన్‌లో చెప్పారు. అన్ని పొలిటికల్ పార్టీల రిప్రజెంటేటివ్సు మాట్లాడినపుడు ఇక్కడ మారుతి గారు, మా జిల్లా నుంచి సీతాపతిరావు గారు ఉన్నపుడు చర్చ జరిగింది. క్షుణ్ణంగా చర్చ జరిగింది ఈ విషయం. ఎస్కలేషను అయింది అని ఎక్కడా రాలేదు. ఈ విషయం అక్కడ రానిది ఇక్కడకు వచ్చేసరికి గ్లోబల్ ప్రాపగాండా లాగా రూ.400 కోట్లు, రూ.700 కోట్లు అని

చెబుతూ పోతే ప్రజలలో ఇంపాక్టు వస్తుందని అనుకున్నారు. సత్యదూరమైన ఇంపాక్టుగా తీసుకువచ్చారు. ఇది సరైనది కాదు. ఎస్.ఇ. సరిగా పని చేయలేదని అందరూ అంటున్నారు. టిడిపి వారు ఇక్కడ సబ్మిట్ చేసింది ఫోర్జ్డ్ డాక్యుమెంట్సు అని తప్పుడు డాక్యుమెంట్సు అని చెప్పారు. ఒకవేళ ప్రభుత్వం చెబితే ఆ డాక్యుమెంట్సు ..

( తెలుగుదేశం పక్షం నుంచి అంతరాయం)

ఈ మాట ప్రతి హెడ్‌లైన్‌లోనూ వచ్చింది. వార్తలు చూడండి. ఈ డాక్యుమెంట్సు అసత్యమైన డాక్యుమెంట్సు అని చెప్పడం జరిగింది.

మ . 1 . 30

అధ్యక్షా, దయచేసి రెండు మూడు నిముషాలు సమయం ఇవ్వండి .

ఛైర్‌పర్సన్ ః రెండు నిముషాలు మాత్రమే అవకాశం ఉంటుంది . దయచేసి త్వరగా ముగించండి .

శ్రీ కె . రాములు ః ఇది చాలా సీరియస్ మ్యాటర్, మనం అంతా విచారించవలసిన అంశం . ఎస్ . ఇ మీద ఈ సబ్మిట్ చేసిన డాక్యుమెంట్స్ ఇవి తప్పు డాక్యుమెంట్లు అని చెప్పారు . అది పత్రికలలో హెడ్డింగ్‌గా వచ్చింది . తప్పు కాదు అని నిర్ణయించవలసిన ఈ హౌస్‌లో సబ్‌స్టాన్షియేట్ చేయలేదు . దీనిమీద ఒక సంఘటన మీ దృష్టికి తెస్తున్నాను . ఇటువంటి డిబేట్ మరొక సందర్భంలో వచ్చింది . బిల్ క్లింటన్‌గారి మీద ఇంపీచ్‌మెంట్, ప్రొసీడింగ్స్ పదే పదే మోనికా లెవెన్స్కీతో సంబంధాన్ని గురించి ఆ డిస్కషన్ కంటిన్యూగా పోతూ ఉంటే, మధ్యలో ఆమెకు ప్రెగ్నెన్సీ వచ్చింది అనే వార్త వచ్చింది .

CHAIRPERSON : The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(Then the House adjourned at 1.32 p.m. to meet again at 8.30 a.m. on Tuesday, the 14th March, 2006.)